WWW.SAKSHYAM.COM

# సాక్షం

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ శనివారం 27 జూన్ 2026

సంపుటి: 17
సంచిక: 180
పేజీలు: 08
వెల: రూ.2:00

Published from Hyderabad, Vijayawada.

# ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

- ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం
- ప్రజల జీవన ప్రమాణాల పెంపు
- డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ
- డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ



న్యూఢిల్లీ,జూన్26(సాక్ష్యం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందు బాటులోకి వచ్చాయనే అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను ఏ విధంగా మారుస్తున్నాయో ఇద్దరు నేతలూ సుదీర్ఘంగా సమీక్షించారు. ధాని మోదీ తన (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సమావేశం గురించి వివరిస్తూ, ఆర్థిక సమ్మిళితంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన గొంతుకగా ఉన్న క్వీన్ మాక్సిమాను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశంలో ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ , ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన వంటి డిజిటల్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నడిచే డిజిటల్ విప్లవం.. ప్రజల జీవన ప్రమాణాల్ని ఏ విధంగా పెంచుతోందో వారు చర్చించారు. మిగతా 4 లో..



## సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

### ఎన్నికల సంఘం కీలక ప్రకటన

న్యూఢిల్లీ,జూన్26(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో పాస్‌పోర్ట్ పాత్రపై కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఒక ముఖ్యమైన వివరణ ఇచ్చింది. ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్న లేదా ప్రస్తుతం మిగతా 2 లో..



## సీఆర్ పాటిల్‌తో సీఎం ఏం మాట్లాడారో ప్రజలకు చెప్పాలి

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్, జూన్26(సాక్ష్యం): భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రస్తావించిన ప్రాజెక్టులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగతా 2 లో..



## తెలంగాణకు భారీ వర్షసూచన

### అరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ

హైదరాబాద్,జూన్26(సాక్ష్యం): తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. జూన్ 27వ తేదీ నుంచి జులై 2వ తేదీ వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న రెండు రోజుల్లో హైదరాబాద్ మిగతా 2 లో..

మతం మారినంత మాత్రాన రిజర్వేషన్లు

# వర్తించవు

- ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమైనవి
- సంచలన తీర్పు వెల్లడించిన మద్రాస్ హైకోర్టు



మద్రాస్, జూన్26(సాక్ష్యం): మతం మార్పిడులు, రిజర్వేషన్ల ప్రయోజనాలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఇతర వెనుకబడిన వర్గాల నుండి ఇస్లాం మతంలోకి మారిన వారికి "వెనుకబడిన తరగతి ముస్లిం" కేటగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలను కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును హైకోర్టు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ పూర్తిగా కొట్టివేసింది. 2024 మార్చి 9న తమిళనాడు ప్రభుత్వం ఒక ప్రత్యేక ఉత్తర్వును జారీ చేసింది. దీని ప్రకారం... వెనుకబడిన తరగతి ), అత్యంత వెనుకబడిన తరగతి , డినోటిఫైడ్ కమ్యూనిటీస్ ), షెడ్యూల్డ్ కులాలకు మిగతా 2 లో..

# నగరానికి కొత్త హంగులు!

### దేశంలోనే సరికొత్త అధ్యాయానికి నాంది
### 1,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ నగరం
### వికారాబాద్ జిల్లా చేవెళ్ల త్వరలో ఏర్పాటు
### సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్, జూన్26(సాక్ష్యం): హైదరాబాద్‌కు సుమారు 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో దాదాపు 1,500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఈ అత్యాధునిక డేటా సెంటర్ నగరాన్ని నిర్మించనున్నారు. డేటా సెంటర్లు అంటే కేవలం కంప్యూటర్లు ఉండే భవనాలు మాత్రమే కాదు. వాటిలో వేలాది హై-ఎండ్ సర్వర్లు ఉంటాయి. వాటిని నిరంతరం రన్ చేయడానికి, సురక్షితంగా ఉంచడానికి విస్తృతమైన శీతలీకరణ వ్యవస్థలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, భారీ ట్రాన్స్‌ఫార్మర్లు, నెట్‌వర్క్ పరికరాలు, భవిష్యత్ విస్తరణకు భారీ స్థలం అవసరం. అందుకే ఈ ప్రాజెక్ట్ కోసం 1,500 ఎకరాల భూమిని కేటాయించారు. డేటా సెంటర్ సిటీలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలకు ప్రత్యేక మౌలిక వసతులు కల్పించనున్నారు. హైసెక్యూరిటీ జోన్లు, అత్యాధునిక ఫైబర్ కనెక్టివిటీ, విశ్వసనీయ విద్యుత్ సరఫరా, డిజిటల్ నెట్‌వర్క్ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రాజెక్టు రూపకల్పన జరుగుతోంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నీరు, విద్యుత్, రవాణా, డిజిటల్ కనెక్టివిటీపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు సమాచారం. భూమి గుర్తింపు ప్రక్రియ కూడా మిగతా 2 లో..

## హైదరాబాద్‌లో తొలి 'డేటా సెంటర్ సిటీ'!

సాంకేతిక రంగంలో ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హైదరాబాద్ మహానగరం, ఇప్పుడు మరో సంచలన ప్రాజెక్టుకు వేదిక కాబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా



పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేందుకు భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా, కేవలం డేటా సెంటర్ల కోసమే ఒక పూర్తి 'డేటా సెంటర్ నగరాన్ని' అభివృద్ధి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో ఈ ప్రాజెక్ట్ దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయానికి నాంది పలకనుంది.

## కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి
- జూన్ 30తో ముగియనున్న రామకృష్ణారావు పదవీ కాలం



హైదరాబాద్, జూన్26(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో అత్యున్నత స్థాయిలో ఒక కీలక మార్పు చోటుచేసుకుంది. రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితుల య్యారు. ప్రస్తుతం సీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మిగతా 4 లో..

## అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

### ట్రస్ట్ ప్రధాన కార్యదర్శులు రాజీనామా !

న్యూఢిల్లీ,జూన్26(సాక్ష్యం): సిట్ దర్యాప్తు అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో అయోధ్య రామ మందిర కానుకల చోరీ కేసు మరింత ముదిరింది. రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పుడు రాజీనామా చేశారు. ఆయనతోపాటు అనిల్ మిశ్రా కూడా తప్పుకున్నారు.

విరాళాలు, కానుకల దొంగతనం మిగతా 4 లో..

# 2047 నాటికి డ్రగ్స్ ఫ్రీ భారత్

### మాదకద్రవ్య రహిత భారత్ సాధనే లక్ష్యం
### డ్రగ్స్ ఫ్రీ భారత్ లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలి
### కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపు



న్యూఢిల్లీ,జూన్26(సాక్ష్యం): వచ్చే 2047 నాటికి మాదక ద్రవ్య రహిత భారత్ (డ్రగ్స్ ఫ్రీ భారత్) సాధనే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,పోలీసు ఉన్నతాధికారులు,నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో తదితర విభాగాల అధికారులతో నార్కో కోఆర్డినేషన్ పై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి పిలుపు మేరకు 2047 నాటికి డ్రగ్స్ రహిత భారత్ సాధనే లక్ష్యంగా పని చేయాలని ఇందుకు సాంకేతికత సాయంతో పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్రాలకు సూచించారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలు సరఫరా,విక్రయం చేసే వారిపై కఠినంగా మరియు జీరో టోలరెన్స్ గా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన మిగతా 2 లో..

## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

### ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,జూన్26(సాక్ష్యం): సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా.. మిగతా 2 లో..

## రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

- సిఎంఓ నుంచి అజిత్ రెడ్డి ఔట్
- కొత్తగా ఇన్వెస్ట్ తెలంగాణ సివివోగా నియామకం
- సిఎంవో ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- జిఎడి ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్
- అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్



హైదరాబాద్,జూన్ 26(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా బదిలీలలో భాగంగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌ను నియమించారు. అలాగే ఇప్పటివరకు సీఎంఓలో సేవలందించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొత్త బాధ్యతలను అప్పగించారు. జీఏడీ ప్రధాన కార్యదర్శిగా మిగతా 4 లో..

# డ్రగ్స్ రహిత తెలంగాణ మా లక్ష్యం

- ఈ పోరాటంలో ఈగిల్ ఫోర్స్ కృషి అసామాన్యం
- డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్త పడాలి
- ఈగిల్ ఫోర్స్ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భట్టి



హైదరాబాద్,జూన్26(సాక్ష్యం): విలువైన జీవితాన్ని డ్రగ్స్ బారిన పడి నాశనం చేసుకోవద్దని విద్యార్థులు, యువతకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ మహమ్మారి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, అందరం మిగతా 2 లో..

## 235కు చేరిన భూకంప మృతుల సంఖ్య

- క్రమంగా పెరుగుతోన్న మృతుల సంఖ్య
- ఇంకా దొరకని 40వేల మంది ఆచూకీ
- భవన శిథిలాల కింద అనేక మంది!?
- వెనెజువెల వ్యాప్తంగా తీవ్ర విధ్వంసం
- సహాయం కోసం ముందుకొచ్చిన దేశాలు



కారకాస్, జూన్26(సాక్ష్యం): దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాను భారీ భూకంపాలు వణికించాయి. సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు శక్తిమంతమైన భూప్రకంపనలతో దేశవ్యాప్తంగా తీవ్ర విధ్వంసం చోటు చేసుకుంది. ఈ ప్రకృతి విపత్తులో మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 235 మంది మృతి చెందినట్లు వెనెజువెలా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4,300 మంది మిగతా 4 లో..

# సంపాదకీయం

## వెనిజువెలా విలయం !

పర్యావరణ విధ్వంసం కూడా భూకంపాలకు కారణమై ఉండొచ్చని నిపుణులు కొందరు అభిప్రాయ పడుతున్నారు. జాపన్ భూకంపాలకు నిలయం. అయితే ఇప్పుడు వెనిజువెలాలో జరిగిన భూకంప విలయం అంతా ఇంతా కాదు. ఏకకాలంలో పలు దేశాల్లో భూకంపాలు ఆందోళనకు గురిచేశాయి. ఇవి మానవులకు హెచ్చరిక కావాలి. వెనెజువెలాలో సంభవించిన రెండు భారీ భూకంపాలు అక్కడి ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఒక్క నిమిషం వ్యవధిలో రెండు తీవ్ర భూకంపాలు రావడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇకపోతే లాటిన్ అమెరికా దేశం వెనెజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విలయంలో మృతులు అంతకంత కూ పెరుగుతుండగా గల్లంతైన వారి సంఖ్య వేలల్లో ఉండటం విచారకరం. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4300 మంది గాయపడి నట్లు తెలిపింది. భవన శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నట్లు పేర్కొంది. ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది జాడ తెలియరాలేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెనెజువెలా రాజధాని కారకాస్ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయి. అయితే, అత్యంత తీవ్రంగా ప్రభావితమైన లా గువేరాలో మాత్రం పరిస్థితి దయనీయంగా ఉంది. భూకంపం ధాటికి ఈ తీర నగరం అతలాకుతలమైంది. ఇక్కడ 100కు పైగా భవనాలు నేలమట్టమైనట్లు సహాయక చర్యల్లో పాల్గొన్న ఐరాస ప్రతినిధులు వెల్లడించారు. వీటి కింద చిక్కుకున్నవారిని గుర్తించడం కూడా కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. శిథిలాలను తొలగించడానికి చాలా సమయం పడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా శిథిలాల దిబ్బగా మారినట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. భూకంపం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ఐరాస ప్రతినిధులు వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియాతో ప్రజలు కీలక సమాచారాన్ని వేగంగా తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలా పౌరులకు 'ఎక్స్' అందుబాటులోకి వచ్చింది. 2024లో మదురో అధికారంలో ఉన్నప్పుడు ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌ను నిషేధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ క్లిష్ట సమయంలో వెనెజువెలాను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకు వస్తున్నాయి. 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని అందిస్తామని అమెరికా ప్రకటించింది. దీన్ని తరలించేందుకు ఇప్పటికే రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసింది. స్పెయిన్,జర్మనీ,ఫ్రాన్స్, స్విట్జర్లాండ్,నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు కూడా సహాయక సిబ్బంది, వైద్య సిబ్బంది, మానవతా సాయం అందించేందుకు సిద్ధమయ్యాయి. ఈ భూకంపాల ప్రభావం భారత్‌పై కూడా తీవ్రంగా పడనుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల వాణిజ్యపరంగా ఆదేశంతో పలు ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు దెబ్బతిన్న వెనిజువెలాతో మనకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో వెనెజువెలా నుంచి భారత్ చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో భారత చమురు శుద్ధి సంస్థలు ఇటీవల వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచాయి. ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ప్రధాన చమురు సరఫరాదారుల్లో ఒకటిగా వెనెజువెలా ఎదిగింది. ఈ పరిస్థితుల్లో భూకంపం వల్ల అక్కడి ఎగుమతి వ్యవస్థకు అంతరాయం కలిగితే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భూ÷ౌకంపం కారణంగా వెనెజువెలా నౌకాశ్రయాల కార్యకలాపాలు దెబ్బతినడం, విద్యుత్ అంతరాయాలు, రవాణా వ్యవస్థలో సమస్యలు, అత్యవసర ఆంక్షలు అమలులోకి రావడం వల్ల చమురు ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియంలు, నౌకల నిరీక్షణ వ్యయాలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్‌కు వెనెజువెలా చమురు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు ఉన్నాయి. భూకంప ప్రభావం ఎక్కువకాలం కొనసాగితే ఆ పెట్టుబడుల నిర్వహణ, ఉత్పత్తి కార్యకలాపాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే వెనిజువెలా కోలుకుంటేనే మళ్లీ వ్యాపార కార్యకలాపాలు ముమ్మరం కానున్నాయి. అందువల్ల అప్పటి వరకు భారత్ వ్యాపారాలకు దెబ్బగానే భావించాలి.

# నగరానికి కొత్త హంగులు!

మొదటిపేజీ తరువాయి..

పూర్తయినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఈ ప్రాజెక్టుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇది ఒక సాధారణ ఐటీ పార్క్ లేదా పారిశ్రామిక ప్రాంతం లాంటిది కాదు. డేటా సెంటర్ కంపెనీల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ప్లగ్-అండ్-ప్లే



పద్ధతిలో మౌలిక సదుపాయాలను ఇక్కడ ముందే సిద్ధం చేస్తోంది ప్రభుత్వం. ఒకే ప్రాంగణంలో పవర్ సబ్‌స్టేషన్లు, హై-స్పీడ్ ఫైబర్ నెట్‌వర్క్‌లు, కూలింగ్ సిస్టమ్‌లు, బ్యాకప్ పవర్, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల వివిధ కంపెనీలు తమ వ్యాపారాల కోసం వేర్వేరు ప్రాంతాల్లో విద్యుత్, నీరు లేదా ఇంటర్నెట్ కనెక్షన్ల కోసం తిరగాల్సిన అవసరం ఉండదు. అతి తక్కువ సమయంలోనే తమ సర్వర్లను ఇక్కడ ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు ప్రారంభించవచ్చు. ఈ ప్రాజెక్ట్ అత్యంత ప్రాధాన్యత కలిగిన, ప్రత్యేకమైన అంశం నీటి పునర్వినియోగం. డేటా సెంటర్లు రోజుకు 24 గంటలు పనిచేస్తాయి. కాబట్టి సర్వర్లు వేడెక్కకుండా చూడటానికి భారీగా నీరు అవసరమవుతుంది. తాగునీటిపై ఒత్తిడి పడకుండా ఉండేందుకు, ఇక్కడ మంచినీటికి బదులుగా శుద్ధి చేసిన మురుగునీటిని ఉపయోగించనున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్‌కి చెందిన 41 మురుగునీటి శుద్ధి కర్మాగారాల నుండి సుమారు 530 శుద్ధి చేసిన నీటిని రెండు వేర్వేరు పైప్‌లైన్ల ద్వారా ఈ డేటా సెంటర్ నగరానికి, పారిశ్రామిక ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు డేటా సెంటర్లను కేవలం వెబ్‌సైట్‌లు, సాధారణ క్లౌడ్ స్టోరేజ్ కోసం వాడేవారు. కానీ నేడు జెనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్ వాడకం విపరీతంగా పెరిగింది. గతంలో ఒకే సర్వర్ ర్యాక్ 5 నుండి 15 కిలోవాట్ల విద్యుత్‌ను వినియోగించుకోగా, ప్రస్తుత జీపీయూ-ఆధారిత ఏఐ సిస్టమ్‌లకు 30 నుండి 120 కిలోవాట్ల విద్యుత్ అవసరం అవుతోంది. ఈ భారీ విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడానికి ఈ ప్రాజెక్ట్‌లో కంపెనీలకు నిరంతరాయంగా 'ఓపెన్ యాక్సెస్ పవర్' అందించనున్నారు. హైదరాబాద్ ఇప్పటికే అమెజాన్, మైక్రోసాఫ్ట్, కంట్రోల్‌ఎస్, క్యాపిటాల్యాండ్, ఎన్‌టిటి గ్లోబల్, ఎన్‌టిటి డేటా వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్లకు నిలయంగా మారింది. ప్రస్తుతం ఇక్కడ 150 నుండి 200 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు పనిచేస్తుండగా, సుమారు 5 గిగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అంతేకాకుండా, తెలంగాణలో మరో 11 గిగావాట్లకు పైగా సామర్థ్యం గల ప్రతిపాదిత ప్రాజెక్టుల కోసం అవగాహన ఒప్పందాలు కుదిరాయి. విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని డేటా సెంటర్ సంస్థలకు ఓపెన్ యాక్సెస్ విధానంలో ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి నేరుగా విద్యుత్ కొనుగోలు చేసే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. చందనవెల్లి, భారత్ ఫ్యూచర్ సిటీ, ఫ్యాబ్ సిటీ ప్రాంతాలు కూడా డేటా సెంటర్ క్లస్టర్లుగా అభివృద్ధి చెందుతున్నాయి.

## సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు


మొదటిపేజీ తరువాయి..

వివరాలను సవరించుకోవాలన్నా అవసరమైన 12 రకాల ధృవీకరణ పత్రాలలో పాస్‌పోర్ట్ కూడా ఒకటిగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ వివరణ సాధారణ ఓటర్లకు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఎంతో ఊరటనిచ్చే అంశం. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1967 పాస్‌పోర్ట్ చట్టాన్ని ఉటంకిస్తూ, పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణ పత్రమే కానీ, అది పౌరసత్వానికి నిరూపణ కాదని పేర్కొంది. ఈ ప్రకటన సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ పౌరసత్వం విషయంలో సమస్యలు వస్తాయా? ఓటర్ల జాబితాలో



పాస్‌పోర్ట్ ఆధారంగా పేరు నమోదు చేయడం సాధ్యం కాదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమయ్యాయి. దీంతో ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. ఎన్నికల సంఘం అధికారుల ప్రకారం, ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తి పేరు చేర్చడానికి ఆ వ్యక్తి భారతీయ పౌరుడై ఉండటం, నిర్ణీత వయసు కలిగి ఉండటం ప్రాథమిక సూత్రం. దీనిని నిరూపించడానికి ఓటరు నమోదు అధికారి కొన్ని పత్రాలను పరిశీలిస్తారు. ఈ పత్రాల జాబితాలో పాస్‌పోర్ట్ ఎప్పటి నుంచో ఉంది. అది అలాగే కొనసాగుతుంది. "పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి గుర్తింపును, నివాసాన్ని ధృవీకరించే కీలక పత్రం. ఇందులో ఎలాంటి మార్పు లేదు" అని ఒక ఉన్నతాధికారి స్పష్టం చేశారు. గతంలో బిహార్‌లో జరిగిన ా×=, అసోంలో జరిగిన ప్రత్యేక సవరణలు, ఆ తర్వాత జరిగిన వివిధ దశల ఓటర్ల జాబితా సవరణలలో కూడా పాస్‌పోర్ట్‌ను ఒక ప్రామాణిక పత్రంగానే పరిగణించారు. గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి కొత్త విధానాన్ని తీసుకురాలేదని, పాత పద్ధతులే అమల్లో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అంటే దశాబ్ద కాలంగా పాస్‌పోర్ట్ అనేది ఓటరుగా నమోదు కావడానికి ఒక నమ్మదగిన ఆధారంగా ఉంటూ వస్తోంది. చట్టపరంగా చూస్తే పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి భారత వెలుపలికి వెళ్లడానికి లేదా తిరిగి రావడానికి ఇచ్చే ప్రయాణ పత్రం. అయితే ఓటర్ల జాబితా తయారీ సమయంలో , సదరు వ్యక్తి వివరాలను సరిచూడటానికి అధికారులు కోరే 12 పత్రాలలో ఇది ఒకటి. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దరఖాస్తుదారు సమర్పించిన ఈ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఓటు హక్కుపై నిర్ణయం తీసుకుంటారు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసేటప్పుడు పాస్‌పోర్ట్ మాత్రమే కాకుండా, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి మరో 11 పత్రాలను కూడా ప్రభుత్వం అనుమతిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కానీ, ఎన్నికల సంఘం కానీ పాస్‌పోర్ట్ ప్రాముఖ్యతను తగ్గించే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఓటరు నమోదు ప్రక్రియలో దరఖాస్తుదారు పత్రాలను అంగీకరించే పూర్తి అధికారం సంబంధిత అధికారులకు ఉంటుంది. పాస్‌పోర్ట్ సమర్పించినప్పుడు దాన్ని నిరాకరించడానికి వీలులేదని తాజా వివరణ ద్వారా స్పష్టమవుతుంది.

# 2047 నాటికి డ్రగ్స్ ఫ్రీ భారత్



మొదటిపేజీ తరువాయి..

హాట్ స్పాట్లను గుర్తించి కట్టుదిట్టమైన నిఘా ఉంచి కింగ్ పిన్ లను పెట్టుకోవడంతో పాటు వారికి సకాలంలో శిక్షపడేలా చూడాలన్నారు. ప్రత్యేక రోడ్డు మ్యాప్ ను రూపొందించుకోవడంతో పాటు కమ్యునిటీ పోలీసింగ్ ను మరింత పెంపొందించుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రాలకు స్పష్టం చేశారు. అదే విధంగా మాదక ద్రవ్యాల సేవనం, సరఫరా, విక్రయాల వల్ల కలిగే అనర్థాలు గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించాలని చెప్పారు. విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ వీడియో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎపిలో ఇంఉఒఇ (ఇశ్రీతిబివ ంనిబితి- ఔజీతీఇఃనీబితిఇఃబ ఉతీనీబీజూ టనీతీ ఒజీలి ఇనిటనీతీఇఃవవివనిబి)పోలీసు విభాగం ప్రత్యేక రాష్ట్ర స్థాయి మాదకద్రవ్య వ్యతిరేక దళం సమర్ధవంతంగా పనిచేస్తోందని చెప్పారు. ఒకప్పుడు ఆంధ్ర-ఒడిశా సరిహద్దు గంజాయి ప్రాంతంగా పేరుపొందిన ఆంధ్రప్రదేశ్ నేడు మాదకద్రవ్యాల నియంత్రణ అమలులో జాతీయ స్థాయిలో ఒక ఆదర్శప్రాయమైన ప్రమాణంగా నిలిచిందని అన్నారు. రైల్వే నెట్‌వర్క్ ద్వారా రాష్ట్రాల మధ్య జరిగే మాదకద్రవ్యాల రవాణాను అడ్డుకోవడానికి ప్రతి జిల్లాలో వారానికి మూడుసార్లు స్థానిక పోలీసులు,జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్,ఈగిల్ మరియు శునక దళాలను సంయుక్తంగా మోహరించి పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈగల్ మంగళగిరిలోని ప్రధాన కార్యాలయంలో ఒక ప్రత్యేకమైన, సురక్షితమైన డేటా సెంటర్‌ను నిర్వహించడంతో పాటు రాష్ట్ర మాదకద్రవ్యాల నిరోధక వ్యవస్థకు కేంద్రీకృత నిఘా కేంద్రంగా పని చేస్తోందని తెలిపారు. ఈవీడియో సమావేశంలో ఈగల్ చీఫ్ ఐజిపి ఆకె రవికృష్ణ,ఈగల్ ఎస్పి ఆపరేషన్స్ కెయం. మహేశ్వర రాజు, విశాఖపట్నం ఎన్సిబి ఎస్పి జెడి పంకజ్,ఎన్సిబి డిఎస్పి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



## మతం మారినంత మాత్రాన రిజర్వేషన్లు వర్తించవు

మొదటిపేజీ తరువాయి..

చెందిన వ్యక్తులు ఇస్లాం మతంలోకి మారినప్పటికీ, వారు 'బీసీ ముస్లిం' కేటగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం కొనసాగించవచ్చని పేర్కొంది. అంతేకాకుండా, ప్రభుత్వం నోటిఫై చేసిన ఏడు ప్రత్యేక బీసీ ముస్లిం వర్గాలలో ఒకదానికి చెందిన సభ్యులుగా వారిని గుర్తిస్తూ కమ్యూనిటీ సర్టిఫికేట్లు జారీ చేయడానికి కూడా ఈ ఉత్తర్వు అనుమతించింది. తమిళనాడు ప్రభుత్వ భావన చట్టపరంగా మరియు భావనాత్మకంగా పూర్తిగా తప్పని మద్రాస్ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. "ఇస్లాం మతంలోకి మారిన వ్యక్తి వెనుకబడిన తరగతి ముస్లిం హోదాను పొందలేరని మేము నిర్ధారిస్తున్నాము. మతం మారిన వ్యక్తి కేవలం ఒక ముస్లిం మాత్రమే అవుతాడు, అంతే తప్ప ప్రత్యేక వర్గానికి చెందడు" అని కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ప్రత్యేక వెనుకబడిన ముస్లిం వర్గాలలో అన్సార్, దక్కనీ ముస్లింలు, దుబేకుల, లబ్బాయి, మాపిళ్ళ, షేక్, సయ్యద్ ఎవరైనా కొత్తగా మతం మారిన వారిని సభ్యునిగా పరిగణించడం సాధ్యం కాదని, అందువల్ల వారు ఆ వర్గం కింద రిజర్వేషన్లు పొందడానికి అర్హులు కారని కోర్టు తేల్చి చెప్పింది. జూలై 2008లో జారీ చేసిన ఒక ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా తమిళనాడులోని పైన పేర్కొన్న ఏడు ముస్లిం వర్గాలను ప్రత్యేక కేటగిరీలో చేర్చారు. అయితే, ఇతర సామాజిక వర్గాల నుండి ఇస్లాంలోకి మారిన వారికి కూడా ఈ సర్టిఫికేట్లు ఇవ్వాలనే 2024 నాటి ప్రభుత్వ నిర్ణయం చెల్లదని హైకోర్టు స్పష్టం చేయడంతో తమిళనాడు ప్రభుత్వానికి దౌత్యపరంగా పెద్ద ఎదురుదెబ్బ తగిలింది.

## సీఆర్ పాటిల్‌తో సీఎం ఏం మాట్లాడారో ప్రజలకు చెప్పాలి

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, తుంగభద్ర అంశంపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని అన్నారు. తెలంగాణకు ఆ రెండు ప్రాజెక్టుల నుంచి 15.9 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా, కేవలం 5 టీఎంసీలే చూపిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణకు రావాల్సిన వాటా కంటే తక్కువకు అంగీకరించారని పేర్కొన్నారు. అలాగే ఎస్ఐఆర్‌పై ఓవైసీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, భాజపా ఐడీ కార్డు మాత్రమే కాదు, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల చెల్లుబాటుపై ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు.

## తెలంగాణకు భారీ వర్షసూచన

మొదటిపేజీ తరువాయి..

నగరంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు సంభవిస్తాయని తెలిపింది. గంటకు 40?50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి, రంగారెడ్డి, మేడ్చల్, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.



## డ్రగ్స్ రహిత తెలంగాణ మా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

కలిసికట్టుగా పోరాడినప్పుడే డ్రగ్స్ లేని సమాజాన్ని సాధించగలమని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రత్యేకంగా పనిచేస్తున్న ఈగల్ ఫోర్స్‌కు ఆర్థికంగా ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం అన్ని విధాలా పూర్తి సహకారాన్ని అందిస్తుందని భరోసా ఇచ్చారు. తమ పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరుకునే తల్లిదండ్రుల ఆశ, రాష్ట్ర ప్రభుత్వ కల ఒక్కటేనని.. అది యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండటమేనని ఉద్ఘాటించారు. శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, సినీనటులు రామ్ పోతినేని, మీనాక్షి చౌదరి పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తారు. ఈ ప్రభుత్వం కూడా వారిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నారు. తమ జీవితాలను రిస్క్‌లో పెట్టి డ్రగ్స్ ముఠాలను పట్టుకుంటున్నారు. డ్రగ్స్ కేసుల్లో దొరికితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని భట్టి హెచ్చరించారు. ఈగల్ ఫోర్స్ సంపూర్ణంగా పనిచేసేలా అన్ని వసతులు కల్పించాం. డ్రగ్స్ కట్టడికి ఎలాంటి కఠిన నిర్ణయమైనా తీసుకుంటాం. తెలంగాణలో పుట్టిపెరగడం ఓ భరోసాగా భావించే పరిస్థితులు కల్పిస్తున్నాం. సమాజంలో పరివర్తన రాకుంటే ఎన్ని చట్టాలు చేసినా ప్రయోజనం శూన్యం. సినీ నటులు ఇచ్చే సందేశం సమాజంలోకి బలంగా వెళ్తుందని భట్టి విక్రమార్క అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం




ప్రాణాలకు తెగించి, నిరంతరం రిస్క్‌లో పనిచేస్తున్న పోలీస్ అధికారుల, సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగానే అలాంటి ఉద్యోగులకు ప్రత్యేక ఇన్సెంటివ్స్ అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని నమ్ముతూ, డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక అవేర్‌నెస్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా విద్యావ్యవస్థ బలోపేతం, రాష్ట్ర రక్షణ విషయాలలో ప్రభుత్వం ఎంతో కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ రవాణా లేదా వినియోగంలో ఎంతటి పెద్దవారు, ఎంతటి ప్రభావశీలురు ఉన్నా సరే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని భట్టి విక్రమార్క తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చలనచిత్ర రంగానికి చెందిన హీరోలు, హీరోయిన్లు, ఇతర కళాకారులు డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని శిల్పకళా వేదిక నుంచి ఆయన విజ్ఞప్తి చేశారు. సినీ పరిశ్రమలో ఉన్నవారు కూడా సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం తరఫున కఠినమైన చట్టాలు చేస్తున్నప్పటికీ, ప్రజల్లో మార్పు రానంతవరకు ఆశించిన ఫలితాలు రావని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. దేశంలో వరకట్న నిషేధ చట్టం ఉన్నప్పటికీ, అది ఆశించిన స్థాయిలో అమలు కాకపోవడానికి సామాజిక మార్పు లోపించడమే కారణమని ఉదాహరించారు. డ్రగ్స్ నిర్మూలన వంటి కఠినమైన చట్టాలు వంద శాతం విజయవంతం కావాలంటే, చట్టాలతో పాటు సమాజంలో, ప్రజల ఆలోచనా విధానంలో స్పష్టమైన పరివర్తన రావాలని ఆయన ఆకాంక్షించారు.

## సర్ కార్యక్రమానికి అంతా సహకరించాలి

**బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి వినతి**

నిజామాబాద్,జూన్26(సాక్ష్యం): ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ పక్కగా నిర్వహించాలని, ప్రతీ ఒక్కరూ సర్ కార్యక్రమాన్ని సహకరించాలని బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి కోరారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో కొనసాగుతున్నసర్ సర్వేను ఆయన ఆకస్మికంగా సందర్శించి బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నారు. ఎన్యుమరేషన్ ఫాంలలో తప్పు లు లేకుండా జాగ్రత్తగా చూడాలన్నారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఇంటింటా సర్వే వచ్చే నెల 24 వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఎవరూ కూడా ఆందోళన చెందద్దని సూచించారు. ఓటర్ల వివరాల నమోదు ఆ÷–లనైన్లో అవ÷–లోడ్ అంశంపై బీఎల్ఓలకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కోటగిరి, పోతంగల్ తహసీల్దార్లు గంగాధర్, సందీప్, ఆర్ఐ సునీల్ రెడ్డి, ఐకేపీ సీసీ సాయి బాబా, స్థానిక సర్పంచులు, బీఎల్వోలు ఉన్నారు.

## ఆర్ఎస్పి హత్యకు కుట్ర

### భద్రత తగ్గించడంపై శ్రీనివాస్ గౌడ్ ఆందోళన

హైదరాబాద్,జూన్26(సాక్ష్యం): బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు హత్యకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపన్నుతన్నదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవీణ్కుమార్ భద్రతను కుదించడంపై ఆందోళన వ్యక్తం




చేశారు. ప్రవీణ్కు భద్రత తొలగించాలని ఇంటెలిజెన్స్ నివేదిక ఇచ్చిందా.. ఇస్తే ఆ నివేదికను బయట పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కాగా, ఇటీవల కాలంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ముందుంటున్నాడు. ముఖ్యంగా బండీ భగీరథ్ పోక్స్ కేసులో చురగ్గా పని చేశాడు. ఆయన మాజీ ఐపీఎస్ అధికారి కావడంతో చట్టం లోని లోటుపాట్లపై అవగాహన ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వ చట్ట వ్యతిరేక విధానాలపై గళం విప్పుతున్నా డు. ఈ క్రమంలో ప్రభుత్వం కావాలనే ఆయన భద్రతను కుదించింది అనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

## మొహర్రం వేడుకల్లో విషాదం

### విద్యుత్ షాక్ తో ముగ్గురు మృతి

భోపాల్,జూన్26(సాక్ష్యం): మధ్యప్రదేశ్లో దారుణం జరిగింది. మొహర్రం సందర్భంగా ఏర్పాటు చేసిన తజియా.. హైటెన్షన్ వైర్లకు తగలడం వల్ల విద్యుత్ షాక్తో ముగ్గురు మరణించారు. మరో తొమ్మిది మంది గాయపడ్డారు. ఈ ఘటన రాట్లం జిల్లాలోని హత్నారా గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. హత్నారా గ్రామంలో శుక్రవారం మొహర్రం సందర్భంగా తజియా ఊరేగింపు జరిగింది. తజియా చాలా ఎత్తుగా ఉంది. ఈ తజియాతో మొహర్రం ఊరేగింపు నిర్వహిస్తుండగా పైన ఉన్న 11 కేవీ హైటెన్షన్ వైర్లను తగిలింది.
తజియా పైభాగం ఆ వైర్లను తగలడం వల్ల దీన్ని తీసుకెళ్తున్న 12 మందికి విద్యుత్ షాక్కు గురయ్యారు. ఈ ఘటనతో అక్కడ గందరగోళ, భయానక వాతావరణం ఏర్పడింది. ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు, స్థానిక అధికారులు విద్యుత్ షాక్కు గురైన 12 మందిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ముగ్గురు మరణించినట్లు వైద్యులు తెలిపారు. ముగ్గురు మృతులను రషీద్ ఖాన్, సద్దు హుస్సేన్, అర్బాజ్ ఖాన్గా గుర్తించారు. గాయపడ్డ తొమ్మిది మందికి రాట్లం మెడికల్ కాలేజీలో చికిత్స అందుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అయితే, ఈ ప్రమాదంపై స్థానిక ప్రజలు, ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తు?న్నారు. ప్రతి ఏడాది గ్రామంలో ఇదే మార్గంలో మొహర్రం తజియా వెళ్తుందని, ఈ సమయంలో విద్యుత్ అధికారులు విద్యుత్ నిలిపివేస్తారని, సిబ్బంది కూడా తమతోనే ఉంటారని చెప్పారు. ఈ ఏడాది కూడా విద్యుత్ సిబ్బంది తమతోనే ఉన్నారని, కానీ, విద్యుత్ సరఫరా నిలిపివేయలేదని, అందువల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు. స్థానిక ప్రజలు కూడా దీనిపై స్పందించారు. ప్రమాదకరమైన విద్యుత్ తీగలు గ్రామం మధ్య నుంచి వెళు _న్నాయని, అందులోనూ అవి చాలా తక్కువ ఎత్తులో ఉన్నాయని విమర్శిస్తున్నారు. కొన్నిసార్లు బస్సులు, ఇతర వాహనాలు వెళ్లేందుకు కూడా వీటివల్ల ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి వీటిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## అయోధ్య విరాళాలు దుర్వినియోగంలో 8మంది అరెస్ట్

న్యూఢిల్లీ,జూన్26(సాక్ష్యం): యోధ్యలోని రామమందిరానికి వచ్చిన విరాళాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యుడు కృష్ణ మోహన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గురువారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఎఫ్ఐఆర్లో పేర్లున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి వివరాలను రాబట్టేందుకు విచారణ చేపడుతున్నారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. మరోవైపు, రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో సిట్ దర్యాప్తు అంత సంతృప్తిగా లేదని అయోధ్య ఆలయ పూజారులు అసహనం వ్యక్తం చేశారు.అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగంపై ఏర్పాటైన సిట్ రెండు రోజుల క్రితం తమ ప్రాథమిక నివేదికను ఉత్తర్ప్రదేశ్ సర్కారుకు సమర్పించింది. నిందితులపై కఠినమైన చర్యలకు సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో ఎనిమిది మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని అరెస్ట్ చేశారు. ఈ అరెస్టైన వ్యక్తుల్లో శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్రాయ్ డ్రైవర్ కూడా ఉన్నాడు. "అవినాశ్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్కుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాశ్ శ్రీవాస్తవ, రామశంకర్ యాదవ్లపై ఎఫ్ఐఆర్లో నమోదైంది. వీరంతా ఆలయానికి వచ్చిన విరాళాలు, విలువైన వస్తువులను లెక్కించే ప్రక్రియలో పాలుపంచుకున్నారు. గురువారం రాత్రి ఈ ఎనిమిది మందిని అరెస్టు చేశాం. తదుపరి విచారణ కొనసాగుతోంది. నిందితులందర్నీ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం" అని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. రామమందిర విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలపై ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదైన నేపథ్యంలో అయోధ్య పూజారులు కీలక వ్యాఖ్యలు చేశారు. కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసిన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారాన్ని త్వరగా, పారదర్శకంగా ముగించాలని కోరుతున్నారు.సిట్ దర్యాప్తు తీరుపై ఆధ్యాత్మిక ప్రవచనకర్త కర్పాత్రి మహారాజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సిట్ దర్యాప్తుతో తాను సంతృప్తి చెందలేదన్నారు. బాధితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ను కోరారు. నిందితులను అయోధ్య విడిచి వెళ్లేలా చేయాలని డిమాండ్ చేశారు. "సిట్ నివేదిక సమర్పించిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ ఎఫ్ఐఆర్లో ఎనిమిది మంది పేర్లు ఉన్నాయి. ఈ కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఒకవేళ ఎవరైనా దోషులుగా తేలితే వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేయాలి. నిందితులపై తీసుకునే చర్యలు రాబోయే శతాబ్దాల పాటు గుర్తుండిపోవాలి" అని కర్పాత్రి మహారాజ్ పేర్కొన్నారు.

# ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

మొదటిపేజీ తరువాయి..

ఈ డిజిటల్ విధానాలు లక్షల మంది ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి, ఆర్థిక సాధికారత కల్పిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. భారతదేశం సాధించిన ఈ సాంకేతిక, ఆర్థిక సమ్మిళిత అనుభవాలను ప్రపంచంలోని ఇతర భాగస్వామ్య దేశాలతో పంచుకోవడానికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు భారతదేశ మోడల్ ఒక ఖర్చు-తక్కువ, సులభతరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని భారత ప్రభుత్వం పదేపదే తెలియజేస్తోంది.
ఐక్యరాజ్యసమితి ఫైనాన్షియల్ హెల్త్ అడ్వకేట్గా తన మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా క్వీన్ మాక్సిమా.. ముంబై, న్యూఢిల్లీలను సందర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, భారతదేశం ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్లో అద్భుతమైన ప్రగతిని సాధించిందని ప్రశంసించారు. ఒకప్పుడు కేవలం బ్యాంకింగ్ సేవలు అందించడం పైనే దృష్టి ఉండగా, ఇప్పుడు ఈ సాంకేతికతను ఉపయోగించి ప్రజల వాస్తవ ఆర్థిక ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలన్నది ప్రధాన అంశంగా మారిందని ఆమె అన్నారు. ముంబై పర్యటనలో క్వీన్ మాక్సిమా కొందరు సాధారణ ప్రజలు, అందించే 'జన్ ధన్' పథకం లబ్ధిదారులతో కూడా ఆమె ముచ్చటించి వారి సాధక బాధకాలను విన్నారు. డిజిటల్ చెల్లింపులు, సబ్సిడీల నేరు బదిలీ వంటి కార్యక్రమాలతో




నర్సులు, యువతతో ముఖాముఖి చర్చలు జరిపారు. వారు తమ ఆర్థిక నిర్వహణ, బడ్జెటింగ్, పొదుపు కోసం డిజిటల్ యాప్లను ఎలా ఉపయోగిస్తున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను ఉచితంగా భారతదేశం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో అందరికీ సురక్షితమైన, అనుకూలమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడంలో క్వీన్ మాక్సిమా, ప్రధాని మోదీ మధ్య జరిగిన ఈ చర్చలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

# 235కు చేరిన భూకంప మృతుల సంఖ్య

మొదటిపేజీ తరువాయి..

గాయపడినట్లు తెలిపింది. అనేక మంది భవన శిథిలాల కింద చిక్కుకుపోవడంతో సహాయక బృందాలు వారిని వెలికితీసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాయి. అధికారుల సమాచారం ప్రకారం, ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40 వేల మంది



ఆచూకీ తెలియడం లేదు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. రాజధాని కారకాస్తో పాటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో భూప్రకంపనలు సంభవించినప్పటికీ, తీర ప్రాంత నగరమైన లా గువేరాలో అత్యధిక నష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి అక్కడి పరిస్థితి దయనీయంగా మారింది. ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల వివరాల ప్రకారం, లా గువేరాలో 100కు పైగా భవనాలు పూర్తిగా కూలిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించడం, వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం అత్యంత క్లిష్టంగా మారిందని వారు తెలిపారు. భారీ కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు ప్రత్యేక యంత్రాలను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సుమారు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా నేలమట్టమైనట్లు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విపత్తు సమయంలో తమ దేశానికి అండగా నిలిచిన ప్రపంచ దేశాలకు డెల్సీ రోడ్రిగ్స్ కృతజ్ఞతలు తెలిపారు. మానవతా దృక్పథంతో సహాయక చర్యల్లో భాగస్వాములవుతున్న అన్ని దేశాలకు వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ప్రపంచ దేశాలు చూపుతున్న సంఘీభావం తమకు ఎంతో ధైర్యాన్ని ఇస్తోందని ఆమె అన్నారు.భూకంపం అనంతరం సమాచార మార్పిడిని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. అత్యవసర సమాచారాన్ని ప్రజలకు త్వరగా చేరవేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలాలో 'ఎక్స్' సామాజిక మాధ్యమ వేదికను మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. 2024లో అప్పటి ప్రభుత్వం ఈ మైక్రోబ్లాగింగ్ వేదికపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, వెనెజువెలాకు అంతర్జాతీయంగా భారీగా సహాయం అందుతోంది. అమెరికా 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని పంపనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు తెలిపింది. స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలు కూడా వైద్య బృందాలు, సహాయక సిబ్బంది, అత్యవసర సామగ్రిని పంపేందుకు ముందుకొచ్చాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని సజీవంగా రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ప్రభుత్వం, బాధితులకు అవసరమైన అన్ని విధాల సహాయాన్ని అందించేందుకు చర్యలు చేపడుతోంది.

## అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

మొదటిపేజీ తరువాయి..

విరాళాలు, కానుకల దొంగతనం ఆరోపణల నేపథ్యంలో చంపత్ రాయ్, అనిల్ మిశ్రా ఇద్దరిపై రాజీనామా చేయాలని ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. అందుకే వారు తప్పుకున్నారు. రామ మందిర విరాళాల



దొంగతనం కేసులో సిట్ నివేదిక నేపథ్యంలో, పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. నిందితులు ఎనిమిది మంది మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత కోర్టులో హాజరుపరుస్తారు. మొహర్రం కారణంగా ఈరోజు కోర్టులకు సెలవు. అందువల్ల, నిందితులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తారు. డ్యూటీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అనగా, సాధారణ కోర్టు పనివేళల వెలుపల, సెలవు దినాల్లో లేదా వారాంతాల్లో, అరెస్టు, రిమాండ్ లేదా బెయిల్కు సంబంధించిన అత్యవసర న్యాయపరమైన విషయాలను విచారించడానికి నియమించిన న్యాయమూర్తి.రామ మందిర కానుకల దొంగతనం కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయిన అనంతరం, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించిందని ఆయన తెలిపారు. సిట్ వేగంగా దర్యాప్తు జరిపి తన నివేదికను సమర్పించగా, వెంటనే కేసులు నమోదు చేశారు. ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే వారిని వదిలిపెట్టబోమని ఆయన అన్నారు. అయోధ్య హిందూ విశ్వాసానికి ప్రతీక. విశ్వాసాన్ని దెబ్బతీయడం ఆమోదయోగ్యం కాదు అని అన్నారు. ఉత్తరప్రదేశ్లోని అయోధ్య రామ మందిరంలో కానుకల దొంగతనం జరిగింది. ఇది బహిర్గతమైన వెంటనే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఆ సిట్ నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇందులో పలువురు గుర్తుతెలియని వ్యక్తులతోపాటు, ఎనిమిది మందిని నిందితులుగా చేర్చారు. ట్రస్ట్ సభ్యుడు కృష్ణమోహన్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా, శ్రీ రామ్ జన్మభూమి పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్లో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, శ్రీరామ్ శంకర్ యాదవ్ అలియాస్ తిను పేర్లు చేర్చారు. గుర్తించని ఇతర వ్యక్తులను కూడా నిందితులుగా పేర్కొన్నారు. నిందితులపై భారత శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్లు, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(ఎ) కింద అభియోగాలు మోపారు.ఎఫ్ఐఆర్ నమోదైన వారందరూ ఆలయంలోని విరాళాలు, నగదు నిర్వహణతో ఏదో ఒక విధంగా ఆలయం ట్రస్ట్తో సంబంధం కలిగి ఉన్నారని చెబుతున్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి అయిన చంపత్ రాయ్కు తిన్ను యాదవ్ సహచరుడని చెబుతున్నారు. విరాళాల పెట్టె తాళాలు అతని వద్దే ఉన్నాయని విచారణలో వెల్లడైంది. అనుకల్ప్ మిశ్రా విరాళాలను లెక్కించేవాడు . లవ్కుష్ మిశ్రా, అనుకల్ప్ మిశ్రాకు బంధువని చెబుతున్నారు. మనీష్ యాదవ్, తిన్ను యాదవ్ మేనల్లుడు. సుభాష్ శ్రీవాస్తవ నగదు లెక్కించేవాడు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అవినాష్ శుక్లా కూడా పాలుపంచుకున్నాడు. కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా కూడా నగదు లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. ఎఫ్ఐఆర్లో నిందితులుగా పేర్కొన్న వ్యక్తులు చాలావరకు కానుకల లెక్కింపు, నగదు నిర్వహణ ప్రక్రియలో పాలుపంచుకున్న ఉద్యోగులేనని అర్థమవుతోంది. ఇది, వీరు వ్యవస్థలోని కింది స్థాయి వ్యక్తులు మాత్రమేనా, లేక ఈ వ్యవస్థ మొత్తం ఉన్నతాధికారుల ఆదేశాలు, రక్షణలో పనిచేస్తోందా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది.

## వ్యాపారవేత్త వైశాఖ్ అనుమానాస్పద మృతి

బెంగళూరు, జూన్26(సాక్ష్యం): ప్రముఖ కన్నడ నటి, బిగ్బాస్ ఫేమ్ కృషి తాపండా నివాసంలో ఒక వ్యాపారవేత్త చనిపోయి కనిపించడం బెంగళూరులో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. స్థానిక పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. నటి స్నేహితుడైన 33 ఏళ్ల వైశాఖ్ అనే వ్యాపారవేత్త ఆమె ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం రాత్రి ఈ విషాద ఘటన జరగగా, సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన శాండల్వుడ్ వర్గాల్లో సైతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
ఈ కేసు దర్యాప్తు చేస్తున్న బెంగళూరు పోలీసు అధికారుల వివరాల ప్రకారం.. ఘటనా స్థలంలో వైశాఖ్ మృతదేహం ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. గది మొత్తం క్షుణ్ణంగా పరిశీలించినప్పటికీ ఎలాంటి సూసైడ్ నోట్ లేదా మరే ఇతర ఆధారాలు పోలీసులకు లభించలేదు. దీంతో ఇది ప్రాథమికంగా ఆత్మహత్యే అని దర్యాప్తు అధికారులు నిర్ధారణకు వచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్ట్మార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్ట్మార్టం నివేదిక ఆధారంగానే మృతికి గల కచ్చితమైన కారణాలు వెల్లడవుతాయని పోలీసు బృందం స్పష్టం చేసింది.
ఈ వ్యవహారంలో ప్రధానంగా అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న.. "ఆమె ఇంట్లో అతను ఎందుకు ఉంటున్నాడు? ఆమెకూ, అతనికీ ఉన్న సంబంధమేంటి?". ఈ అంశంపైపోలీసు వర్గాలు, దర్యాప్తు నివేదికల ఆధారంగా అందుతున్న సమాచారం మేరకు.. వైశాఖ్, నటి కృషి తాపండా ఇద్దరూ సన్నిహిత స్నేహితులు. వైశాఖ్ తన వ్యక్తిగత జీవితంలో నెలకొన్న తీవ్ర వివాదాల కారణంగా గత నెల రోజుల కిందట తన భార్యతో విడిపోయాడు. ఆ సమయంలో అతనికి ఆశ్రయం కల్పించే ఉద్దేశ్యంతోనే నటి తన ఇంట్లో ఉండటానికి అనుమతించినట్లు విచారణలో వెల్లడైంది.వీరి స్నేహం వెనుక మరేదైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో నటి కృషి తాపండా ఇంట్లో లేరని పోలీసుల అధికారిక ప్రకటన ద్వారా స్పష్టమైంది. ఆమె ఇంట్లో లేని సమయం చూసి వైశాఖ్ ఈ అఘాయిత్యానికి పాల్పడటం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆమె తిరిగి వచ్చే సమయానికి లేదా ఇతరులు గమనించేలోపే ఈ ఘటన జరిగిందని పోలీసుల రికార్డులు సూచిస్తున్నాయి.
విచారణలో భాగంగా నటి వాంగ్మూలాన్ని కూడా పోలీసులు రికార్డ్ చేసే అవకాశం ఉంది. మృతుడు వైశాఖ్ గత కొంతకాలంగా తీవ్రమైన మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు, వైద్య వర్గాల ద్వారా తెలుస్తోంది. భార్యతో విభేదాలు, కుటుంబ సమస్యల కారణంగా తీవ్రమైన డిప్రెషన్లోకి వెళ్లిన అతను.. బెంగళూరులోని ఒక స్థానిక ఆసుపత్రిలో మానసిక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నాడు. ఈ డిప్రెషన్ తీవ్రత వల్లే అతను ఆత్మహత్య లాంటి కఠిన నిర్ణయం తీసుకుని ఉండవచ్చని పోలీసులు ఒక అంచనాకు వచ్చారు. డాక్టర్ల దగ్గర ఉన్న అతడి హెల్త్ రికార్డులను కూడా పోలీసులు సేకరిస్తున్నారు.
వైశాఖ్ బ్యాక్గ్రౌండ్ పరిశీలిస్తే.. అతనిపై గతంలో క్రిమినల్ కేసులు కూడా ఉన్నట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. వార్తా సంస్థల కథనాల ప్రకారం.. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ప్రముఖ పారిశ్రామికవేత్త అరవింద రెడ్డిని బెదిరించి రూ.7 కోట్లు డిమాండ్ చేసిన భారీ దోపిడీ కేసులో వైశాఖ్ ప్రధాన నిందితుడు. ఆ బెదిరింపు లేఖ వ్యవహారంలో పారిశ్రామికవేత్త ఇచ్చిన ఫిర్యాదుతో అప్పట్లో పోలీసులు వైశాఖ్ను అరెస్ట్ చేశారు. కొంతకాలం జైలు జీవితం గడిపిన తర్వాత అతను బెయిల్పై బయటకు వచ్చాడు.

# రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

అహ్మద్ నదీమ్ నియమితులు అయ్యారు. ఈ క్రమంలోనే పలువురు సీనియర్ అధికారులకు అదనపు బాధ్యతలను కూడా కేటాయించింది. విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులు కాగా.. ఆయనకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్ను నియమించగా.. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. చేనేత, హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సవ్యసాచి ఘోష్కు ఆ శాఖలోనే మరికొన్ని అదనపు బాధ్యతలను కేటాయించగా.. అదే శాఖకు జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవిని నియమించారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే.. హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్గా కె. చంద్రకళను, తెలంగాణ రెడ్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా ముషారఫ్ అలీని నియమించారు. ఆర్అండ్బీ స్పెషల్ సెక్రటరీగా గంగాధర్కు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్గా టి.వెంకన్నను నియమించారు. రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి అత్యంత కీలకమైన టూరిజం డైరెక్టర్గా కె.విద్యాసాగర్ను నియమించారు. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 30న పదవీ విరమణ చేయనున్న సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును ముఖ్యమంత్రికి అడ్వైజర్ / ఎక్స్-అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నెం. 912 జారీ చేసింది. పరిపాలనలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవాన్ని వినియోగించుకునేందుకు రిటైర్మెంట్ రోజే ప్రభుత్వం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకానికి సంబంధించిన నిబంధనలు, షరతులను విడిగా జారీ చేస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# కొత్త సీఎస్గా సంజయ్ జాజు

మొదటిపేజీ తరువాయి..

కె. రామకృష్ణారావు సుదీర్ఘ పదవీ కాలం పొడిగించిన గడువుతో సహా జూన్ 30తో ముగియనుంది. అదే రోజున సంజయ్ జాజు రాష్ట్ర అత్యున్నత బ్యూరోక్రాటిక్ పదవిని స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అభ్యర్థన మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆయన్ను కేంద్ర సర్వీసుల నుండి రిలీవ్ చేసి మాతృ కేడర్కు పంపిన మరుసటి రోజే ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.సంజయ్ జాజుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్తో పాటు కేంద్రంలోనూ అత్యంత సమర్థుడైన అధికారిగా పేరుంది. 1992 బ్యాచ్ తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన.. గతంలో ఉమ్మడి ఏపీలో ఐటీ డిపార్ట్మెంట్ సెక్రటరీగా పనిచేసినప్పుడు నేటికీ ప్రజలకు అందుబాటులో ఉన్న విప్లవాత్మక డిజిటల్ సేవలైన మీసేవ , మున్సిపల్ పరిధిలో సౌకర్యం ప్రాజెక్టులను డిజైన్ చేసి అమలు చేసిన ఘనత సాధించారు.



అంతేకాకుండా, గతంలో ఉమ్మడి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్గా, విభజన తర్వాత ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రతినిధిగా పలు హోదాల్లో సేవలందించి క్షేత్రస్థాయి పరిపాలనపై తిరుగులేని పట్టు సాధించారు.సంజయ్ జాజు గత 13 ఏళ్లుగా కేంద్ర సర్వీసుల్లో డెప్యుటేషన్పై అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర రక్షణ ఉత్పాదక శాఖ , కేంద్ర సమాచార-ప్రసారాల శాఖ సెక్రటరీగా దేశ డిజిటల్, రక్షణ రంగాల విధాన నిర్ణయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణకు తిరిగి వచ్చే ముందు ఆయన కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్రంలో సుదీర్ఘ కాలం పనిచేయడం వల్ల ఢిల్లీ సర్కిళ్లలో గల ఉన్నతాధికారులు, వివిధ మంత్రిత్వ శాఖలతో ఆయనకు ఉన్న బలమైన నెట్వర్క్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడనుందని సచివాలయ వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ విరమణ తరుణంలో రేసులో జయేష్ రంజన్, వికాస్ రాజ్ వంటి పలువురు సీనియర్ల పేర్లు వినిపించినప్పటికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాత్రం సంజయ్ జాజు వైపే మొగ్గు చూపారు. దీనికి ప్రధాన కారణం ఆయనకున్న క్లీన్ ఇమేజ్ , వివాదరహిత ట్రాక్ రికార్డ్. రాష్ట్రంలో గుణాత్మక మార్పులు, పాలనా సంస్కరణలు తేవాలని భావిస్తున్న రేవంత్ రెడ్డికి.. ఐటీ, డిజిటల్ పరిపాలనలో ఎక్స్పర్ట్ అయిన జాజు అయితేనే కరెక్ట్ అని భావించారు. అంతేకాకుండా, కేంద్ర నిధుల సాధనలోను, కేంద్ర-రాష్ట్రాల మధ్య పెండింగ్ జలవివాదాలు, విభజన సమస్యల పరిష్కారంలో జాజుకు ఢిల్లీలో ఉన్న సీనియారిటీ మరియు పట్టు రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీరామరక్షగా మారుతుందని సీఎం గట్టిగా విశ్వసించారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మాతృ రాష్ట్రానికి తిరిగి వస్తున్న సంజయ్ జాజుకు సీఎస్గా బాధ్యతలు స్వీకరించగానే పలు సవాళ్లు ఎదురుకానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్యారెంటీల అమలు, రాష్ట్ర ఆర్థిక వనరుల సమీకరణ, పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పరిపాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించాల్సి ఉంటుంది. ఒకవైపు ఐటీ విజనరీగా, మరోవైపు కఠినమైన టాస్క్ మాస్టర్గా పేరు తెచ్చుకున్న సంజయ్ జాజు.. రాబోయే రోజుల్లో తెలంగాణ బ్యూరోక్రసీని ఏ విధంగా లీడ్ చేస్తారనేది సచివాలయ ఉద్యోగ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తుల స్వీకరణ



**నాంపల్లి, జూన్, 26(సాక్ష్యం):** వానాకాలం 2026-27 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జూన్ 15 నాటికి కొత్తగా పట్టాదార్ పాస్‌బుక్ పొందిన నాంపల్లి మండల రైతులు రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందుటకు వెంటనే తమ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి దరఖాస్తు సమర్పించవలెనని మండల వ్యవసాయ అధికారి బండారు శివ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకునే రైతులు రైతు భరోసా దరఖాస్తు ఫారం, పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక ఖాతా వివరాల జిరాక్స్ కాపీలు జత చేయాలి. రైతు భరోసా దరఖాస్తులు జూలై 5 వరకు మాత్రమే స్వీకరించబడును. కావున అర్హులైన రైతులు గడువులోగా తమ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించు కోవలసిందిగా ఆయన కోరడమైనది.

## అంగన్వాడి టీచర్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్

**నాంపల్లి,జూన్,26(సాక్ష్యం):** మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు చింతపల్లి పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వెల్లడించారు. అభ్యర్థి సంబంధిత అంగన్వాడి కేంద్ర పరిధికి వార్డు గ్రామపంచాయతీకి చెందిన స్థానికురాలై, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కలిగి ఉండాలి. నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నాటికి వయసు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయి. సంబంధిత గ్రామం, వార్డుకు చెందిన స్థానిక మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. దరఖాస్తుదారులు జనన ధ్రువపత్రం లేదా పదవ తరగతి మెమో, నివాస ధ్రువపత్రం, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, కుల దృవపత్రం, అలాగే వికలాంగులు అయినట్లయితే సదరం ధృవపత్రం, వితంతువు, అనాధ ఇతర ప్రత్యేక కేటగిరికి సంబంధించిన ధ్రువ పత్రాలు జతపరచాలి. హరతగల మహిళా అభ్యర్థుల తమ దరఖాస్తు మరియు అవసరమైన ధ్రువ పత్రాలను జత చేసి జులై 10న సాయంత్రం 5 గంటల లోపు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వెబ్ సైట్ https:,//mis.tgwd-cw.nic.in ద్వారా సమర్పించాలి.

**ముఖ్య గమనిక:**

**నోటిఫికేషన్ ఏ దశలోనైనా సవరించే లేదా రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్ నల్లగొండకు ఉన్నది. ప్రజావాణి, కార్యాలయంలో కానీ సమర్పించిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోవడం జరగదు.**

### లక్ష్మణాపురం రిజర్వాయర్

## పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

● సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



**నాంపల్లి, జూన్, 26(సాక్ష్యం):** లక్ష్మణాపురం రిజర్వాయర్ పనులు తక్షణమే పూర్తి చేయాలని సిపిఐ(ఎం) నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. శుక్రవారం సిపిఐ(ఎం) మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. మండలంలో ఉన్న లక్ష్మణాపురం రిజర్వాయర్ పనులు వేగవంతం చేసి అధిక నిధులు కేటాయించి, త్వరితగతన పనులు పూర్తి చేయాలి. ఈ ప్రాంతంలో రైతులకు సాగు, తాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, అదే విధంగా బంగారు గడ్డ నుండి కొత్త బాయి వరకు డబుల్ రోడ్డు పనులు మంజూరై ఏళ్లు గడుస్తున్నా పనులు సాగటం లేదని, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పనులు తక్షణమే పూర్తి చేయాలని, లేని ఎడల ఉద్యమ రూపం దాల్చాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సమస్యలు మునుగోడు శాసనసభ్యులు బాధ్యత తీసుకుని ముందుండి చేయించాలని ఆయన అన్నారు. వర్షాకాలంలో రోడ్లు అస్తవ్యస్తంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారి రోగాల బారిన ప్రజలు పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రైతులకు ఇబ్బందిగా ఉన్న యూరియా యాప్ రద్దు చేయాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని కల్తీ ఎరువులను అరికట్టాలని ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు చేసి నాణ్యమైన ఎరువులనే ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మండల వ్యాప్తంగా సిపిఎం పార్టీ సర్వేలు నిర్వహించి వాళ్ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, నాంపల్లి రమణ, కొమ్ము ముఖేష్, పల్లెటి వెంకటయ్య, కొమ్ము లక్ష్మయ్య, రాజు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్ హసన్ హుస్సేన్ బలి దానాన్ని స్మరిస్తూ

### కత్తులతో తమ ఎదను బాదుకుంటూ రక్తాన్ని చిందిస్తూ శియా ముస్లింల మాతం ప్రదర్శన



**భువనగిరి,జూన్ 27(సాక్ష్యం)** మొహర్రం సందర్భంగా అశురా,10వ రోజున, భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణం లో మాతం ప్రదర్శన చేపట్టారు. ముహమ్మద్ ప్రవక్త మనువడు ఇమాం హస్సన్ హుస్సేన్, బలిదానాన్ని స్మరిస్తూ మాతం ప్రదర్శన పట్టణంలో,భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జంఖానా గూడెం లోనిహజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మోహిల్లా,బీబీ కా ఆలం అశూర్ ఖానా వరకు,మాతం ప్రదర్శన కొనసాగింది. అదే విధంగా,రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చౌరస్తాలోని కర్బలా మైదానం,మాతం ప్రదర్శన మొదలై జలీల్ పూర,సమద్ చౌరస్తా ఖాజి మహేల్లా నుండి, దర్గా కమాన్ వద్ద ఉన్న ఖాసీం దూల పీర్ల చావడి వరకు వరకు కొనసాగింది. మాతం ప్రదర్శన లో పిల్లలు పెద్దలు,వృద్దులు అనే తేడా లేకుండ,నోహ లను పఠిస్తు షియా,ముస్లిం లు కత్తులతో ఎదను బాదు కుంటూ,ఇమామ్ హసన్ హుస్సేన్,బలిదానాన్ని స్మరిస్తూ రక్తం చిందించారు. షియా ముస్లిం మత పెద్ద ముష్రఫైన్ అబ్బాస్ ధార్మిక సందేశం ఇచ్చారు. షియ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి లు సయ్యద్ రజా హుస్సేన్,సయ్యద్ కల్బె హుస్సేన్ మాట్లాడుతూ కర్బలాలో యుద్ధం జరిగే సమయం లో దొంగచాటుగా నమ్మించి మోసం చేసి మొహమ్మద్ ప్రవక్త ను మరియు, ఆయన మనవళ్ళు హసన్ హుస్సేన్ ను అలాగే, వారి మొత్తం కుటుంబ సభ్యులను,ఇస్లాం వ్యాప్తి చేసే తరుణంలో హతమార్చారని అన్నారు. నేడు ప్రపంచం లో ఇస్లాం మతం సజీవంగా ఉండటానికి ప్రదానం గా మొహమ్మద్ ప్రవక్త కుటుంబికులే కారణమని అన్నారు. వారు చేసిన బలి దానాల వల్లనే ఈరోజు ప్రపంచం అంత ఇస్లాం వ్యాప్తి చెందిందని,అటువంటి మహోన్నతమైన వారిని చంపడం తో వారి బలి దానాలను స్మరిస్తూ,మేము మాతం ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. పోలీస్ బందోబస్త్ కల్పించిన అధికారులకు మరియు పారిశుధ్య పనులు నిర్వహించి లైటింగ్ ఏర్పాట్లు చేసిన మున్సిపల్ అధికా రులకు ప్రత్యేకంగా ధన్యవా దములు తెలిపారు. ఈ కార్యక్రమం లో శియా అసోసియేషన్ ప్రతినిధులు లాయక్ అలి, హైదర్ అలి, అస్గర్ అహ్మద్ సజ్జాద్ హుస్సేన్, సయ్యద్ హుస్సేన్ అద్నాన్, తదితరులు పాల్గొన్నారు.







## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలిద్దాం - నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్ పిలుపు
- మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ - డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థుల ప్రతిజ్ఞ





**నాగార్జునసాగర్,జూన్ 26 సాక్ష్యం**

యువత మాదకద్రవ్యాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను నాయక్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హిల్ కాలనీలో శుక్రవారం సర్కిల్ సీఐ శ్రీను,నాయక్,విజయపురి పట్టణ ఎస్ఐ సతీష్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం కేవలం శారీరక,మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా,ఎన్నో కుటుంబాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు,దేశంలో డ్రగ్స్ నియంత్ర ణకు ఉన్న కఠినమైన చట్టాలు,వాటిని ఉల్లంఘిస్తే పడే భారీ జరిమానాలు మరియు కఠిన కారాగార శిక్షల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు, అనంతరం పట్టణ ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ,విద్యార్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ,బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. సమాజంలో మాదకద్రవ్యాల రవాణా లేదా వాటివినియోగం గురించి ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి సమాజ రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అనంతరం బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బందితో కలిసి మాదకద్రవ్యా లకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసి తమ నిరసనను తెలియజేశారు,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ దండా శ్రీనివాస్ రెడ్డి,విజయపురి పట్టణ ఏ.ఎస్.ఐ గురునాథం,పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## నాగలి పట్టిన నగర ప్రథమ పౌరుడు

**హాలియా,జూన్25(సాక్ష్యం)**

అధికారం చేతిలో ఉన్నా,హోదా ఎంతపెద్దదైనా పుట్టిన మట్టిని, నమ్ముకున్న వ్యవసాయాన్ని మరువలేనని నిరూపించారు, హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి. నిత్యం ప్రజల సమస్యలు,పాలనా వ్యవహారాలతో బిజీగా ఉండే ఆయన,తాజాగా సరికొత్త అవతారంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. సూటు,బూటు, అధికార లాంఛనాలను పక్కనబెట్టి,సామాన్య రైతులా మారిపోయారు. చేతిలో నాగలి పట్టి,ఎడ్ల జతను నడుపుతూ పొలంలో దుక్కిదున్నారు. తొలకరి పలకరింపుతో నేలతల్లి పులకరిస్తున్న వేళ,చంద్రారెడ్డి తన వ్యవసాయ పొలంలో స్వయంగా రంగంలోకి దిగారు. మున్సిపల్ చైర్మన్ హోదాలో ఏసీ గదులకే పరిమితం కాకుండా,ఎండను సైతం లెక్కచేయకుండా బురద రంగు అంటుకున్నా లెక్కచేయక శ్రమించారు. నగర ప్రథమ పౌరుడు ఇలా సాదాసీదాగా నాగలి పట్టి దుక్కిదున్నుతుండటాన్ని చూసి స్థానికులు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయంపై ఆయనకున్న మక్కువ,రైతుల పట్ల ఉన్న గౌరవానికి ఈ దృశ్యమే నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి.. కానీ మట్టిని నమ్ముకున్న గుణం,శ్రమ జీవనం ఎప్పటికీ మరువకూడదనే సందేశాన్ని ఆయన ఈ నూతన శైలి ద్వారా యువతకు, సమాజానికి చాటిచెప్పారు. ప్రస్తుతం చింతల చంద్రారెడ్డి నాగలి పట్టి దుక్కిదున్నుతున్న ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడమే కాకుండా, అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.

## బాల్యంపై బ్యాగుల భారం..

- చదువు చారెడు..పుస్తకాలు బోలెడు
- చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- స్థాయికి మించిన పుస్తకాల మోత
- విద్యార్థుల్లో పెరుగుతున్న అసహనం





**నిడమనూరు,జూన్ 26(సాక్ష్యం):** అమ్మా ... భుజం, వెన్నునొప్పి వస్తుంది. కాళ్లు గుంజుతున్నాయి. అంటు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన వికాస్ బ్యాగ్ టేబుల్పై పెట్టి విశ్రాంతికి ఉపక్ర మించాడు. ఇంటికి రాగానే నీరసం, ఏమీ తినలేడు తాగలేడు. అసహనానికి గురవుతాడు. ఇదీ విద్యాసంవత్సరం ఆరంభంలో ప్రతీ ఇంట్లో పిల్లలు పలికే అవస్థల పలుకులు. ఎందుకంటే వారి వయస్సుకు మించిన పుస్తకాల బరువు మోస్తున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు ప్రీస్కూల్ (ఎల్ కెజీ, యూకేజీ)లోని హోంవర్క్, డ్రాయింగ్ నోట్ బుక్స్ ఇస్తూ కేజీల కొద్ది బరువున్న పుస్తకాలను కట్టబెడుతున్నారు. వాటిని రోజు స్కూళ్లకు మోసుకెళ్లేందుకు పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు. ఎల్ కేజీ లోనే సుమారు 7 కేజీల బరువు మోయాల్సి వస్తుందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం ఊహించుకోవ చ్చు. బుడిబుడి అడుగులు వేస్తూ హాయిగా చదువుకోవాల్సిన పిల్లలను పోటీతత్వం కారణంగా తల్లిదండ్రులు చదువుపేరుతో ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో బాధను బయటకు చెప్పుకోలేక చిన్నారులు లోలోన మదనపడుతున్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, కంపాక్స్, టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ ఇలా వయ స్సుకు మించిన అధికభారం మోస్తునన్నారు.

**-చదువు చారెడు ..పుస్తకాలు బోలేడు**

చదువు చారెడు .. పుస్తకాలు బోలేడు అన్న చందంగా ఉంది విద్యార్థుల దుస్థితి. బరువు పెరిగే కొద్దీ విద్యార్థుల్లో వెన్నుపూస నొప్పి వస్తుంది. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు భవనాల్లో ఉండటంతో మూడు నాలుగు అంతస్తులు ఎక్కాల్సి వస్తుంది. రోడ్డుపై నడవడం గగనం కాగా నాలుగు అంతస్తుల భవనం మెట్లెక్కడం ఎంత కష్టమో యాజమాన్యాలు గమ నించడం లేదు. పిల్లలు కాన్వెంట్ చదవులతో ఉన్నత స్థితికి చేరాలని ఆరాట పడుతారేమో కానీ వారి బరువు భారం గురించి కీసమంతైనా తల్లిదండ్రులు ఆలోచించడం లేదు. యశాపాల్ కమిటీ చేసిన సిఫార్సులు కూడా అమలు కావడం లేదు. ఏటా విద్యా సంవత్సరం ఆరంభంలో పుస్తకాల బరువుపై చర్చ జరుగుతుంది. విద్యార్థి సంఘాల ఆందోళనలు చేయడం షరా మామూలే. అయితే విద్యాశాఖ అధికారులు చిత్తశుద్ధితో సిఫార్సులు అమలు చేస్తే విద్యార్థులకు పుస్తకాల బరువుతో పాటు వారిలో మానసిక ఆందోళన తగ్గుతుంది.

**-తల్లిదండ్రులు ఏం చేయాలి.**

విద్యార్థుల తల్లిదండ్రులు తగిన సూచనలు పాటిస్తే మంచిది. పిల్లలు ఎన్ని పుస్తకాలు తీసుకెళ్ళాలి. బ్యాగ్ బరువు ఎంత వరకు ఉండాలో స్వయంగా చూడాలి. 1వ తరగతి నుంచి ఐదోతరగతి వరకు విద్యార్థుల బ్యాగ్ బరువు 2 నుంచి 5కేజీల వరకు ఉండేలా చూడాలి. ఐదునుంచి 10 తరగతి విద్యార్థుల బ్యాగ్ బరువు ఏడు కేజీలలోపు ఉండాలి. సాధ్యమైనంత వరకు పుస్తకాలు బరువు ఎక్కువగా ఉండకుండా చూడాలి. బ్యాగులు కూడా తక్కువ బరువు ఉన్నవి కొనుగోలు చేయడం వల్లన బరువును తగ్గించవచ్చు.

**-నిబంధనలు బేఖాతర్..**

విద్యార్థుల పుస్తకాల బరువు ఎంత ఉండాలి.. ఎలాంటి విద్యను అందించాలి. విద్యావిధానం అమలు గురించి ఓకమిటీ చేసిన సిఫార్సులు బుట్టదాఖలు అవుతున్నాయి. ఏవిద్యా సంస్థల యాజమాన్యం కూడా సిఫార్సులను పరిగణ లోకి తీసుకున్న పాపానపోవడం లేదు. విద్యాశాఖ అధికారులు కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు శాపంగా మారారనే ఆరోపణలు ఉన్నాయి. దేశంలోని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం 1992లో యూజీసీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ యశ్పాల్ నేతృత్వంలో సిఫార్సు కమిటీని నియమించింది. వారు దేశంలోని విద్యావ్యవస్థలల్లో అధ్యయనం చేసి కేంద్రానికి పలు సిఫార్సులు చేశారు. వాటిని కేంద్ర అమోదిస్తూ ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్రాలకు సూచించింది. 2005 నుంచి విద్యాహక్కు చట్టం ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు రెండు నుంచి మూడు కిలోల బరువు, ఐదు నుంచి పదోతరగతి వరకు విద్యార్థులు 5 నుంచి 7కిలోల లోపు బరువు ఉండాలని సూచించింది. విద్యార్థులను యంత్రాలుగా చూడరాదని స్పష్టం చేసింది. అయినా ఏప్రభుత్వం కూడా ఆచరణలో అమలు చేయడం లేదు. విద్యాశాఖ అధికారులు సైతం పట్టించుకోవడం లేదు.

## ప్రజా సమస్యపై ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మెరుపు స్పందన

● హాలియా ఎన్ హెచ్ 167 రోడ్డు గుంతల పూడ్చివేత ● ప్రయాణికులకు దక్కిన ఊరట



**హాలియా, జూన్26 (సాక్ష్యం)** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ హెచ్ 167 దేవరకొండ మిర్యాలగూడ వెళ్ళే ప్రధాన జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది వాహనదారులు తీవ్ర గాయాల పాలవుతున్న వైనంపై స్థానిక ప్రజలు బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదకర పరిస్థితిని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రజా రక్షణే పరమావధిగా తక్షణమే స్పందించారు. వెంటనే నేషనల్ హైవే 167 ఉన్నతా అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి, యుద్ధ ప్రాతిపదికన రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసి రహదారిని పునరుద్ధరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలు అందిన వెంటనే హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి స్వయంగా రంగంలోకి దిగి సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ గుంతల పూడ్చివేత పనులను చకాచకా పూర్తి చేయించారు. ఎన్నో రోజులుగా ప్రాణ సంకటంగా మారిన రోడ్డు సమస్యను గంటల వ్యవధిలో పరిష్కరించి,తమ ప్రయాణాన్ని సురక్షితం చేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి లకు స్థానిక ప్రజలు వాహనదారులు నీరాజనాలు పలుకుతూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పిట్లంలో ఘనంగా 2కే రన్ యువతలో చైతన్య జ్యోతి

- డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 27. (సాక్ష్యం)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, పిట్లం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద "సే నో టు డ్రగ్స్" నినాదంతో 2కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ఐక్య సందేశాన్ని సమాజానికి అందించారు. ఈ సందర్భంగా బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య మాట్లాడుతూ, డ్రగ్స్ యువత జీవితాలను, కుటుంబాల ఆనందాన్ని, సమాజ భవిష్యత్తును నాశనం చేసే మహమ్మారి అని పేర్కొన్నారు. క్షణిక ఆనందం కోసం జీవితాన్ని పణంగా పెట్టవద్దని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని యువతకు సూచించారు. పిట్లం ఎస్‌హెచ్ఓ బి. ఆంజనేయులు మాట్లాడుతూ,






"మన పిల్లలను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడితే మన కుటుంబాన్ని, గ్రామాన్ని, చివరికి దేశ భవిష్యత్తును కాపాడినట్టే" అని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యువత, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. పిట్లం ప్రధాన వీధుల గుండా సాగిన 2కే రన్‌లో పాల్గొన్న వారంతా డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిట్లం సర్పంచ్ చంద్రశేఖర్, తిమ్మానగర్ సర్పంచ్ ప్రవీణ్, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ హేంసింగ్, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, మహిళలు, వ్యాపారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### కుమారుడి జన్మదినం సందర్భంగా

# రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం

- నిస్వార్థంగా రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సామల సంతోష్ రెడ్డి
- రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 27. (సాక్ష్యం)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబీఎస్ రక్తనిధి కేంద్రంలో సదాశివ నగర్ మండలం ధర్మారావు పేట గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సామల సంతోష్ రెడ్డి కుమారుడు మహన్ష్ రెడ్డి మూడవ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా,యువతలో రక్తదానం పట్ల అవగాహనను కల్పిస్తూ తలసేమియా బాధిత చిన్నారుల కోసం ఇటీవలే రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సామల సంతోష్ రెడ్డి ఆదర్శంగా నిలవడం జరిగిందని,కామారెడ్డి రక్తదాతల



సమూహ పిలుపుమేరకు వారి కుమారుడు మహాన్ష్ రెడ్డి మూడవ జన్మదినం సందర్భంగా 48 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని అన్నారు. రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా మొహరం పండుగ

**నాగిరెడ్డిపేట్, జూన్26 (సాక్ష్యం)** ముస్లింలకు ఎంతో ప్రీతిపాత్రమైన మొహరం పండుగను నాగిరెడ్డిపేట మండలంలోని ఆయా గ్రామసాల్లో శుక్రవారం ఎంతో ఘనంగా జరుపుకున్నారు. మండలం లోని ఆయా గ్రామాల్లో ఈ పీర్ల పండుగను హిందువులు, ముస్లింలు కలిసి జరుపుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు. గత నాలుగు రోజులక్రితం హాజ్రత్ ఇమామే, హుస్సేన్, కాసీం దూలే, హాజ్రత్ నలేహైదర్ గల పీర్లను గ్రామంలోని కూడలి లేదా మజీద్ స్థలంలో ప్రతిష్టించి ముస్లింలు పూజలు చేస్తారు. ప్రతి రోజు ఒక పీరు చొప్పున గ్రామంలో ఊరేగిస్తారు. చివరి రోజు పీర్ల పండుగను జరుపుకుంటారు. పీర్ల తో పాటు పెద్ద పీరు రంగు రంగు పూలతో అలంకరించి ఒక వ్యక్తి దానిని ఎత్తుకొని ఆడుతారు. మిగతా పీర్ల తో పాటుగ్రామస్తులు అసై దూల పాటలు పాడుతూ ఆడారు. అనంతరం సమీపంలో ని చెరువులో నిమజ్జనం చేశారు.



# రాజంపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా సాయిబాబా పటేల్ నియామకం

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చేతులమీదుగా నియామకపత్రం అందజేత
- పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచన

**కామారెడ్డి రూరల్ : జూన్ 26 సాక్ష్యం** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా రాజంపేట గ్రామ నూతన కాంగ్రెస్ అధ్యక్షుడిగా సాయిబాబా పటేల్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చేతుల మీదుగా సాయిబాబా పటేల్ నియామక పత్రాన్ని అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో గ్రామ అధ్యక్షుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ



అధ్యక్షుడు సాయిబాబా పటేల్ మాట్లాడుతూ, తనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి కార్యకర్తలను ఐక్యంగా ముందుకు నడిపిస్తానని చెప్పారు. పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తూ గ్రామంలో కాంగ్రెస్‌కు మరింత ఆదరణ పెరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సాయిబాబా పటేల్‌కు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో రాజంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకం కృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్రి చంద్రకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్దపల్లి వీరన్న, తలమడ్ల గ్రామ మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

# నెలలు నిండకముందే జన్మించిన శిశువుకు అంబులెన్స్ సిబ్బంది ప్రాణదాతలు

- శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది.. ఆక్సిజన్, ఇంక్యుబేటర్‌తో అత్యవసర చికిత్స అందిస్తూ నిజామాబాద్‌కు తరలింపు
- ఈఎంటీ కృష్ణస్వామి, పైలెట్ రాజేందర్ సేవలను కొనియాడిన కుటుంబ సభ్యులు

**కామారెడ్డి, రూరల్ జూన్ 26 సాక్ష్యం** అత్యవసర సమయాల్లో ప్రభుత్వ వైద్య సేవలు ఎంత విలువైనవో మరోసారి నిరూపించిన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. పల్వంచ మండలం మంతన్ దేవునిపల్లి గ్రామానికి చెందిన వడ్డే రమ్యకు రెండో కాన్పు సమయంలో నెలలు పూర్తికాకముందే తీవ్ర ప్రసవ నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితిని పరిశీలించిన వైద్యులు తక్షణమే అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం మగ శిశువు జన్మించినప్పటికీ పుట్టిన వెంటనే శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. శిశువు ఏడవకపోవడంతో వైద్యులు వెంటనే అత్యవసర చికిత్స ప్రారంభించారు. పరిస్థితి మరింత విషమంగా ఉండటంతో పాటు ఒలిగో హైడ్రామ్నియోస్ సమస్య అధికంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. రిఫర్ చేసిన వెంటనే ప్రభుత్వ నవజాత శిశువుల ప్రత్యేక అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకుంది. ఈఎంటీ కృష్ణస్వామి, పైలెట్ రాజేందర్ సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ శిశువుకు నిరంతరం ఆక్సిజన్ అందించారు. ప్రత్యేక ఇంక్యుబేటర్‌లో భద్రంగా ఉంచి చికిత్స కొనసాగిస్తూ ప్రయాణం ప్రారంభించారు. మార్గమధ్యంలో శిశువు నోటి నుంచి నురగ రావడంతో ఈఎంటీ కృష్ణస్వామి ఏమాత్రం ఆందోళన చెందకుండా వెంటనే సక్షన్ ప్రక్రియ నిర్వహించి శ్వాస మార్గాన్ని శుభ్రం చేశారు. నిరంతరం శిశువు ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ అవసరమైన అత్యవసర వైద్య సహాయాన్ని అందించారు. పైలెట్ రాజేందర్ కూడా వేగవంతంగా, సురక్షితంగా అంబులెన్స్‌ను నడిపి అత్యల్ప సమయంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. శిశువును సురక్షితంగా ఆసుపత్రికి తరలించి అక్కడి వైద్యుల పర్యవేక్షణకు అప్పగించడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అంబులెన్స్ సిబ్బంది చూపిన చొరవ, సేవాభావం, సమయస్ఫూర్తి తమ మనవడి ప్రాణాలను కాపాడిందని బాబు అమ్మమ్మ ఒడ్డె లక్ష్మి, తాత నర్సింలు భావోద్వేగంతో తెలిపారు. ఈఎంటీ కృష్ణస్వామి, పైలెట్ రాజేందర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసి వారి సేవలను అభినందించారు. ప్రభుత్వ అత్యవసర అంబులెన్స్ సేవలు కేవలం రోగులను తరలించడానికే పరిమితం కాకుండా, ప్రాణాపాయ స్థితిలో ఉన్న శిశువులకు ప్రయాణంలోనే వైద్య సేవలు అందించి ప్రాణాలను కాపాడుతున్నాయని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ఇలాంటి సేవలు అందిస్తున్న అంబులెన్స్ సిబ్బందిని స్థానిక



ప్రజలు ప్రశంసిస్తూ, ప్రభుత్వం వారికి మరింత ప్రోత్సాహం అందించాలని కోరుతున్నారు.

## 'కేసు' నడిపేది లాయరా... కానిస్టేబులా?

# కోర్టు ఆవరణలో 'సమాంతర వ్యవస్థ'పై న్యాయవాదుల ఆందోళన

- కోర్టు సిబ్బంది జోక్యంతో కేసులు కోల్పోతున్నామంటున్న లాయర్లు
- ఫీజుల్లో వాటా, బెయిల్ వ్యవహారాల్లో జోక్యం, రాజీ కేసుల్లో దందాపై ఆరోపణలు
- విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదుల డిమాండ్

**గాంధారి జూన్ 27( సాక్ష్యం)** రాష్ట్రంలోని పలు మేజిస్ట్రేట్ కోర్టుల్లో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు కొందరు కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కోర్టు విధుల్లో సహాయక పాత్ర పోషించాల్సిన కొందరు సిబ్బంది, కానిస్టేబుళ్లు కేసుల నిర్వహణలో అనధికారికంగా జోక్యం చేసుకుంటూ సమాంతర వ్యవస్థను నడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల న్యాయవాదులు ఆర్థికంగా, వృత్తిపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని వారు వాపోతున్నారు. న్యాయవాదుల కథనం ప్రకారం, కేసు నమోదు కాగానే కొందరు కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు, సిబ్బంది నిందితుల కుటుంబ సభ్యులను సంప్రదించి తమకు అనుకూలంగా ఉన్న న్యాయవాదుల వద్దకు తీసుకెళ్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కమిషన్ల వ్యవహారం కూడా జరుగుతోందని, కేసు కోర్టుకు చేరకముందే అసలు న్యాయవాది క్లయింట్‌ను కోల్పోతున్న పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా, న్యాయవాది తీసుకునే ఫీజులో వాటా కోరడం, ఫైళ్ల కదలిక, కాపీలు, కోర్టు ప్రక్రియల పేరుతో క్లయింట్ల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు కూడా ఉన్నాయని బార్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. బెయిల్ పిటిషన్లు, ఛార్జ్‌షీట్‌లు, విచారణల దశల్లోనూ తమకు అనుకూలంగా వ్యవహరించే న్యాయవాదులను ఎంపిక చేసుకోవాలని క్లైయింట్ పై ఒత్తిడి తెస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొన్ని కేసుల్లో సాక్షులను ముందుగానే ప్రభావితం చేయడం, సర్టిఫైడ్ కాపీల జారీ విషయంలో అనధికార వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. అలాగే లోక్ అదాలత్‌లలో రాజీ కేసుల్లో న్యాయవాదులను పక్కనబెట్టి నేరుగా క్లైయింట్ లతో మాట్లాడి సెటిల్‌మెంట్లు కుదురుస్తున్నారని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడు సంవత్సరాల్లోపు శిక్ష పడే కేసుల్లో జారీ చేసే 41ఏ సిఆర్ పిసి (ప్రస్తుతం బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 35(3)) నోటీసుల ప్రక్రియలో కూడా కొందరు సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నోటీసు నుంచి బెయిల్ వరకు ప్రతి దశలోనూ డబ్బుల డిమాండ్ జరుగుతోందని న్యాయవాదులు పేర్కొంటున్నారు. జూనియర్ లాయర్ ప్రాక్టీస్ ప్రారంభించిన తొలి సంవత్సరాల్లోనే క్లయింట్లను సంపాదించుకోవాల్సిన సమయంలో ఇలాంటి జోక్యాల కారణంగా కేసులు దక్కడం లేదని, వచ్చిన కేసుల్లోనూ ఫీజులో వాటా ఇవ్వాల్సి వస్తోందని పలువురు న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల వల్ల చాలామంది వృత్తిని విడిచి ఇతర ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నారని అంటున్నారు. ఈ వ్యవహారంపై బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్లు, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని న్యాయవాదులు కోరుతున్నారు. కోర్టు ఆవరణల్లో సీసీటీవీ నిఘా, కోర్టు సిబ్బంది, కానిస్టేబుళ్లకు రొటేషన్ విధానం, ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ వ్యవస్థ, ప్రతి నెలా పర్యవేక్షణ నివేదికలు అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాలంటే ఇలాంటి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికితీసి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు విజ్ఞప్తి చేస్తున్నారు. న్యాయవ్యవస్థలో న్యాయవాది పాత్ర కీలకం. ఆ పాత్రను దెబ్బతీసే ఏ సమాంతర వ్యవస్థ నైనా మొదట్లోనే తుంచి వేయకపోతే న్యాయం అనేది సామాన్యుడికి అందని ద్రాక్షగా మిగిలిపోతుంది. ఉన్నత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటారని న్యాయవాద లోకం ఆశిస్తుంది.



# సమాచార హక్కు సవరణలను ప్రతిఘటించాలి

- జెజెసిపి బాబూరావు రీసెర్చ్ స్కాలర్

**రామారెడ్డి జూన్ 26 (సాక్ష్యం)** అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో సమాచార హక్కు చట్టం - 2005 అమలులోకి రావడం వెనకాల మేధావుల సైద్ధాంతికత దార్శనికతలు, స్వచ్ఛంద సంస్థల జనజాగృతులు మరియు ప్రజల వీరోచిత పోరాటోద్యమాల నిర్విరామ కృషి ఎంతగానో ఉంది. పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేయడం, ప్రభుత్వ శాఖల్లో అవినీతిని అరికట్టడం, ప్రభుత్వ సంస్థలు ప్రజలకు జవాబుదారీగా పనిచేయడం...అంతిమంగా ప్రజలకు సుపరిపాలన అందించే లక్ష్యాలను సాధించే దిశగా రూపొందింపబడి అమలు కాబడుతున్న సమాచార హక్కు చట్టం పాలకుల అసమర్థత కారణంగా నేడు అనేక సవరణలకు లోనై ఆ చట్ట ఉనికి ప్రశ్నార్థకం కాబడుతుండడం కడు విచారకరం. యు.పి.ఏ ప్రభుత్వం 2005 లో అమలులోకి తీసుకువచ్చిన ఈ సమాచార హక్కు చట్టానికి 2018 లో ఎన్.డి.ఎ ప్రభుత్వం అనేక సవరణలు చేసి అసలు ఆ చట్టానికి కోరలు పీకివేసింది. తాజాగా మహారాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 నాటి నిబంధనలకు సవరణలు చేసింది. 2026, జూన్ 12 నాడు గెజిట్ నోటిఫికేషన్ లో వెలువరించబడి జూలై 5 నుండి అమలులోకి రానున్న ఈ కొత్త సవరణలు సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడిచే విధంగా ఉన్నాయి. మహారాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టానికి చేసిన ఈ చట్ట విరుద్ధమైన సవరణలు చేయడం మూలంగా ప్రజలు సమాచారాన్ని పొందకుండా నిరోధించడమే కాకుండా పారదర్శకతకు ప్రతిబంధకంగా మారనున్నాయి. ఈ సవరణలు సామాన్యుల నుండి సామాజిక కార్యకర్తల దాకా సర్వత్రా పెద్ద ఎత్తున విమర్శలను ఎదుర్కొంటూనే ఉన్నాయి. 'ప్రజలకు సమాచార హక్కు చట్టాన్ని దూరం చేసే దురుద్దేశ్యాలతోనే మహారాష్ట్ర ప్రభుత్వం ఈ సవరణలు చేసింది' అని చాలా స్పష్టంగా అర్థమవుతూనే ఉంది. మొత్తంగా సమాచార హక్కు చట్టాన్ని బలహీనపరిచే దిశగా మహారాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకోవడం అసహేతుకం. ఈ సంకట పరిస్థితులలో సమాచార హక్కు అమలు కోసం మహారాష్ట్రలో 1998 నుంచి అనేక ఆందోళనలో పాల్గొన్న ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ సవరణలపై తీవ్రంగా ప్రతిఘటించారు. ఒకవేళ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ సవరణలను ఉపసంహరించుకోకపోతే రాలేగావ్ సిద్ధి గ్రామంలో జూలై 5 నుంచి తాను ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు రాసిన లేఖ ద్వారా ఆయన ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పౌరులు సమాచారం కోరడానికి గల కారణాలను సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 6(2) ప్రకారం దరఖాస్తుదారులు తమ వ్యక్తిగత వివరాలను మరియు సమాచారం కోరడానికి గల కారణాలను వెల్లడించాల్సిన అవసరం ఎంతమాత్రం లేకున్ననూ సమాచారం కోరే ఉద్దేశ్యాన్ని దరఖాస్తుదారులు తప్పనిసరిగా పేర్కొనాలని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వం జూన్ 12 నాడు వెలువరించిన సవరణలలో పేర్కొంది. కాని ప్రజానీకం నుండి తీవ్ర విమర్శలు వెలువెత్తడంతో మహారాష్ట్ర ప్రభుత్వం జూన్ 19 నాడు 'దరఖాస్తుదారులు ఉద్దేశ్యాన్ని వెల్లడించాలి' అనే ఈ ఒక్క సవరణను మాత్రమే తొలగించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఇతర సవరణలలో దరఖాస్తు మరియు అప్పీల్ రుసుములకు సంబంధించిన అనేక మార్పులు ఉన్నాయి.






20 సంవత్సరాల తర్వాత దరఖాస్తు రుసుమును రూపాయలు 10 నుండి రూపాయలు 30 కి పెంచడం, పత్రాల ఫోటోకాపీల రుసుమును పేజీకి రూపాయలు 2 నుండి రూపాయలు 5 కి పెంచడం ఏ రకంగానూ సహేతుకం కానేకాదు. 'ఒక అంశానికి సంబంధించి ఒకే దరఖాస్తు' అనే నిబంధన మూలంగా దరఖాస్తుదారులు ఒకే దరఖాస్తులో బహుళ సమాచార అంశాలను చేర్చకుండా నిరోధిస్తుంది. ఫలితంగా దరఖాస్తుదారులకు ఆర్థిక సమస్యలు తలెత్తుతాయి. ఏ రకంగా చూసినా ఈ నిబంధన ఏమాత్రం సహేతుకం కానేకాదు. అంతేకాకుండా ఒక దరఖాస్తుకు 150 పదాల పరిమితిని విధించడం అర్థరహితం. సమాచార కమిషన్ విచారణల సమయంలో న్యాయ ప్రాతినిధ్యంపై నిషేధం, విచారణకు దరఖాస్తుదారు హాజరు కాకపోతే ఆ కేసులను లేదా అప్పీళ్లను కొట్టివేయడం, ఒక దరఖాస్తుదారు మరణిస్తే వారి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు లేదా అప్పీల్ లను మూసివేయడం, సమాచార కమిషన్ ముందు విచారణల సవయంలో న్యాయ సహాయాన్ని నిరాకరించడం మరియు పునరావృత దరఖాస్తులపై నిషేధం మొదలైన సవరణలు మొత్తంగా పౌరుల సమాచార హక్కును హరించే విధంగా ఉన్నాయి. అరకొరగా అమలు అవుతున్న సమాచార హక్కు చట్టం నేడు ఈ అసహేతుక సవరణల మూలంగా అసలు ఈ సమాచార హక్కు లక్ష్యాలు నెరవేరకపోగా ప్రజానీకం మరియు సమాచార హక్కు కార్యకర్తలు మరిన్ని సమస్యల వలయంలో సమిధలు కానున్నారు. ఈ సవరణల మూలంగా సమాచార అధికారులు జవాబుదారీతనం నుండి తప్పించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అంతిమంగా 'పౌరుల సమాచార హక్కును నిర్వీర్యం చేసేందుకు ఈ సవరణలు రూపొందించారు' అనే అనుమానాలు స్పష్టంగానే వ్యక్తం అవుతున్నాయి. అందువలన ఈ సమాచార హక్కు చట్టం సవరణలను ఉపసంహరించుకునేంత వరకు ప్రజానీకం ముక్తకంఠంతో ప్రతిఘటించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

# పేదలకు అందని మెరుగైన వైద్యం..!

- మల్టీస్పెషాలిటీ పేరుతో భారీ బిల్లుల భారం..?
- రోగి ప్రాణం కంటే ముందుగా డబ్బులే ముఖ్యమా..?
- అధిక వసూళ్లతో సామాన్యుల ఆవేదన
- వైద్య రంగంపై పర్యవేక్షణ ఎక్కడ..?

**కొత్తగూడెం, జూన్ 26 (సాక్ష్యం)** ఒకప్పుడు వైద్యో నారాయణో హరి అని వైద్య వృత్తిని దైవసేవగా భావించిన సమాజం నేడు వైద్యం ఖర్చుల భారం చూసి భయపడే పరిస్థితికి చేరుకుందా..? పేదల ప్రాణాలను కాపాడాల్సిన ఆసుపత్రులు, సామాన్యులకు అందని కోటల్లా మారాయా..? అనే ప్రశ్నలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో గత కొన్నేళ్లుగా మల్టీస్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల సంఖ్య పెరుగుతోంది. ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఒకవైపు సంతోషకరమైన విషయమే అయినప్పటికీ మరోవైపు చికిత్స ఖర్చులు సామాన్యులకు భారంగా మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**జబ్బు చిన్నదైనా.. బిల్లు పెద్దదేనా?**

సాధారణ జ్వరం, వైరల్ ఫీవర్, కడుపునొప్పి వంటి చిన్న సమస్యలతో ఆసుపత్రికి వెళ్లిన వారికీ వరుస పరీక్షలు సూచిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రక్త పరీక్షలు, స్కానింగ్‌లు, ఇతర నిర్ధారణ పరీక్షల పేరుతో వేల రూపాయల బిల్లులు వేస్తున్నారని రోగుల బంధువులు వాపోతున్నారు. చికిత్స ప్రారంభించే ముందు రోగి పరిస్థితి కంటే బిల్లుల చెల్లింపులకే ప్రాధాన్యం ఇస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ముందు కౌంటర్... తర్వాత ట్రీట్మెంట్ అన్న పరిస్థితి కనిపిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు.

**ఐసీయూ నుంచి జనరల్ వార్డు వరకు భారీ ఛార్జీలు?**

ఆసుపత్రిలో అడుగు పెట్టిన నాటి నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు ప్రతి సేవకు ప్రత్యేక రుసుములు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు, బెడ్ ఛార్జీలు, ఐసీయూ ఖర్చులు, నర్సింగ్ చార్జీలు, మందుల బిల్లులు ఇలా ప్రతి అంశం రోగి కుటుంబంపై ఆర్థిక భారంగా మారుతోందని బాధితులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో చికిత్స ఖర్చులు భరించలేక అప్పుల పాలవుతున్న కుటుంబాలు కూడా ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

**ప్రశ్నిస్తే సమాధానం లేదా..?**

కొన్ని ఆసుపత్రుల్లో రోగి ఆరోగ్య పరిస్థితి చికిత్స వివరాలు లేదా బిల్లులపై ప్రశ్నించిన బంధువులకు సరైన వివరణ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఆసుపత్రి యాజమాన్యాన్ని నిలదీస్తే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన సందర్భాలు ఉన్నాయని కూడా స్థానికులు చెబుతున్నారు. అన్నీ నిబంధనల ప్రకారమే జరుగుతున్నట్లయితే రోగుల కుటుంబ సభ్యుల్లో ఈ స్థాయి అసంతృప్తి ఎందుకు వ్యక్తమవుతోందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**గ్రామీణ ప్రజలే లక్ష్యమా..?**

జిల్లా పరిసర గ్రామాల నుంచి వచ్చే ప్రజలు మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని పెద్ద ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అయితే ప్రత్యేక నిపుణుల పేరుతో అధిక రుసుములు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైద్యం అవసరమైన ప్రజల బలహీనతను ఆర్థిక అవకాశంగా మార్చుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**జిల్లా కేంద్రంలో పర్యవేక్షణ ఎక్కడ..?**

జిల్లాలో వైద్య సేవలపై పర్యవేక్షణ చేపట్టాల్సిన సంబంధిత శాఖలు, నియంత్రణ సంస్థలు తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నాయా..? రుసుముల విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు అమలవుతున్నాయా..? రోగుల హక్కులు రక్షించబడుతున్నాయా..? అనే ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదని ప్రజలు అంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజుల పట్టికలు, సేవల వివరాలు, రోగుల హక్కులకు సంబంధించిన సమాచారం స్పష్టంగా ప్రదర్శిస్తున్నారా అనే అంశంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్యం అందించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. పెరుగుతున్న వైద్య ఖర్చులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి రోగులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డబ్బు ఉన్నవారికే వైద్యం... పేదలకు బాధలేనా.? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.




# ప్రజల పక్షాన పోరాటమే మా అజెండా: రావులపల్లి రాంప్రసాద్

- ప్రజా సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ ధ్యేయం: రావులపల్లి రాంప్రసాద్



**భద్రాచలం టౌన్, జూన్ 26, (సాక్ష్యం):** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని తెలంగాణ హరిత హోటల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు పార్టీ నాయకుడు మానే రామకృష్ణ పాల్గొని పలు రాజకీయ, ప్రజా సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్‌కు ఒక్కో పార్టీ కార్యకర్తను నియమించామని తెలిపారు. గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ఓటరు జాబితాను పరిశీలించడంతో పాటు స్థానిక ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమిస్తామని చెప్పారు. పంచాయతీ ఎన్నికల అనంతరం ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామపంచాయతీలకు పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, చెత్త సేకరణ వాహనాల ఇంధన ఖర్చులకు అవసరమైన నిధులు ప్రభుత్వం విడుదల చేయలేదని ఆరోపించారు. భద్రాచలం ప్రాంతంలో ఇసుక ర్యాంపుల నిర్వహణలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని, కాంట్రాక్టర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మంత్రులు స్థానిక సమస్యలను విస్మరిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు హయాంలో అమలైన సంక్షేమ పథకాలను తిరిగి ప్రజలకు అందించే దిశగా పార్టీ కృషి చేస్తుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు విస్తృతంగా చేపడతామని వెల్లడించారు. ఈ సమావేశంలో రావులపల్లి పృథ్వి, ప్రభోద్ కుమార్, ఆకోజు సునీల్ కుమార్, పూర్ణచంద్రరావు, ప్రదీప్, శివ, బాబీ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెకు చిల్లు.. బతుకు కోసం పోరాటం!

- ఆదివాసి చిన్నారి అక్షరకు మీ చేయూతే ప్రాణాధారం
- దాతలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు స్పందించాలి
- పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్



**దుమ్ముగూడెం, జూన్ 26 (సాక్ష్యం):** చిన్ననాటి నుంచి గుండెకు చిల్లు సమస్యతో ప్రతి క్షణం ప్రాణాలతో పోరాడుతున్న ఓ ఆదివాసి చిన్నారి... ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించలేక కన్నీటి పర్యంతమవుతున్న తల్లిదండ్రులు... చివరి ఆశగా దాతల వైపు ఎదురు చూస్తున్న ఓ నిరుపేద కుటుంబం. ఈ హృదయ విదారక ఘటన దుమ్ముగూడెం మండలంలోని గడ్డోరిగట్టు గ్రామం డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో వెలుగుచూసింది. 13 ఏళ్ల మడకం అక్షర చిన్నప్పటి నుంచే గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. పలుమార్లు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాలని, ఇందుకు సుమారు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని సూచించారు. అయితే రోజువారీ కూలీ ఆదాయంతో జీవనం సాగిస్తున్న కుటుంబానికి అంతటి భారీ మొత్తం సమకూర్చుకోవడం అసాధ్యంగా మారింది. అక్షర తండ్రి మడకం వెంకటేష్ మ్యాజిక్ వాహనం నడుపుతూ వచ్చిన స్వల్ప ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తుండగా, తల్లి పూర్తిగా కుమార్తె సంరక్షణలోనే ఉంది. సంపాదించిన డబ్బు ఇంటి ఖర్చులకే సరిపోతుండటంతో, కుమార్తెకు అవసరమైన చికిత్స అందించలేక నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు బాధ్యతగా రూ.2,000 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, అక్షరకు 90 శాతం సదరం దివ్యాంగ ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు దివ్యాంగ పెన్షన్ మంజూరు కాకపోవడం దురదృష్టకరమన్నారు. పలుమార్లు అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా స్పందన లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అక్షర చిరునవ్వు కోసం ఒక్క అడుగు ముందుకేద్దాం "ఒక్కో రూపాయి... ఒక చిన్న చేయూత... ఒక మంచి మనసు... ఒక చిన్నారి ప్రాణాన్ని కాపాడగలదు" అని కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, దాతలు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, సేవాభావం ఉన్న ప్రతి ఒక్కరూ స్పందించి అక్షర చికిత్సకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైద్యం పూర్తయితే అక్షర కూడా ఇతర పిల్లల్లాగే పాఠశాలకు వెళ్లి చదువుకొని, తన కలలను సాకారం చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆ చిన్నారి జీవితంలో వెలుగులు నింపేందుకు సమాజం మొత్తం మానవతా దృక్పథంతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు కుంజ జోగారావు, మట్ట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధమా..నువ్వెక్కడ..?

- జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం
- నిషేధం ఉన్నా యథేచ్ఛగా విక్రయాలు
- పర్యావరణం, ప్రజారోగ్యానికి పెరుగుతున్న ముప్పు
- కఠిన చర్యలు, ప్రజల్లో అవగాహనతోనే నియంత్రణ

**పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం విధించి సంవత్సరాలు గడుస్తున్నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా దాని అమలు ప్రశ్నార్థకంగా మారింది. పట్టణాల నుంచి ఏజెన్సీ గ్రామాల వరకు నిషేధిత ప్లాస్టిక్ క్యారీబ్యాగులు, గ్లాసులు, కప్పులు, ప్యాకేజింగ్ వస్తువులు యథేచ్ఛగా విక్రయమవుతుండగా, నియంత్రణ చర్యలు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి, జీవరాశులకు, మానవ ఆరోగ్యానికి తీవ్ర ముప్పు పొంచి ఉన్నప్పటికీ వినియోగం మాత్రం తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం అమలు పరిస్థితులపై సాక్ష్యం ప్రత్యేక కథనం.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , జూన్ 26(సాక్ష్యం):** కేంద్ర ప్రభుత్వం నిషేధించిన సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నిరాటంకంగా కొనసాగుతోంది. ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు చట్టాలు, నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు సులభంగా లభిస్తుండటంతో నిషేధం కేవలం ఉత్తర్వులకే పరిమితమైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తక్కువ ఖర్చు, సులభ వినియోగం కారణంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. కూరగాయల దుకాణాలు, పండ్ల వ్యాపారులు, హోటళ్లు, టీ స్టాళ్లు, మెడికల్ షాపులు, చికెన్, మటన్ కేంద్రాలు, చిరు వ్యాపార సంస్థలు అధికంగా ప్లాస్టిక్ సంచులు, కప్పులు వినియోగిస్తున్నాయి. దీంతో నిషేధం అమలుపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఆచరణలో కనిపించని నిషేధం**

కొన్ని సంవత్సరాల క్రితం ప్లాస్టిక్ నిషేధంపై అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, వ్యాపారులపై జరిమానాలు విధించారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టారు. అయితే ప్రస్తుతం అలాంటి చర్యలు చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. ఫలితంగా నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.

**పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు**

జిల్లాలో ప్రతిరోజూ లక్షల సంఖ్యలో ప్లాస్టిక్ గ్లాసులు, టీ కప్పులు, క్యారీబ్యాగులు, నీటి సీసాలు వినియోగంలోకి వస్తున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. బిస్కెట్లు, నూనెలు, షాంపూలు, ఇతర వస్తువుల ప్యాకేజింగ్ ద్వారా కూడా భారీ స్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ వ్యర్థాలు కాలువలు, డ్రెయిన్లు, రహదారుల పక్కన పేరుకుపోయి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి.

**పర్యావరణానికి పెను ముప్పు**

ప్లాస్టిక్ భూమిలో పూర్తిగా కలిసిపోవడానికి వందల ఏళ్ల సమయం పడుతుంది. ఈ క్రమంలో నేల సారం తగ్గిపోవడంతో పాటు భూగర్భ జలాలు కూడా కలుషితమవుతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువులు, వాగులు, నదుల్లోకి చేరి జలచరాల మనుగడకు ప్రమాదంగా మారుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది పక్షులు, సముద్ర జీవులు ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నట్లు పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.

**ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం**

ప్లాస్టిక్‌ను కాల్చినప్పుడు విడుదలయ్యే డయాక్సిన్లు, ఫ్యూరాన్లు వంటి విషవాయువులు క్యాన్సర్ సహా పలు ప్రమాదకర వ్యాధులకు కారణమవుతాయి. నాసిరకం ప్లాస్టిక్ సంచుల్లో వేడి ఆహార పదార్థాలు నిల్వ చేయడం వల్ల హానికర రసాయనాలు ఆహారంలో కలిసే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించే కొన్ని లోహాలు, రసాయనాలు మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కఠిన చర్యలతోనే ఫలితం**

నిబంధనల ప్రకారం అధికారులు మార్కెట్లు, వ్యాపార కేంద్రాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకోవాలి. ఉల్లంఘనలకు పాల్పడే వారిపై జరిమానాలు విధించడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించాలి. అలాగే పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అధికారులు, వ్యాపారులు, ప్రజలు సమష్టిగా కృషి చేసినప్పుడే ప్లాస్టిక్ నిషేధం ఆశించిన ఫలితాలను ఇస్తుందని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు.



**ఉత్తర్వులకే పరిమితం:**
**గోళ్ళ భూపతిరావు, పర్యావరణ ప్రేమికుడు**



ప్లాస్టిక్ నిషేధం కేవలం ప్రభుత్వ ఉత్తర్వులతోనే ఫలించదు. ప్రజలు, వ్యాపారులు, అధికారులు సమష్టిగా బాధ్యత తీసుకున్నప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, గాలి కలుషితమై భవిష్యత్ తరాల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోంది. ప్రత్యామ్నాయ పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలి.

**చిన్ననాటి నుంచే అవగాహన అవసరం:**
**భూక్యా కిషోర్ సింగ్ ,ప్రభుత్వ ఉపాధ్యాయుడు**



ప్లాస్టిక్ నిషేధం విజయవంతం కావాలంటే విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ బాధ్యతను పెంపొందించాలి. పాఠశాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పర్యావరణహిత జీవనశైలిని అలవాటు చేయాలి.

# భద్రాద్రి శ్రీ సీతారాముడిని దర్శించుకున్న ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి





**భద్రాచలం కల్చరల్, జూన్ 26 (సాక్ష్యం):** భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ, మెదక్--నిజామాబాద్--ఆదిలాబాద్--కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యుడు చిన్నమైల్ అంజి రెడ్డి శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీకి దేవస్థాన అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలతో సత్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం సారపాకలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న చిన్నమైల్ అంజి రెడ్డి రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలు, పట్టభద్రుల సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాల విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పన, విద్యా రంగ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, నిడదవోలు నాగబాబు, బోడ సత్యనారాయణ, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, పాండు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలంలో బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం

- హాజరు కానున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి తాతామధు

**భద్రాచలం టౌన్, జూన్ 26(సాక్ష్యం)** భద్రాచలంలో నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీంద్ర, తాతా మధుతో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావులు హాజరు కానున్నారు. యటపాకలోని అక్షయ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమావేశంకు భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెంతో పాటు ఇతర మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరు కానున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశంకు నాయకులు, కార్యకర్తలంతా సకాలంలో హాజరు కావాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లిరాంప్రసాద్, మానె రామకృష్ణలు తెలిపారు.

సాక్ష్యం
తెలుగు దిన పత్రిక



## పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్ జూన్ 26 ( సాక్ష్యం ): రాజకీయాలకతీతంగా నియోజకవర్గం లోని గ్రామాలను అభివృద్ధి చేయడమే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధ్యేయమని సర్పంచ్ ల సంఘం రాష్ట్ర నాయకులు సర్పంచ్ బీమిడి ప్రదీప్ జి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొంతమంది ప్రతిపక్ష సర్పంచ్ లు రాజకీయ కోణంలో రాజగోపాల్ రెడ్డి పై చౌకబారు ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు. మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ఏ పార్టీకి చెందిన గ్రామం అని చూసి నిధులు కేటాయించడం లేదు. ఎక్కడ మౌలిక సదుపాయాల కొరత ఉందో, ఎక్కడ ప్రజలకు అత్యవసరంగా అభివృద్ధి అవసరమో అక్కడే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేకు అన్ని గ్రామాలు సమానం... అన్ని గ్రామాల ప్రజలు సమానమే అన్నారు. నిజంగా ఆయన పక్షపాతం చూపించే వ్యక్తి అయితే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి గురించి మాట్లాడే పరిస్థితి కూడా ఉండేది కాదు అని పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యే గారి రాజకీయమే వేరు. ఆయనకు పార్టీలు, జెండాలు, వర్గాలు కనిపించవు... ప్రజల కష్టాలు మాత్రమే కనిపిస్తాయి. ఎవరు సహాయం అడిగినా సాధ్యమైనంత వరకు ఆదుకునే మంచి మానవత్వం ఉన్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు ప్రజల కోసం. వాటిని ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించడం ప్రజాప్రతినిధి బాధ్యత. ఆధారాలు లేకుండా 'ఈ గ్రామానికి... ఆ గ్రామానికి' అంటూ అసత్య ప్రచారం చేయడం వల్ల ఎవరికీ ప్రయోజనం లేదు. విమర్శలు చేయడం సులువు... కానీ ప్రజల కోసం పనిచేయడం గొప్ప విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమైనా వాళ్ల సొమ్ము ఇవ్వడం లేదు, మన రాష్టం సొమ్ము తీసుకొని, మనం కట్టిన పన్నులోనుండి సగం తిని సగం మాత్రమే ఇస్తుంది, ఆ మాటకొస్తే ఇతర రాష్టాలతో పోలిస్తే తెలంగాణకు రావాల్సిన నిధులు కేంద్రమే పక్షపాతం వహిస్తూ బీజేపీ పాలిత రాష్టాలకు కేటాయిస్తుందని విమర్శించారు. గత మూడు సంవత్సరాల నుండి మన రాష్టానికి కేంద్రం బడ్జెట్ లో చూపింది మొండి చెయ్యి కాదా అని ప్రశ్నించారు. కాబట్టి చౌక రాజకీయాలు, తప్పుడు ప్రచారాలకు స్వస్తి చెప్పి అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.

## దివిస్ పరిశ్రమలో ఘనంగా విద్యుత్ భద్రత వారోత్సవం

చౌటుప్పల్ జూన్ 26 (సాక్ష్యం): చౌటుప్పల్ మున్సిపాలిటీలోని దివిస్ పరిశ్రమ లో శుక్రవారం ఘనంగా విద్యుత్ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలో






పనిచేసే ఉద్యోగస్తులకు విద్యుత్ పరికరముల మీద పని ప్రదేశంలో ఉపయోగించే వ్యక్తిగత భద్రత పరికరాములు, అగ్నిమాపక పనిముట్లు, లోటో లాకౌట్, ట్యాగౌట్ పద్ధతి గురించి అవగాహన కల్పించారు. అనంతరం పరిశ్రమలు పనిచేసే ఉద్యోగులు అందరిచే విద్యుత్ భద్రత గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సేఫ్టీ జనరల్ మేనేజర్ బాలకిషోర్, జనరల్ మేనేజర్ పి సుధాకర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ రావి సురేష్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బొప్పన శ్రీనివాస్ రావు, ఉన్నత అధికారులు, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ మెదక్ ఎంపీ



మెదక్ , జూన్ 26 ( సాక్ష్యం ): ప్రజా సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మెదక్ పార్లమెంట్ నియోజకవ ర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని నేరుగా శనివారం ఎంపీ రఘునందన్ రావుకు చెప్పేలా డయల్ యువర్ మెదక్ ఎంపీ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. నేడు ఉదయం 10:00 నుంచి ఉదయం 11:00 గంటల వరకు 9494456789 నెంబర్ కు ఫోన్ చేసి మాట్లాడ వచ్చునని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## అనుమానమే ఉరితాడైంది

### భర్త, అత్త వేధింపులకు గర్భిణి బలి

అల్లాదుర్గం జూన్ 26 (సాక్ష్యం): అల్లాదుర్గం.. అనుమానం ఆ దంపతుల పాలిట పెనుభూతమైంది. భర్త వేధింపులు భరించలేని భార్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న



సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపురం గ్రామంలో శుక్రవారం వెలుగు చూసింది.. వివరా ల్లోకెళ్తే బంధువుల, పోలీసుల కథనం ప్రకారం, గడిపేద్దాపూర్ గ్రామానికి చెందిన గాజుల అభిలాష్ కు సుస్మిత( 23) తో ఒకటిన్నర సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కొన్నాళ్లు గడిచిన తర్వాత భార్యపై అనుమానం పెంచుకున్న భర్త శారీరకంగా, మానసికంగా వేధించేవాడని వారు తెలిపారు. ప్రస్తుతం ఐదు నెలల గర్భవతి అయినా అనుమాన భూతంతో డిఎన్ఏ పరీక్ష చేయించుకోవా లని భర్త, అత్త వేధింపులు ఎక్కువ అవడంతో జీవితంపై విరక్తి చెంది వేధింపులు తాళలేక గురువారం రాత్రి సుస్మిత ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తన కూతురు మృతికి భర్త, అత్త శశిరేఖ కారణమని మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ వివరించారు.

# రైతుల గోడు వినని ప్రభుత్వం

- జొన్న కొనుగోళ్లు లేక రైతుల అవస్థలు..
- జొన్న రైతులను ఆదుకోవాలి
- జొన్నల కొనుగోలు వెంటనే చేపట్టాలి
- సోమవారం లోగా కొనుగోళ్లు ప్రారంభించాలి
- లేదంటే కలెక్టరేట్ ముట్టడి..
- పంట మార్పిడితో రైతులు నష్టపోయారు..
- కేంద్రం-రాష్ట్రం నిందలాట.. రైతుకు అన్యాయం

మెదక్ జూన్ 26 : ( సాక్ష్యం ) జొన్న రైతులను ఆదుకోవాలిసోమవారంలోగా కొనుగోళ్లు ప్రారంభించక పోతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని మాజీ డిప్యూటీ స్పీకర్ యం.



పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. చేశారు.శుక్రవారం రామాయంపేట మార్కెట్ యార్డును బిఆర్ఎస్ నాయకులతో కలసి సందర్శించారు. రామాయంపేట మండలం దంతపల్లి, కాట్రియాల, పర్వతాపూర్ గ్రామాల్లో జొన్న సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు . జొన్న రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ.నెల రోజులుగా మార్క్ఫెడ్ ద్వారా జొన్నల కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. గతంలో వరి ధాన్యం



కొనుగోలు విషయంలో కూడా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతోనే కొనుగోళ్లు ప్రారంభించారని గుర్తు చేశారు.

అధికారుల సూచనల మేరకు పంట మార్పిడిలో భాగంగా రైతులు జొన్న సాగు చేశారని, ఇప్పుడు పంట చేతికొచ్చినా కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం తప్ప రైతులకు న్యాయం చేయడం లేదని మండిపడ్డారు.మార్పిడి ద్వారా నాలుగు లారీల జొన్నలను కొనుగోలు చేసి,మట్టిపెళ్లలు ఉన్నాయనే సాకుతో తిరస్కరించారని రైతులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మార్క్ఫెడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.సోమవారంలోగా జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రైతులతో కలిసి కలెక్టరేట్ వద్ద భారీ ఉద్యమం చేపడతామని పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు.

## దేవులపల్లిలో ఘనంగా పీర్ల పండుగ వేడుకలు

కొడిపల్లి సాక్ష్యం, జూన్ 26: కౌడిపల్లి మండలంలోని దేవులపల్లి గ్రామంలో పీర్ల పండుగ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని హిందూ, ముస్లిం సోదరులు సోదరభావంతో, ఐకమత్యంతో పాల్గొని పూజలను విజయవంతం చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించిన ఈ వేడుక గ్రామ ప్రజల ఐక్యత, పరస్పర గౌరవాన్ని ప్రతిబింబించింది. అన్ని వర్గాల ప్రజలు కలిసి ఆనందోత్సాహాల మధ్య పీర్ల పండుగను జరుపుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం ఎల్లప్పుడూ కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు.



# గర్భిణీలకు ప్రొటీన్ ఫుడ్ కిట్లు పంపిణీ

**సొంత నిధులతో సేవా కార్యక్రమం చేపట్టిన నర్సాపూర్ కాంగ్రెస్ తాలూకా ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి**

**కౌడిపల్లి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి.. జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**

కొడిపల్లి సాక్ష్యం జూన్26: నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ




ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ ఫుడ్ (న్యూట్రిషన్) కిట్లను పంపిణీ చేశారు. కౌడిపల్లి సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చందం కృష్ణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణీ మహిళలలకు న్యూట్రిషన్ కిట్లను రాజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ చందం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయకుండా, మిగిలిన కాలమంతా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. కౌడిపల్లి గ్రామానికి అత్యవసరంగా అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ, ఇతర మౌలిక సదుపాయాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఆవుల రాజిరెడ్డిని కోరారు. నర్సాపూర్ కాంగ్రెస్ తాలూకా ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా గర్భిణీ మహిళలకు ప్రోటీన్ ఫుడ్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల్లో ఎంత డబ్బు ఖర్చు చేసినా ప్రజాసేవ ద్వారా వచ్చే పేరు, తృప్తి మరేదానితో రాదన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడం తన లక్ష్యమని చెప్పారు. రాజకీయ విభేదాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.. అనంతరం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీహెచ్ఎస్ ని ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు





ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గౌడ శ్రీనివాస్ గుప్తా, కౌడిపల్లి ఉపసర్పంచ్ సీతా మల్లికార్జున్ గౌడ్, సర్పంచులు ప్రవీణ్ రెడ్డి, నాయకులు శాఖయ్య, పాషా, రాములు, రాయగిరి పాము శేఖర్, మహేందర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, శంకర్ నాయక్, కౌడిపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రం కిషోర్ గౌడ్, వివిధ గ్రామాల గర్భిణీ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### 272 జీవోలో లోపాలు సవరించి అమలు చేయాలని డిమాండ్

### అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన జిల్లా స్వర్ణకార సంఘం

మహబూబ్‌నగర్, జూన్ 25 ( సాక్ష్యం బ్యూరో ) స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు 272 జీవోలో ఉన్న లోపాలను సవరించి అమలు చేయాలని మహబూబ్‌నగర్



జిల్లా స్వర్ణకార సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.

రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపు మేరకు ఒక రోజు నిరసనలో భాగంగా జిల్లాలో స్వర్ణకారులు తమ బంగారు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసి తమ న్యాయమైన డిమాండ్లను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గుడిమల్ చంద్రశేఖర ఆచారి మాట్లాడుతూ, రాష్ట్రంలోని స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే 272 జీవోలో ఉన్న లోపాలను సవరించి, స్వర్ణకారులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం సవరణ జీవోను జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన స్వర్ణకారులకు నెలకు రూ.5 వేల పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తున్న స్వర్ణకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసోజు బ్రహ్మచారి, నరసింహాచారి, పట్టణ అధ్యక్షుడు రమేష్ చారి, వెంకటాచారి, భాస్కరాచారి, మిడ్జిల్ రమేష్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు, స్వర్ణకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**విగ్రహ ప్రతిష్ఠలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి**

మెదక్ జూన్ 26 ( సాక్ష్యం): గ్రామదేవతల కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి కోరుకున్నారు. చిన్నశంకరంపేట





మండలంలోని రామాయపల్లి గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేణుక తిరుపతి, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, చెన్నెపల్లి సర్పంచ్ భూమయ్య, మాజీ సర్పంచ్ సాయం పోచయ్య, మండల నాయకులు గోండా స్వామి, పడాల శ్రీనివాస్, కుంట నరేష్, వెంకటరామి రెడ్డి, కిష్టారెడ్డి, మల్లేశం, వెంకటేశం, అత్తెల్లి నాగరాజు, బైండ్ల రాజకుమార్, సంతోష్, రంజిత్‌తో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## "అన్యాయంపై సమరశంఖం మొహర్రం.. ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం పీరీలు"

అల్లాదుర్గం జూన్ 26 (సాక్ష్యం): అల్లాదుర్గం మండలం లోని ఆయా గ్రామాలతో పాటు చిల్వర్ గ్రామంలో మొహర్రం పండుగను ఘనంగా జరుపుకున్నారు.మొహర్రం అంటే ఒక



నెల పేరు కాదు... ఒక సిద్ధాంతం. శోకం కాదు... శక్తి. కన్నీళ్లు కాదు... కర్తవ్యం. అన్యాయం, అధర్మం, అసత్యం, నిరంకుశత్వంపై సత్యం, ధర్మం, న్యాయం, మానవత్వం సాధించిన మహా విజయానికి గుర్తుగా నిలిచిన త్యాగాల సమాహారమే మొహర్రం."అలీ... అలీ... యా హుస్సేన్..." అని నినదిస్తూ నిప్పుల గుండం తొక్కే వారిలో 50% పైగా హిందూ సోదరులే ఉంటారు. "మతం వేరైనా, భక్తి ఒక్కటే. నమ్మకం ఒక్కటే" అని వారు అంటారు. కులమతాలకు అతీతంగా తమ కోర్కెలు తీర్చమని వేడుకుంటారు.డప్పులు, తాషా, సన్నాయి వాయిద్యాలతో పీరీలను భుజాలపై మోస్తూ ఊరేగించే యువకుల్లో హిందూ-ముస్లిం భేదం ఉండదు. భుజం భుజం కలిపి, చెమట చెమట కలిపి "యా హుస్సేన్" అని ఒక్కటిగా నినదిస్తారు. ఆ దృశ్యం చూస్తే మతసామరస్యం అంటే ఏంటో అర్థమవుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కెర శశిధర్ రెడ్డి తో పాటు నాయకులు, యువతి యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపే పల్స్ పోలియో

**నిండు ప్రాణానికి రెండు చుక్కలు**

**పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ (సాక్ష్యం ) జూన్ 26 : మెదక్ జిల్లాలో 75,496 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసేందుకు. 457 బూతులు మొబైల్ టీంలు , ట్రాన్సిస్ట్ టీమ్స్, 872 వ్యాక్సిన్ పర్యవేక్షణ వ్యాక్సిన్ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి. 28న దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నాయి. చిన్నారులు నిండు



ప్రాణానికి రెండు పోలియో చుక్కలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి, పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయి. 0 నుండి 5 ఏళ్ల వయసు గల చిన్నారులు ఇలాంటి అనారోగ్య సమస్యలతో శతమతమవుతున్న విధిగా రెండు పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది, ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. ఈ నెల 28, 29, 30 తేదీలలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో వ్యాక్సిన్ ఇస్తామని జిల్లా నందుగల అన్ని గ్రామ పంచాయతీలలో అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలలలో ఆదివారం రోజు పోలియో చుక్కలు వేస్తామన్నారు. సోమవారం మంగళవారం లలో ఇంటింటికి తిరిగి మిగతా పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొని మీ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

– జడ్చర్లలో 1,500 మందితో భారీ వాకథాన్.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

మహబూబ్‌నగర్, జూన్ 26 ( సాక్ష్యం బ్యూరో ) : అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్చర్లలో శుక్రవారం భారీ




అవగాహన వాకథాన్ నిర్వహించారు. జడ్చర్ల పోలీసుల ఆధ్వర్యంలో మినీ స్టేడియం నుంచి నేతాజీ చౌరస్తా వరకు జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 1,500 మంది విద్యార్థులు, యువత, మహిళలు, వాకర్స్, అధికారులు, ప్రజలు పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే మహమ్మారిగా మారాయని అన్నారు. క్షణిక ఆనందం కోసం డ్రగ్స్‌కు అలవాటు పడితే వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. జడ్చర్ల వ్యాపార, విద్యా, రవాణా పరంగా కీలక కేంద్రంగా ఉండటంతో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులను డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని, నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తని గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.

డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక పరమైన తీవ్ర నష్టాలు సంభవిస్తాయని, వ్యసనానికి బానిసైన వ్యక్తి క్రమంగా నేరప్రవర్తన వైపు మళ్లే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాను పూర్తిగా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసు శాఖ లక్ష్యమని, ఇందుకు ప్రజలందరి సహకారం అవసరమని అన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన పోస్టర్లను ప్రదర్శించగా, "ఐ యాం అన్ అంటి – డ్రగ్ సోల్జర్" సెల్ఫీ స్టాండ్ వద్ద విద్యార్థులు, అధికారులు, ప్రజలు ఫొటోలు దిగుతూ డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని చాటిచెప్పారు. మినీ స్టేడియం నుంచి నేతాజీ చౌరస్తా వరకు నిర్వహించిన వాకథాన్‌లో డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు మారుమోగాయి. అనంతరం నేతాజీ చౌరస్తా వద్ద ఎస్పీ అందరితో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా



ఉండాలని, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మినీ స్టేడియంలో విద్యార్థులు, ప్రజలు మానవహారంగా నిలబడి మాదకద్రవ్యాల నిర్మూలనకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, స్పెషల్ బ్రాంచ్, మహిళా పోలీస్ స్టేషన్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది, వాకింగ్ అసోసియేషన్, యోగా, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జడ్చర్ల పోలీసులను పట్టణ ప్రజలు అభినందిస్తూ, డ్రగ్స్ వ్యతిరేక పోరాటానికి తమ పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్

– ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీపై అధికారులకు సూచనలు

మహబూబ్‌నగర్, జూన్ 26 ( సాక్ష్యం బ్యూరో ) : ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)లో భాగంగా జిల్లాలో ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం పరిశీలించారు.
భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామం, దేవరకద్ర మండలం దేవరకద్ర గ్రామం, కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామం, చిన్నచింత



కుంట మండలం చిన్నచింతకుంట గ్రామం, అడ్డాకల్ మండలం అడ్డాకల్ గ్రామం, మూసాపేట్ మండలం కోమిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్ ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల తహసీల్దార్లు, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లతో సమావేశమై ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నిబంధనల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## ఓటర్ల జాబితా సవరణ వేగవంతం చేయాలి

– ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని బీఎల్ఓలకు ఆదేశం

మహబూబ్‌నగర్, జూన్ 26 ( సాక్ష్యం బ్యూరో ) : ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)లో భాగంగా ఇంటింటా గణన, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లతో




వెబ్‌ఎక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బీఎల్ఓలు ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలని సూచించారు. ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా సేకరించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతి ఓటరు వివరాలను నమోదు చేయాలని, అధికారులు పరస్పర సమన్వయంతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ, ఆర్‌డీవో నవీన్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డయాబెటిస్ బాధితులు పీఏడీపై అప్రమత్తంగా ఉండాలి

– అవగాహన లేకుంటే కాలు కోల్పోయే ప్రమాదం : డా. ఎస్. శ్రీకాంత్ రాజు

మహబూబ్‌నగర్, జూన్ 26 ( సాక్ష్యం బ్యూరో ) : డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గే సమస్య అయిన పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడీ) పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని




యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్ డా. ఎస్. శ్రీకాంత్ రాజు అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ బాధితుల్లో పీఏడీ సమస్య వేగంగా పెరుగుతోందని, ఈ వ్యాధి కారణంగా కాళ్లలో రక్తప్రసరణ తగ్గి చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్యల కారణంగా కొందరికి నొప్పి తెలియకపోవడంతో వ్యాధి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు ఏర్పడటం, కాలి వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తప్రసరణ పరీక్షలు, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి సమర్థవంతంగా చికిత్స అందించవచ్చని తెలిపారు. డయాబెటిస్ రోగులు రక్తంలో చక్కెర స్థాయిని కట్టుదిట్టంగా నియంత్రించుకోవడంతో పాటు పొగతాగడాన్ని పూర్తిగా మానాలని సూచించారు. అవసరమైతే మందులు, యాంజియోప్లాస్టీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, చిన్న గాయాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల సలహా తీసుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. ముందస్తు అవగాహన, సకాలంలో నిర్ధారణ, సరైన చికిత్సతో పీఏడీ కారణంగా కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. ఎస్. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన కవిత మధుసూదన్ రెడ్డి

– లబ్ధిదారులకు నూతన వస్త్రాల పంపిణీ

అడ్డాకుల, జూన్ 26 ( సాక్ష్యం బ్యూరో) : దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ ఇళ్ల



లబ్ధిదారులను అభినందించిన ఆమె, తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ సొంత ఇంటి కల సాకారమవుతుండడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ మోహన్ రెడ్డి, మేఘనాథ్, రవి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ

యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊంజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.
సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో 28,19,505/- ఆదాయం వచ్చినదని ఆలయ అధికారులు తెలిపారు.



## కేజీబీవీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

– విద్యార్థులతో మమేకమై హాస్టల్ సౌకర్యాలపై ఆరా

మహబూబ్‌నగర్, జూన్ 26 ( సాక్ష్యం బ్యూరో ) : దేవరకద్రలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీలోని వంటగది, హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన ఆహార తయారీ నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ తీరును సమీక్షించారు. విద్యార్థులకు అందిస్తున్న



భోజనం నాణ్యంగా, పరిశుభ్రంగా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం హాస్టల్‌లోని విద్యార్థులతో నేరుగా మాట్లాడి వసతి, ఆహారం, పారిశుధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో అందుతున్న సౌకర్యాలకు సంబంధించిన తమ అనుభవాలను విద్యార్థులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## రామాజీపేట పాల సంఘం చైర్మన్ గా కల్లూరి శిరీషశంకర్ రెడ్డి ఎన్నిక

యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్: యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామ పాల సంఘం చైర్మన్ గా కల్లూరు శిరీష శంకర్ రెడ్డి (బీఆర్ఎస్) ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గుజ్జ బలరాం తెలిపారు.
అలాగే నూతన డైరెక్టర్ గా మొగిపాక ఇస్తారి, పోతరాజు నర్సింహులు ఎన్నికైయారు. డైరెక్టర్లు జాగ్గిళ్లపురం ధశరథ, కుండె



కమలమ్మ, కొండపురం స్వప్న, ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం దేవేందర్, మాజీ సర్పంచ్ తిరుమల రమేష్, మాజీ సర్పంచ్ నమిలే ఉపేంద్ర వెంకట్రాజు, ఉపసర్పంచ్ యాట పరుషురాం వార్డు సభ్యులు ఆరె బాలమణి, మొగిలిపాక భానుప్రకాష్, పెరుమండ్ల అరుణ ముత్యాలు, మొగిలిపాక పృథ్వీరాజ్, నాయకులు కల్లూరి రఘుపతి రెడ్డి, కొండపురం ఆంజనేయులు, మొగిలిపాక భాస్కర్, కలెపల్లి బాలరాజు, మహేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ ను, డైరెక్టర్లను గ్రామ సర్పంచ్ గడ్డం దేవేందర్ & పాలవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## 28 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సిద్ధార్థ మోడల్ హై స్కూల్ 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్: యాదగిరిగుట్టలోని సిద్ధార్థ మోడల్ హై స్కూల్ 1998–99 బ్యాచ్‌కు



చెందిన పూర్వ విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత ఈ రోజు స్థానికంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, చిన్ననాటి స్నేహాలను మరింత బలోపేతం చేసుకున్నారు. తమ జీవితానికి బాటలు వేసిన గురువులను స్మరించుకుంటూ, వారికి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే. కృష్ణమాచార్యులు, జి. రాజు, బి. మురళీధర్ శర్మ, ఎం. రామాచార్యులు, కే. ఉపేందర్ వీర్లను శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తూ, తమ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో 1998–99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, 28 సంవత్సరాల అనంతరం ఒకరినొకరు కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం స్నేహపూర్వక, ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## ఆర్ఎస్‌పి హత్యకు కుట్ర

భద్రత తగ్గించడంపై శ్రీనివాస్ గౌడ్ ఆందోళన

హైదరాబాద్,జూన్26(సాక్ష్యం): బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు హత్యకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపన్నుతన్నదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవీణ్‌కుమార్ భద్రతను కుదించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవీణ్‌కు భద్రత తొలగించాలని ఇంటెలిజెన్స్ నివేదిక ఇచ్చిందా.. ఇస్తే ఆ నివేదికను బయట పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కాగా, ఇటీవల కాలంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ముందుంటున్నాడు. ముఖ్యంగా బండీ భగీరథ్ పోక్స్ కేసులో చురగ్గా పని చేశాడు. ఆయన మాజీ ఐపీఎస్ అధికారి కావడంతో చట్టం లోని లోటుపాట్లపై అవగాహన ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వ చట్ట వ్యతిరేక విధానాలపై గళం విప్పుతున్నా డు. ఈ క్రమంలో ప్రభుత్వం కావాలనే ఆయన భద్రతను కుదించింది ఆనే ఆరోపణలు వెలువెత్తున్నాయి.

## సర్ కార్యక్రమానికి అంతా సహకరించాలి

బాన్స్‌వాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి వినతి

నిజామాబాద్,జూన్26(సాక్ష్యం): ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ పక్కగా నిర్వహించాలని, ప్రతీ ఒక్కరూ సర్ కార్యక్రమాన్ని సహకరించాలని బాన్స్‌వాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి కోరారు. కోటగిరి, పోతంగల్ మండలాల్లో కొనసాగుతున్నసర్ సర్వేను ఆయన ఆకస్మికంగా సందర్శించి బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నారు. ఎన్యుమరేషన్ ఫాంలలో తప్పు లు లేకుండా జాగ్రత్తగా చూడాలన్నారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఇంటింటా సర్వే వచ్చే నెల 24 వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని సూచించారు. ఓటర్ల వివరాల నమోదు ఆ÷–లనైన్లో అవ÷–లోడ్ అంశంపై బీఎల్ఓలకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కోటగిరి, పోతంగల్ తహసీల్దార్లు గంగాధర్, సందీప్, ఆర్ఐ సునీల్ రెడ్డి, ఐకేపీ సీసీ సాయి బాబా, స్థానిక సర్పంచులు, బీఎల్‌వోలు ఉన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు ఎస్ఐఆర్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జింకల మల్లేష్

సికింద్రాబాద్, జూన్ 26 (సాక్ష్యం): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు స్వచ్ఛందంగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని



బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఓయూ ప్రొఫెసర్స్ క్వార్టర్స్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ క్వార్టర్స్‌తో పాటు పలు కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జింకల మల్లేష్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాలకు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో సమర్పించాలని



సూచించారు. ఎన్నికల అధికారులు నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొని ఓటర్లకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు.

## నాచారంలో ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ

### ఎస్ఐఆర్ ప్రక్రియలో బీజేపీ నాయకుల భాగస్వామ్యం

ఉప్పల్, జూన్ 26 (సాక్ష్యం): కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఉప్పల్ నియోజకవర్గంలోని



నాచారం డివిజన్‌లో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందిరానగర్ కాలనీ పరిధిలో శక్తి కేంద్ర ఇన్‌చార్జి, ఉప్పల్ నియోజకవర్గ బీఎల్ఏ-1 పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ నంబర్లు 223, 224, 225 పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు కవిత, అలేఖ్యలతో కలిసి ఓటర్లను కలుసుకుని, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించిన విధివిధానాలను వివరించారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకుని, నిర్ణీత గడువులోగా దరఖాస్తులను సమర్పించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితా ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఏ-2లు క్రాంతికుమార్, వెంకట్ నాయక్‌తో పాటు బీజేపీ సీనియర్ నాయకుడు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పండుగగా రొట్టెల పండుగకు గుర్తింపు

### – బారా షహీద్ దర్గాను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తున్నాం: మంత్రి పొంగూరు నారాయణ

సాక్ష్యం , విశాఖపట్నం


బారా షహీద్ దర్గా వద్ద నిర్వహించే రొట్టెల పండుగకు 2014-19 మధ్య రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తింపు కల్పించిందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం రొట్టెల పండుగ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక రొట్టెను పట్టుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 412 ఏళ్ల చరిత్ర కలిగిన బారా షహీద్ దర్గాకు ప్రతి ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతోందని మంత్రి తెలిపారు. 2014లో నాలుగు లక్షల మంది మాత్రమే భక్తులు విచ్చేసేవారని, అప్పట్లో సరైన వసతులు లేకపోవ



డంతో ప్రభుత్వం దర్గా పరిసరాల్లో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. ప్రస్తుతం సుమారు 15 లక్షల మంది భక్తులు రానున్నారని అంచనా వేస్తున్నామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం స్వర్ణాల చెరువులో నీటి పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, 6,315 మంది మున్సిపల్ సిబ్బంది, 1,870 మంది పోలీసులు, గజ ఈతగాళ్లు, ఎనిమిది బోట్లు, ఉచిత వైద్య శిబిరాలు, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు కల్పించామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా రొట్టెల పండుగలో పాల్గొంటున్నానని, 2014 తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో దర్గా అభివృద్ధి వేగవంతమైందని అన్నారు. స్వర్ణాల చెరువును ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు.
వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మత సామరస్యానికి ప్రతీకగా రొట్టెల పండుగ కొనసాగుతోందన్నారు. గతంలో ఘాట్‌లు, టాయిలెట్లు, షవర్లు, షెల్టర్లు, సిమెంట్ రోడ్లు నిర్మించడంతో పాటు సీసీ కెమెరాలు, డ్రోన్లతో భద్రతను మరింత పటిష్టం చేశామని తెలిపారు. ఈ నెల 27న జరిగే గంధ మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సుజాత, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, రొట్టెల పండుగ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్, సయ్యద్ షమీ, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 2047 నాటికి డ్రగ్స్ రహిత భారత్ లక్ష్యం: అమిత్ షా

### జీరో టాలరెన్స్ విధానంతో మాదకద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్రాలకు ఆదేశాలు



సాక్ష్యం , విశాఖపట్నం,

2047 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించేందుకు అన్ని రాష్ట్రాలు సమిష్టిగా కృషి చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఆధునిక సాంకేతికతతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నార్కో-కోఆర్డినేషన్ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, పోలీసు ఉన్నతాధికారులు, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ హాట్‌స్పాట్‌లను గుర్తించి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులను అరెస్టు చేసి, వారిపై వేగవంతమైన విచారణ చేపట్టాలని అమిత్ షా ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ విజయవాడ నుంచి సమావేశంలో పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగిల్ ప్రత్యేక యాంటీ-నార్కోటిక్స్ అమలు వ్యవస్థ పనితీరును వివరించారు. ఒకప్పుడు ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో గంజాయి సాగుకు పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్, ప్రస్తుతం మాదకద్రవ్యాల నియంత్రణలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.
రాష్ట్రవ్యాప్తంగా వారానికి మూడుసార్లు రైల్వే మార్గాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, స్థానిక పోలీసులు, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్, ఈగిల్ బృందాలు, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి అంతర్రాష్ట్ర డ్రగ్స్ అక్రమ రవాణాను అరికడుతున్నట్లు వెల్లడించారు. మంగళగిరిలోని ఈగిల్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక డేటా సెంటర్ ఏర్పాటు చేసి, రాష్ట్ర స్థాయి నిఘా, సమాచార సమన్వయాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఈగిల్ చీఫ్ ఐజీపీ ఏకే రవి కృష్ణ, ఎస్పీ (ఆపరేషన్స్) కె.ఎం. మహేశ్వర రాజు, ఎన్‌సీబీ విశాఖ ఎస్పీ జె.డి. పంకజ్, డీఎస్పీ కిరణ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వెలిగొండ స్ఫూర్తిప్రధాత చంద్రబాబు నేడే రణరంగంలోకి...

### మార్కాపురం జిల్లాకు వరాల జల్లు. నిర్వాసితుల గుండెల్లో భరోసా నింపనున్న సీఎం
### ముంపు గ్రామాల కన్నీటిని తుడవడానికి స్వయంగా రంగంలోకి భద్రతా వలయంలో దోర్నాల

మార్కాపురం జిల్లా బ్యూరో, సాక్ష్యం:
దశాబ్దాల సీమ కల వెలిగొండ ప్రాజెక్ట్ ప్రదాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు దోర్నాల గడ్డ పై అడుగుపెట్టనున్నాడు. " మాట ఇచ్చాం,నెరవేరుస్తాం " అనే నినాదానికి ప్రాణం పోస్తూ



మార్కాపురం జిల్లా చరిత్రను తిరగరాయడానికి సీఎం సిద్ధమయ్యాడు. నేటి పర్యటనలో వెలిగొండ నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీని ముఖ్యమంత్రి స్వయంగా అందజేయనున్నాడు.భూములు కోల్పోయిన రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్యాకేజీ పంపిణీకి సీఎం శ్రీకారం చుడుతున్నాడు.అనంతరం ముంపు గ్రామాల బాధితులతో ముఖాముఖి మాట్లాడి వారి కష్టాలు స్వయంగా తెలుసుకోనున్నాడు. ముఖ్యమంత్రి హోదాలో మార్కాపురం జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని చంద్రబాబు ప్రకటించనున్నాడు.వెలిగొండ పూర్తితో పాటు జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ, సాగునీటి ప్రాజెక్టులు,పరిశ్రమల ఏర్పాటు పై కీలక హామీలు వెలువడనున్నాయి. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం దోర్నాలను ఉక్కు కవచంగా మార్చింది.ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ఆధ్వర్యంలో 1200 మంది పోలీసులతో భారీ భద్రత.హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వరకు అణువణువునా నిఘా.ట్రాఫిక్ మళ్లింపు,పార్కింగ్,వైద్య శిబిరాలు సిద్ధం. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసే బాధ్యతను యర్రగొండపాలెం నియోజకవర్గ లోకల్ లీడర్ టీడీపీ ఇంఛార్జీ కాబోయ్యే యం.యల్ .ఏ.గూడూరి ఎరిక్షన్ బాబు భుజాన వేసుకున్నాడు.కలెక్టర్ విజయ సునీత,జేసీ శ్రీనివాసులుతో కలిసి బుధవారం నుండి క్షేత్రస్థాయిలోనే మకాం వేసి అన్నీ తానై ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నాడు.ఒక్క లోటు లేకుండా చూసేందుకు నిమిషం నిమిషం సమీక్ష. కళ్లారా చూసుకోవాలని నియోజకవర్గ ప్రజలు నిన్నటి సాయంత్రం నుండే దోర్నాలకు పోటెత్తుతున్నారు." వేయి కళ్లతో ఎదురుచూస్తున్నాం బాబూ " అంటూ మహిళలు,రైతులు,యువత వత్తులు వేసుకుని మరీ వేచి ఉన్నారు.సీఎం రాకతో కరువు సీమ తలరాత మారుతుందన్న నమ్మకం ప్రతి గుండెలోనూ కొట్టుకుంటోంది. ముఖ్యమంత్రి హోదా లో ఆయన రాక ఇది చరిత్ర మలుపుకు దిక్సూచి : 40 ఏళ్ల కలకు ప్రాణం పోసిన యోధుడు నేడు క్షేత్రంలోకి కాగితాల్లో కాదు,కన్నీటి బొట్టు తుడిచి భరోసా ఇవ్వడానికి వస్తున్నాడు వెలిగొండ నీళ్లు సీమ పొలాలకు పారించే వరకు విశ్రమించనన్న ప్రతిజ్ఞతో వస్తున్నాడు అతడే వెలిగొండ స్ఫూర్తిదాత,సీమ విధాత నారా చంద్రబాబు నాయుడు నేటి దోర్నాల సభ మార్కాపురం జిల్లా భవిష్యత్తుకు శంకుస్థాపనగా మార్పు రానుంది అంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమం నిర్వహణలో మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత,జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు,ప్రకాశంజిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు,మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు,తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి,మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి,గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి.సుబ్బారావు చౌదరి, ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ చిట్యాల వెంగల్ రెడ్డి,మాజీ సర్పంచ్,మాజీ మండల కన్వీనర్ కంచర్ల సత్యనారాయణ గౌడ్, ఎర్రగొండపాలెం తెదేపా సీనియర్ నాయకులు



మూడమంచు.బాలయ్య యాదవ్ , ఎర్రగొండపాలెం పట్టణ అధ్యక్షులు మూడమంచు.గురవయ్య యాదవ్ , పుల్లలచెరువు మాజీ మండల కన్వీనర్ శనగ నారాయణరెడ్డి,దోర్నాల మండల కన్వీనర్ షేక్ .మాబు,పెద్దారవీడు మండల నాయకులు బద్వీడు మాజీ సర్పంచ్ కంచర్ల శేషయ్య గౌడ్ ,కంచర్ల తిరుపాలు గౌడ్, కంచర్ల పెద్ద చెన్నయ్య గౌడ్,కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తిలో - పాఠశాలల నూతన భవనానికి రూ.7 కోట్లతో భూమి పూజ

మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (జూన్.26)
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో తాను చదువుకున్న పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడాన్ని



చూసి తట్టుకోలేక వాటికి నూతన భవన నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేయించారు.జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్తగా అధునాతన భవనాన్ని నిర్మించేందుకు గాను శుక్రవారం భూమి పూజ జరిగింది. పాఠశాల ఆవరణలో ఎంపీ రవిచంద్ర పెద్దన్న వద్దిరాజు కిషన్ ఆధ్వర్యాన జరిగిన ఈ పూజా కార్యక్రమానికి సర్పంచ్, నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు.ఎంపీ రవిచంద్ర ఈ పాఠశాలలకు కొత్తగా భవనాన్ని నిర్మించడానికి గాను బీపీసీఎల్, ఎచ్పీసీఎల్, ఐఓసీఎల్, ఓఎన్జీసీ వంటి చమురు సంస్థల ఉన్నతాధికారులతో పలు మార్లు సంప్రదింపులు జరిపి రూ.6 కోట్లు మంజూరు చేయించారు.అలాగే,తన ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేశారు,మొత్తం 7 కోట్ల రూపాయలతో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్త అధునాతన భవనాన్ని నిర్మిస్తారు.ఇందులో తరగతి గదులతో పాటు ప్రహరీ గోడ,మరుగుదొడ్లు నిర్మాణం జరుగుతుంది, తాగునీటి వసతి కూడా కల్పిస్తారు.ఎంపీ రవిచంద్ర తాను పుట్టినగడ్డలో విద్యాబుద్ధులు నేర్పిన



పాఠశాలలు శిథిలావస్థకు చేరడాన్ని చూసి తట్టుకోలేక వాటికి కొత్త భవనాన్ని నిర్మించడానికి గాను తీసుకున్న చొరవ, చేసిన కృషిని ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,పెద్దలు,గ్రామస్తులంతా కొనియాడుతూ,ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భూమిపూజ కార్యక్రమంలో సర్పంచ్ కుమార స్వామి,ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, మాజీ సర్పంచ్ దార్ల రామూర్తి, సింగిల్ విండో మాజీ చైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీ వద్దిరాజు తమ్ముడు పెద్ద వెంకటేశ్వర్లు, అధికారులు,గ్రామ పెద్దలు చంద్రయ్య,గంజి శ్రీనివాస రెడ్డి,రాజేంద్ర రెడ్డి, గుజ్జునూరి బాబురావు, వెంకన్న,బైరి అశోక్,వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌లో నిర్లక్ష్యం వీడాలి..

### గైర్హాజరు బీఎల్‌వోలపై చర్యలు తీసుకోండి: మేకల సారంగపాణి

సికింద్రాబాద్, జూన్ 26 (సాక్ష్యం):
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలంటే విధులకు గైర్హాజరవుతున్న బూత్ లెవల్ ఆఫీసర్ల





(బీఎల్‌వోలు)పై వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి అధికారులను డిమాండ్ చేశారు.శుక్రవారం మెట్టుగూడ డివిజన్ పరిధిలోని పలు పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, అనంతరం మాట్లాడుతూ అనేక బూత్‌లలో కార్యక్రమం ప్రారంభమైనప్పటికీ బీఎల్‌వోలు విధులకు హాజరు కాకపోవడం వల్ల ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇటువంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అన్నారు. విధులకు హాజరుకాని బీఎల్‌వోలను వెంటనే అప్రమత్తం చేసి విధుల్లోకి రప్పించాలని, అది సాధ్యం కాకపోతే వారి స్థానంలో ప్రత్యామ్నాయ సిబ్బందిని నియమించాలని అధికారులను కోరారు. పరిస్థితిలో మార్పు లేకుంటే ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని హెచ్చరించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మేకల సారంగపాణి పేర్కొన్నారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఆదర్శ్ ముదిరాజ్, నరేష్ మాదిగ, యుద్ధవీర్, రమేష్, అంజన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

సాక్ష్యం , విశాఖపట్నం.

యువతే దేశానికి అసలైన పెట్టుబడని, వారిని మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.
డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, గంజాయి సాగు, రవాణా, విక్రయాలపై ఈగల్ ప్రత్యేక బృందం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. గతంలో గంజాయి సాగు జరిగిన ప్రాంతాల్లో ప్రస్తుతం 'జీరో కల్టివేషన్' సాధించామని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్ లేదా 112కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్య రహిత భారత నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయించగా, అనంతరం హోంమంత్రి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన అవగాహన స్టాళ్లను సందర్శించి "సే నో టు డ్రగ్స్" సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మహబూబాబాద్ కు ఈ నెల 29న కేటీఆర్ రాక

మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ ( జూన్ 26):
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 29న మహబూబాబాద్ పర్యటనకు రానున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు, సభ్యత్వ నమోదు ప్రత్యేక కమిటీలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని, కేటీఆర్ పర్యటనలో పార్టీ సభ్యత్వ నమోదు, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), పార్టీ బలోపేతం, ప్రజల్లోకి వెళ్లే కార్యాచరణపై బీఎల్ఏలు, పార్టీ ఇన్‌చార్జ్‌లకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నందున నియోజకవర్గ, మండల స్థాయి ఇన్‌చార్జ్‌లు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడంతో పాటు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్లిందని విమర్శించారు. రేవంత్ సర్కారు రాబందుల రాజ్యం అని, జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. లగచర్లలో రైతులు, గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో బీఆర్ఎస్ అండగా నిలిచి నిరసన కార్యక్రమాలు నిర్వహించిందని, ప్రజల కోసం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. కేటీఆర్ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు.అనంతరం బీఆర్ఎస్ నేతలు సభ నిర్వహించనున్న పీఎస్ఆర్ గార్డెన్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, భరత్ చందర్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి, మార్నేని వెంకన్న, మార్నేని రఘు, మహబూబ్ పాషా, తేళ్ల శ్రీనివాస్, ముత్యం వెంకన్న, జెర్రిపోతుల వెంకన్న, బొడ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ దాడులతో అధికారుల గుండెల్లో గుబులు

– అప్రమత్తమైన టార్గెట్ అధికారులు

– లీవులు పెట్టే ఆలోచనలో మరికొందరు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూన్ 26: నిజామాబాద్ జిల్లాతో పాటు ఆర్మూర్ డివిజన్లో వరుస ఏసీబీ దాడులు జరగడంతో అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది. టార్గెట్ ఉన్న అధికారులు ఇప్పటికే అప్రమత్తమవ్వగా మరికొందరు లాంగ్ లీవులు పెట్టే ఆలోచనలో ఉన్నారు. ఆర్మూర్ సబ్ డివిజన్లో ఇప్పటికే మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్, ఆర్మూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు ఏసీబీ వలలో చిక్కడంతో పాటు తాజాగా నిజామాబాద్ ఎక్సైజ్ సూపర్ ఇండియన్స్ ఏసీబీకి దొరికిపోవడంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అధికారం అంటే ప్రజలకు సేవ చేయడానికి దేవుడు ఇచ్చిన వరంగా కొందరు అధికారులు భావిస్తే, తమ అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని అడ్డగోలుగా లెక్కకు మించిన ఆదాయాన్ని పోవు చేసుకునే వారు మరికొందరు. చేయాల్సిన పని చేయకుండా ప్రజలను జలగల్లా పట్టి పీడించి వారి నుండి బలవంతంగా లంచాలు తీసుకుంటూ అవినీతి ధనంతో సమాజంలో మేడల మీద మేడలు, విలువైన వస్తువులను సమకూర్చుకుంటూ సమాజంలో గొప్ప వారిగా దర్పంగా జీవించే అవినీతి అధికారుల కుటుంబీకులు పాపం పండిన నాడు అక్రమంగా సంపాదించిన ఆస్తి పోవడంతో ముఖం ఎక్కడ పెట్టుకోవాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సమాజంలో ఉన్నత చదువులు చదివిన వారెందరో ఉన్నప్పటికీ పూర్వజన్మ సుకృతము, లేక తమ అదృష్టమో వరించి ఉద్యోగిగా సేవలు చేయాల్సిన వారు తామేదో మొగుళ్ళు పై నుండి పడ్డవారిగా అధికారాన్ని, అడ్డుపెట్టుకొని అహం భవాని ప్రదర్శిస్తూ వస్తున్న అధికారులకు పాపం పండిన నాడు ఈ దర్పమంతా మాయమవడం సమాజంలో చిన్న చూపుకు గురికావడం జరుగుతుంది. చేయాల్సిన పనిని చెయ్యకుండా చేసే పనికి ధరలు నిర్ణయించి చెప్పులు అరిగేలా సామాన్యులను తమ చుట్టూ తిప్పించుకోవడం కొంతమంది అధికారులకు పరిపాటిగా మారింది. ఇలాంటి అధికారులు ఏసీబీ వాళ్లకు చిక్కినప్పుడు వారి ఆస్తులను లెక్క కట్టడం చూస్తుంటే కుబేరుడి కొడుకుల అన్నట్లుగా అనిపిస్తుంది. చేయి తడుపుతే కానీ పనిచేయని అవినీతి అధికారులను సమాజం ఏనాడు హర్షించదన్న విషయం తెలిసి కూడా గాలి వీచినప్పుడే ఎగబోసుకోవాలి అన్న విధంగా అధికారం ఉన్నప్పుడే అక్రమార్జన చేసి కూడా పెట్టాలన్న తలంపు ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుంది. వరుసగా ఆర్మూర్ డివిజన్లో జరిగిన ఏసీబీ దాడులతో కొంతమంది అవినీతి అధికారులు తమ వంతు ఎప్పుడు వస్తుందోనని కంటిమీద కునుకు లేకుండా కాలం గడుపుతున్నారు. ఆర్మూర్ డివిజన్లో అవినీతి హెచ్ మీరిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అధికారులు తమ ఉత్తమ సేవలను అందించి బదిలీపై వెళ్లేటప్పుడు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే, అవినీతి అధికారులు, లంచగొండి లు ఏసీబీకి దొరికినప్పుడు అదే విధంగా సంబరాలు జరుపుకోవడం చూస్తుంటే ఆ అధికారిపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుంది. అధికారం అంటే ప్రజలకు సేవ చేయడం అన్న సూత్రాన్ని ఆధారంగా చేసుకొని ముందుకు సాగాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# చరిత్ర సృష్టించిన శ్రీచరణి

టీమిండియా స్పిన్నర్, తెలుగు తేజం శ్రీచరణి చరిత్ర సృష్టించింది. ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక వికెట్లు తీసిన తొలి ఆసియా ప్లేయర్‌గా నిలిచింది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో 4 మ్యాచ్‌ల్లో 12 వికెట్లు తీయడం ద్వారా శ్రీ చరణి ఈ ఫీట్ సాధించింది. ఈ టోర్నీలో భాగంగా బుధవారం బంగ్లాదేశ్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో శ్రీచరణి రెండు వికెట్లు పడగొట్టింది. ఈ రెండు వికెట్లను ఆఖరి ఓవర్‌లో సాధించింది. ఆమె బౌలింగ్‌లో ధాటిగా ఆడబోయిన షోర్నా అక్తెర్, నహిదా అక్తెర్ వికెట్ పారేసుకున్నారు. అంతకుముందు సౌతాఫ్రికా, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో మూడు వికెట్ల ఘనతను అందుకుంది. నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో నాలుగు వికెట్లు పడగొట్టింది. ఈ టోర్నీలో రెడ్ హాట్ ఫామ్‌లో ఉన్న శ్రీచరణి మొత్తం 12 వికెట్లతో సింగిల్ ఎడిషన్ టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన తొలి ఆసియా ప్లేయర్‌గా నిలిచింది. 17 ఏళ్ల మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే మరే ప్లేయర్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. ఈ క్రమంలో ఆమె భారత బౌలర్ పూనమ్ యాదవ్ రికార్డ్‌ను అధిగమించింది. 2020 మహిళల టీ20 ప్రపంచకప్‌లో పూనమ్ యాదవ్ 10 వికెట్లు తీసింది. ఈ జాబితాలో డయానా డేవిడ్(9-2010), పూనమ్ యాదవ్(8-2014), పూనమ్ యాదవ్(8-2018), రాధా యాదవ్(8-2018), ఫాతిమా సనా(8-2026) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా సింగిల్ ఎడిషన్ టీ20 ప్రపంచకప్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో రెండు, అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన తొలి ఆసియా ప్లేయర్‌గా కూడా శ్రీచరణి నిలిచింది. పూనమ్ యాదవ్(2014, 2018), రాధా యాదవ్(2018), రేణుకా ఠాకూర్(2024) ఈ ఫీట్ సాధించారు. పాకిస్థాన్ ప్లేయర్ అలియా రియాజ్(2018), ఫతిమా సనా(2026), సాదికా ఇక్బాల్(2026) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. గతేడాది మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ 9 మ్యాచ్‌ల్లో 14 వికెట్లు పడగొట్టి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. శ్రీచరణి(2/21) అద్భుత ప్రదర్శనతో పాటు షెఫాలీ వర్మ(34 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 53) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగడంతో బంగ్లాదేశ్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 136 పరుగులే చేసింది. జుయారియా ఫెర్దోస్(31 బంతుల్లో 5 ఫోర్లతో 33), నిగర్ సుల్తానా(27 బంతుల్లో 4 ఫోర్లతో 32), సోభనా మోస్ట్రే(26 బంతుల్లో 2 ఫోర్లతో 22) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో రాధా యాదవ్(3/28) మూడు వికెట్లు తీయగా.. రేణుకా సింగ్, నందని శర్మ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 16.5 ఓవర్లలో 5 వికెట్లకు 139 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. షెఫాలీ వర్మతో పాటు యస్తికా భాటియా(18 బంతుల్లో 3 ఫోర్లతో 23), జెమీమా రోడ్రిగ్స్(15 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26) విలువైన పరుగులు చేశారు.



# నల్గొండ నైట్స్ వరుసగా రెండో విజయం

టీజీ20 లీగ్‌లో అనురాగ్ నల్గొండ నైట్స్ వరుసగా రెండో విజయం నమోదు చేసింది. తాజాగా వరంగల్ వారియర్స్‌తో మ్యాచ్‌లో నల్గొండ 91 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. నల్గొండ నిర్దేశించిన 260 పరుగుల భారీ ఛేదనలో వరంగల్ తేలిపోయింది. 14 ఓవర్లలో 168 రన్స్‌కే ఆలౌట్ అయ్యింది.

కెప్టెన్ పేరాల అమన్‌రావు (46 పరుగులు, 15 బంతుల్లో), మురుగన్ అభిషేక్ (44 పరుగులు) మాత్రమే చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడారు. నల్గొండ బౌలర్లలో నిషాంత్, వరుణ్ గౌడ్ చెరో 3, అనికేత్ రెడ్డి 2, అర్ఫాజ్, దివేశ్ సింగ్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ ఛేదనలో మూడో ఓవర్లోనే రెండు వికెట్లు తీలసి వరంగల్‌ను నల్గొండ కష్టాల్లోకి నెట్టింది. 2.3 ఓవర్ వద్ద హర్షిత్ చౌదరి (10) ఔట్ కాగా, ఆ తర్వాత బంతికే రిషికేత్ సిసోదియా (0)ను నిషాంత్ పెవిలియన్‌కు పంపించాడు. ఆ తర్వాత కెప్టెన్ పేరాల అమన్‌రావు (46 పరుగులు, 15 బంతుల్లో), మురుగన్ అభిషేక్ (31 పరుగులు) చెలరేగడంతో నాలుగు ఓవర్లకే వరంగల్ 70 రన్స్ చేసింది. దీంతో గాడిలో పడ్డట్లే అనిపించింది. కానీ ఐదో ఓవర్లో అమన్ రావు ఔటయ్యాడు. 6.6 ఓవర్ వద్ద భవేష్ సేత్ (22)ను దివేశ్ ఔట్ చేశాడు. కాసేపటికే 9.4 వద్ద మణి కిరణ్ (16) స్వల్ప స్కోర్‌కే ఔటయ్యాడు. దీంతో 10 ఓవర్లలోపే వరంగల్ 5 కీలక వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత వికెట్ల పతనం కొనసాగింది. 11వ ఓవర్లో అభిషేక్ ఔట్ అవ్వడంతో వరంగల్ ఓటమి దాదాపు ఖాయమైంది. 13వ ఓవర్లో కులకర్ణి, మన్సూరి పెవిలియన్ చేరగా, 14వ ఓవర్లో రెండో బంతికి హుస్సేన్, ఆరో బంతికి క్రాంతి ఔటయ్యారు. దీంతో వరంగల్ ఇన్నింగ్స్ ముగిసింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన నల్గొండ నైట్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. గౌరవ్ రెడ్డి (80 పరుగులు), పాట్కూరి నితీశ్ రెడ్డి (84 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో అర్ఫాజ్ అహ్మద్ (33 పరుగులు, 14 బంతుల్లో), దివేశ్ సింగ్ (18 పరుగులు) మెరుపులు మెరిపించారు. దీంతో నల్గొండ స్కోర్ 250 పరుగులు దాటింది. వరంగల్ బౌలర్లలో మహ్మద్ మాలిక్ 2, ముదాసర్ హుస్సేన్, కులకర్ణి తలో 1 వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన నల్గొండకు తొలి ఓవర్ ఐదో బంతికే షాక్ తగిలింది. ఓపెనర్ ప్రణవ్‌ను మహ్మద్ మాలిక్ పెవిలియన్‌కు చేర్చాడు. దీంతో 7రన్స్‌కే 1 వికెట్ పడింది. అయితే వన్ డౌన్‌లో వచ్చిన నితీశ్ రెడ్డితో కలిసి గౌరవ్ విధ్వంసం సృష్టించాడు. ఈ ఇద్దరూ పోటీపడి మరీ బౌండరీలు బాదేశారు. ఈ క్రమంలోనే అర్ధ శతకాలు పూర్తి చేశారు. రెండో వికెట్‌కు ఈ జోడీ 65 బంతుల్లోనే 142 పరుగులు జోడించింది. 11.4 ఓవర్ వద్ద గౌరవ్‌ను ముదాసిర్ ఔట్ చేయగా, 15.1 వద్ద నితీశ్ రనౌట్ అయ్యాడు. అలా ఇద్దరు సెట్ బ్యాటర్లు సెంచరీలు మిస్ చేసుకున్నారు. ఇక చివర్లో రాహుల్ (31 పరుగులు, 18 బంతుల్లో) అర్ఫాజ్ చెలరేగి ఆడారు. వీళ్ల విధ్వంసానికి దివేశ్ సింగ్ మెరుపులు తోడవ్వడంతో జట్టు స్కోర్ 250 పరుగులు దాటింది. కాగా, ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడిన నల్గొండకు ఇది రెండో విజయం. దీంతో పట్టిక (4 పాయింట్లు)లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. మూడు మ్యాచ్‌లు ఆడిన వరంగల్‌కు ఇది రెండో ఓటమి. ఇక ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ టీమ్ 4 పాయింట్లతో రెండో స్థానంలోఅన్నే పాయింట్లున్న రంగారెడ్డి మూడో ప్లేస్‌లో ఉన్నాయి. టాప్ 3 జట్లు 4 పాయింట్లతోనే ఉన్నా రన్‌రేట్ ఆధారంగా ఆయా ప్లేస్‌ల్లో ఉన్నాయి.



# జర్మనీపై ఈక్వెడార్ గెలుపు

ఈ అద్భుత విజయంతో ఈక్వడార్ టోర్నీలో 'రౌండ్ ఆఫ్ 32' (నాకౌట్) దశకు అర్హత సాధించగా, ఇప్పటికే తదుపరి రౌండ్‌కు అర్హత సాధించిన జర్మనీకి ఈ ఓటమి గట్టి ఎదురుదెబ్బగా నిలిచింది. న్యూజెర్సీ వేదికగా జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో మ్యాచ్ ప్రారంభమైన 109 సెకన్లకే జర్మనీ ఖాతా తెరిచింది. ఫ్లోరియన్ విర్ట్జ్ అందించిన అద్భుతమైన పాస్‌ను లెరాయ్ సనే లో-ఫినిషింగ్‌తో గోల్‌గా మలిచాడు. అయితే ఈ గోల్ పట్ల ఈక్వడార్ ఆటగాళ్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బిల్డ్-అప్ సమయంలో జర్మనీ ఆటగాడు అలెక్సాండర్ పావ్లోవిచ్, ఈక్వడార్‌కు చెందిన పెడ్రో విటేపై 'హై ఫుట్' ఫౌల్ చేశాడని, వీఎఆర్ (వార్=) దీన్ని తిరస్కరించడం తగదని వారు వాదించారు. అయినప్పటికీ రిఫరీ గోల్‌ను అనుమతించడంతో జర్మనీ 1-0తో ముందంజ వేసింది. గోల్ లీడ్ లభించినప్పటికీ జర్మనీ ఆ ఆనందాన్ని ఎక్కువసేపు నిలుపుకోలేకపోయింది. కేవలం 7 నిమిషాల వ్యవధిలోనే (9వ నిమిషంలో) ఈక్వెడార్ తరఫున తొలిసారి స్టార్టింగ్ లైనప్‌లో బరిలోకి దిగిన మిడ్‌ఫీల్డర్ నిల్సన్ అంగులో మైదానాన్ని హోరెత్తించాడు. పెడ్రో విటే అందించిన పాస్‌ను అందుకుని, జర్మనీ రక్షణ శ్రేణిని ఛేధిస్తూ బాక్స్ వెలుపల నుండి అంగులో కొట్టిన క్లాస్ షాట్ నేరుగా లెజెండరీ గోల్‌కీపర్ మాన్యువల్ నూయర్ కాళ్ల సందు గుండా నెట్‌లోకి దూసుకెళ్లింది. ఈ టోర్నీలో 40 ప్రయత్నాల తర్వాత ఈక్వెడార్ నమోదు చేసిన మొదటి గోల్ ఇదే కావడం విశేషం. సెకండ్ హాఫ్ ప్రారంభంలోనే జర్మనీకి లభించిన పెనాల్టీ నిర్ణయాన్ని వీఎఆర్ రివ్యూ ద్వారా రిఫరీ టోరి పెన్సో రద్దు చేశారు. కాయ్ హావెర్ట్జ్‌పై ఫౌల్ జరగడానికి ముందే లెరాయ్ సనే, పెడ్రో విటేపై ఫౌల్ చేసినట్లు రిప్లేలో తేలడంతో ఈక్వడార్ ఊపిరి పీల్చుకుంది. మ్యాచ్ ముగియడానికి 13 నిమిషాల ముందు (77వ నిమిషంలో) అసలైన డ్రామా ఆవిష్కృతమైంది. ఈక్వడార్‌కు లభించిన కార్నర్ కిక్‌ను సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ కెవిన్ రోడ్రిగ్జ్ హెడర్ ద్వారా ముందుకు నెట్టగా, జర్మనీ కీపర్ మాన్యువల్ నూయర్ దాన్ని అందుకోవడంలో విఫలమయ్యాడు. అక్కడే పొంచి ఉన్న గొంజాల్లో ప్లాటా అత్యంత చాకచక్యంగా బంతిని నెట్ పైభాగానికి పంపి విన్నింగ్ గోల్ నమోదు చేశాడు. ఈ విజయంతో ఈక్వడార్ గ్రూప్ 'ఇ' లో 4 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచినప్పటికీ, టోర్నీలోనే అత్యుత్తమ ప్రదర్శన చేసిన టాప్-8 'థర్డ్-ప్లేస్డ్' జట్లలో ఒకటిగా నాకౌట్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈక్వడార్ చరిత్రలో ప్రపంచకప్‌లో నాకౌట్ దశకు చేరుకోవడం ఇది కేవలం రెండోసారి మాత్రమే. మరోవైపు, ఓటమి పాలైనప్పటికీ మెరుగైన గోల్ డిఫరెన్స్ కారణంగా జర్మనీ గ్రూప్ టాపర్‌గానే ముగించింది.

## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో అదరగొట్టిన రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెట్లు

టోర్నీ రెండో రోజున అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించిన అథ్లెట్లు.. ఈ ఏడాది జపాన్ వేదికగా జరగబోయే 'ఆసియా క్రీడలు 2026' అర్హత ప్రమాణాలను విజయవంతంగా అధిగమించారు. మొత్తం ఆరుగురు అథ్లెట్లు ఆసియా గేమ్స్ బెర్త్‌లను ఖరారు చేసుకోవడం విశేషం. షార్ట్ డిస్టెన్స్ పరుగు పందెంలో రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెట్లు మైదానాన్ని శాసించారు. స్టార్ అథ్లెట్ అనిమేష్ కుజూర్ అద్భుత వేగంతో దూసుకెళ్లి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. హరిత భద్ర తన అసాధారణ ప్రదర్శనతో ప్రథమ స్థానంలో నిలిచి పసిడి పతకాన్ని ముద్దాడింది. ఇదే ఈవెంట్‌లో రైజింగ్ స్టార్ ఉన్నతి అయ్యప్ప కఠినమైన పోటీని ఎదుర్కొని రజత పతకాన్ని సాధించి హరితతో పాటు పోడియంపై నిలిచింది. మిడిల్ డిస్టెన్స్ రేస్‌లో సీనియర్ రన్నర్ మొహమ్మద్ అఫ్సల్ తన



అనుభవాన్నంతా ఉపయోగించి రేసును పూర్తిగా శాసించాడు. ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ట్రాక్ ఈవెంట్లలోనే కాకుండా ఫీల్డ్ ఈవెంట్లలోనూ రిలయన్స్ అథ్లెట్లు కీలకమైన విజయాలను నమోదు చేశారు. పురుషుల షాట్‌పుట్ ఈవెంట్‌లో కృష్ణ మీనన్ ఇనుప గుండును రికార్డు దూరానికి విసిరి రజత పతకం సాధించాడు. మహిళల పోల్ వాల్ట్ విభాగంలో బరానిక ఇ. అద్భుతమైన జంప్‌తో బార్‌ను దాటి సిల్వర్ మెడల్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ రెండో రోజు పోటీల్లో పతకాలు సాధించిన ఆరుగురు అథ్లెట్లు కూడా ఆసియా క్రీడల సెలక్షన్ టైమింగ్స్ మరియు మార్కులను విజయవంతంగా బ్రేక్ చేశారు. ఈ ఏడాది చివర్లో జపాన్‌లో జరగబోయే ఆసియా క్రీడల్లో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించి, దేశానికి పతకాలు తీసుకురావడమే లక్ష్యంగా రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ కింద వీరంతా ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. ఈ అద్భుత ప్రదర్శనపై రిలయన్స్ ఫౌండేషన్ క్రీడా విభాగం హర్షం వ్యక్తం చేసింది.



## నా లైఫ్‌లో చూసిన అత్యుత్తమ బ్యాటర్ కోహ్లీ

### సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్

సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. తన దృష్టిలో ప్రపంచపు అత్యుత్తమ టాప్ 3 బ్యాటర్లు ఎవరో వెల్లడించాడు. పైగా అందులో నంబర్ వన్ ప్లేస్‌లో మన టీమిండియా దిగ్గజ క్రికెటర్ ఉండటం విశేషం. ఇంతకీ డివిలియర్స్ ఎవర్ని అత్యుత్తమ బ్యాటర్లుగా పేర్కొన్నాడో ఇప్పుడు తెలుసుకుందాం.. భారత స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ తన జీవితంలో చూసిన అత్యుత్తమ బ్యాటర్ అని ఏబీ డివిలియన్స్ అన్నాడు. ముఖ్యంగా ఒత్తిడితో కూడిన రన్ ఛేజ్‌లలో కోహ్లీ ప్రదర్శించే సంయమనం, టార్గెట్‌ని చేరుకునే స్కిల్, ఇన్నింగ్స్‌ను నియంత్రించే సామర్థ్యం అసాధారణమని కొనియాడాడు.ఒక ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో మాట్లాడుతూ.. "నా జీవితంలో నేను చూసిన అత్యుత్తమ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ. అతని తర్వాతే రికీ పాంటింగ్, కుమార సంగక్కర వంటి దిగ్గజాలు వస్తారు" అని డివిలియర్స్ పేర్కొన్నాడు. కోహ్లీ ఆటలో కనిపించే నిలకడ, ఫిట్‌నెస్, మానసిక దృఢత్వం అతడిని ప్రత్యేక ఆటగాడిగా నిలబెట్టాయని చెప్పాడు. వన్డే క్రికెట్‌లో ఛేజింగ్ విషయానికి వస్తే కోహ్లీకి సాటే లేదని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. భారీ లక్ష్యాలను ఛేదించే సమయంలోనూ ఒత్తిడిని అధిగమించి జట్టును విజయతీరాలకు చేర్చే సామర్థ్యం కోహ్లీని ప్రపంచంలోనే అత్యుత్తమ ఛేజ్ మాస్టర్‌గా నిలబెట్టిందని పేర్కొన్నాడు. అందుకే తాను చూసిన అత్యుత్తమ ఆటగాడిగా కోహ్లీని ఎంచుకుంటానని స్పష్టం చేశాడు. టీ20 క్రికెట్‌లోనూ కోహ్లీపై డివిలియర్స్ ప్రశంసలు తగ్గలేదు. ఆధునిక టీ20లో పవర్ హిట్టర్ల హవా కొనసాగుతున్నప్పటికీ, పరిస్థితులకు అనుగుణంగా ఇన్నింగ్స్‌ను నిర్మించడం, చివరి వరకు నిలబడి మ్యాచ్‌ను ముగించడం, అద్భుతమైన నిలకడను కొనసాగించడం వంటి లక్షణాల్లో కోహ్లీ నంబర్‌వన్ అని ఆయన పేర్కొన్నాడు. "నేను చూసిన వారిలో అతనే నంబర్ 1 బ్యాట్స్‌మన్" అంటూ మరోసారి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. కాగా ఐపీఎల్‌లో ఆర్సీబీ తరఫున ఎన్నో సంవత్సరాలు కలిసి ఆడిన కోహ్లీ, డివిలియర్స్ మధ్య మైదానంలోనే కాకుండా మైదానం వెలుపల కూడా మంచి స్నేహం ఏర్పడింది.

## తొలి టీ20లో వైభవ్ సూర్యవంశీకి దక్కని చోటు

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి నిరాశ ఎదురైంది. ఐర్లాండ్‌తో జరుగుతున్న తొలి టీ20లో అతడికి భారత తుది జట్టులో చోటు దక్కలేదు. టాస్ అనంతరం ఈ విషయాన్ని టీమ్‌ఇండియా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. అనంతరం ఇవాళ్టి మ్యాచ్‌లో వైభవ్ ఆడడం లేదని స్పష్టతనిచ్చాడు. 'దురదృష్టవశాత్తు ఈ మ్యాచ్‌లో వైభవ్ ఆడడం లేదు. అతను అద్భుతమైన ఆటగాడే. కానీ, గత కొన్ని సిరీస్‌లలో భారత్ తరఫున అద్భుతంగా రాణించి, గొప్ప అనుభవం ఉన్న ఆటగాళ్లు మా జట్టులో ఉన్నారు. ఈ సీజన్ అంతటా అద్భుతంగా ఆడుతున్న ఆటగాళ్లకే మేం ప్రాధాన్యతనిస్తున్నాము. కాబట్టి, సరైన సమయం వచ్చినప్పుడు అతనికి కచ్చితంగా అవకాశం లభిస్తుంది. ఇక ఈ మ్యాచ్‌లో ముగ్గురు స్పెషలిస్ట్ సీమర్లు, ఒక ఆల్ రౌండర్, ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతున్నాం' అని టాస్ తర్వాత అయ్యర్ పేర్కొన్నాడు. 15ఏళ్లకే భారత పురుషుల సీనియర్ జట్టులోకి ఎంపికై వైభవ్ అరుదైన ఘనత సాధించాడు. దీంతో ఐర్లాండ్ సిరీస్‌లో అతడినికి పక్కా బరిలోకి దింపుతారని అనుకున్నారు. కానీ, మేనేజ్‌మెంట్ మాత్రం టీమ్ కాంబినేషన్‌ను దెబ్బతీయకూడదన్న ఉద్దేశంతో వైభవ్‌కు అవకాశం కల్పించలేమోనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక ఈ సిరీస్‌లో 28న రెండో టీ20 జరగనుంది. ఆ మ్యాచ్‌లోనైనా అవకాశం దక్కుతుందేమో అనేది చూడాలి! ఈ సిరీస్‌తో బౌలర్ హర్షిత్ రాణా టీమ్‌ఇండియాలోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. మోకాలి శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న అతడు ఇవాళ ఐర్లాండ్‌తో మ్యాచ్‌లోబరిలోకి దిగుతున్నాడు. అలాగే రవి బిష్ణోయ్‌ను పక్కనపెట్టి, ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లతో అయ్యర్ సేన బరిలోకి దిగుతోంది. ఇక ఐర్లాండ్ జట్టులో భారత్‌లో జన్మించిన జై ముంద్రా, మాట్ హాలార్డ్ అంతర్జాతీయ అరంగేట్రం చేస్తున్నారు.ఒకవేళ ఈ సిరీస్‌లో వైభవ్‌కు చోటు దక్కకపోతే, వచ్చే నెల 01న టీమ్‌ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఆ సిరీస్‌లోనైనా వైభవ్‌కు చోటు దక్కే అవకాశాలు ఉన్నాయి. అప్పుడు అతడు ఇంటర్నేషనల్ డెబ్యూ ఆడినా, రికార్డు అవుతుంది. భారత్ తరఫున అత్యంత చిన్న వయసులో అరంగేట్రం చేసిన క్రికెటర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతానికైతే ఈ రికార్డు దిగ్గజం సచిన్ తెండుల్కర్ పేరిట ఉంది. అతడు 16 ఏళ్ల 205 రోజుల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు.




# ఆస్ట్రేలియాను మరోసారి ఓడిస్తాం

### టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ధీమా

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2026 టోర్నీ తరహాలోనే ఆస్ట్రేలియాను మరోసారి ఓడిస్తామని టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ధీమా వ్యక్తం చేసింది. ఆసీస్‌ను ఓడిస్తే తమ ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని చెప్పుకొచ్చింది. ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా బంగ్లాదేశ్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో సెమీస్



అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. తమ చివరి లీగ్ మ్యాచ్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాతో తలపడాల్సి ఉంది. బంగ్లాదేశ్‌తో విజయానంతరం మాట్లాడిన హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ గెలుపుపై సంతోషం వ్యక్తం చేసింది. 'ఇది ఒక మంచి విజయం. మేం ఈ మ్యాచ్‌ను ఇంకాస్త ముందుగానే ముగించాల్సింది. అయినప్పటికీ 2-3 ఓవర్ల ఉండగానే విజయాన్ని అందుకోవడం చాలా మంచి విషయమే. మేం మా ఫీల్డింగ్‌పై చాలా శ్రమించాం. అయినా ఈ మ్యాచ్‌లో కొన్ని క్యాచ్‌లు చేజార్చాం. వచ్చే మ్యాచ్‌లో మా అత్యుత్తమ ప్రదర్శనను చూపిస్తామని ఆశిస్తున్నాను. క్యాచ్‌లు వదిలిన ఆటగాళ్లు మా జట్టులోనే అత్యుత్తమ ఫీల్డర్లు, కానీ కొన్నిసార్లు ఇలా జరుగుతూ ఉంటుంది. నిరంతరం శ్రమిస్తూ.. క్యాచ్‌లు పడుతూ ఉంటే మైదానంలో సరైన పొజిషన్లలో ఉండగలం. ఈ మ్యాచ్‌లో మేం కొన్ని తప్పులు చేశాం. కానీ తదుపరి మ్యాచ్‌లో మా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తామని ఆశిస్తున్నాను.ఇక ఆస్ట్రేలియాతో తలపడడానికి మేం పూర్తిగా సిద్ధంగా ఉన్నాం. వారు మా అత్యుత్తమ ప్రత్యర్థుల్లో ఒకరు. ఇలాంటి టోర్నమెంట్‌లలో ప్రతి మ్యాచ్ తప్పక గెలవాల్సిన పరిస్థితి ఉన్నప్పుడు.. మన అత్యుత్తమ ప్రదర్శనను బయటకు తీయాలి. ఒకవేళ ఆస్ట్రేలియాపై మేం గెలిస్తే.. మాకు చాలా ఆత్మవిశ్వాసం వస్తుంది. గతంలో నవీ ముంబైలో సాధించిన విజయం మాకు ఎంతో నమ్మకాన్ని ఇవ్వడమే కాకుండా, మాకున్న కొన్ని అడ్డంకులను బద్దలు కొట్టింది.'అని వన్డే ప్రపంచకప్ విజయాన్ని హర్మన్‌ప్రీత్ కౌర్ గుర్తు చేసుకుంది. గతేడాది జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్-2లో టీమిండియా అద్వితీయమైన ప్రదర్శనతో చిరస్మరణీయమైన విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ఆసీస్ విధించిన 338 పరుగుల లక్ష్యాన్ని భారత్ 9 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్) అజేయ శతకంతో ఈ మ్యాచ్‌లో సత్తా చాటింది. ఈ గెలుపు ఉత్సాహంతో ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి తొలిసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. మరోసారి అదే తరహా ప్రదర్శనతో తొలి టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడాలనే కసితో హర్మన్ సేన ఉంది.



## 'నాగబంధం' నుంచి పరమ శివుని దివ్య లోకాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన నాగసాధు తాండవం 'వీరనాగ' సాంగ్ రిలీజ్

'నాగబంధం – ది సీక్రెట్ ట్రెజర్' చిత్రం అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో భారీ అంచనాలను పెంచింది. దర్శకుడు అభిషేక్ నామా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ ఎపిక్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో విరాట్ కర్ణ హీరోగా నటించారు. నిక్ స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ బ్యానర్లపై కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతిబాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ, దక్ష నాగార్కర్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ వీరనాగ సాంగ్ ని రిలీజ్ చేశారు. 'వీరనాగ' పాట నాగ సాధువుల ఆధ్యాత్మిక తాండవాన్ని అద్భుతంగా ఆవిష్కరించింది. శ్రీహర్ష ఈమని సాహిత్యం ఆధ్యాత్మిక భావాన్ని బలంగా ప్రతిబింబించగా, దీపక్ బ్లూ తన పవర్ ఫుల్ వోకల్స్ తో పాటకు ప్రాణం పోశారు. జునైద్ కుమార్ – అభే అందించిన సంగీతం ప్రతి ఫ్రేమ్‌లో భక్తి భావాన్ని మరింత ఎలివేట్ చేసింది. కైలాస పర్వతాన్ని తలపించే అద్భుతమైన నేపథ్యంతో తెరకెక్కించిన ఈ పాటలో నాగ సాధు తాండవం విజువల్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. భారీ కాన్వాస్, ఆధ్యాత్మిక వైభవం, అద్భుతమైన సినిమాటోగ్రఫీ, అత్యున్నత విజువల్ ఎఫెక్ట్స్ కలిసి ప్రతి ఫ్రేమ్‌ను ఓ దివ్య దర్శనంలా మలిచాయి. నాగ సాధుగా గా విరాట్ కర్ణ తాండవం కట్టిపడేసింది. ఆయన లుక్, బాడీ లాంగ్వేజ్, స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతంగా వున్నాయి. ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ పాటలోని హైలైట్స్‌లో ఒకటిగా నిలిచింది. వీర నాగ' పాటతో 'నాగబంధం'పై అంచనాలు మరింత పెరిగాయి. పురాణ గాథలు, ఆధ్యాత్మికత, విజువల్ గ్రాండియర్‌ను మేళవించిన ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ అద్భుతమైన సినీ అనుభూతిని అందించబోతోందనే నమ్మకాన్ని ఈ పాట మరింత పెంచింది. నాగబంధం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది.

# 'హైకూ' చిత్రీకరణ పూర్తి.. పోస్ట్ ప్రొడక్షన్ షురూ

'కోర్ట్' సినిమాలో చక్కటి నటనతో తెలుగు ప్రేక్షకులు, విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకున్న హీరోయిన్ శ్రీదేవి లేటెస్ట్ మూవీ 'హైకూ'. ఈ బహుభాషా చిత్రంలో శ్రీదేవితో పాటు ఏగన్, 'మిన్నల్ మురళి' మూవీ ఫేమ్ ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై డా. డి. అరుళానందు, మాథేవో అరుళానందు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. యువరాజ్ చిన్నసామి కథ, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాలుగు షెడ్యూళ్లలో 90 రోజుల చిత్రీకరణతో మొత్తం షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా... డైరెక్టర్ యువరాజ్ చిన్నసామి మాట్లాడుతూ, '''హైకూ' సినిమాను అనుకున్న ప్లానింగ్ ప్రకారం పూర్తి చేశాం. ఇది మా ఎంటైర్ టీమ్‌కు చాలా ఎమోషనల్, హ్యాపీ మూమెంట్. కథను నమ్మి నాకు పూర్తి క్రియేటివ్ ఫ్రీడమ్ ఇచ్చిన మా నిర్మాతలు డా. డి. అరుళానందుగారికి, మాథేవో అరుళానందు గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఓ డైరెక్టర్ విజన్‌కు అండగా నిలిచే నిర్మాతలు దొరకడం అదృష్టం. ఆ విషయంలో నాకు నిర్మాతల నుంచి తిరుగులేని మద్దతు లభించడాన్ని మరచిపోలేను. వాళ్లు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని అనుకుంటున్నాం. ఎందుకంటే మేం ఊహించిన దానికంటే సినిమా బాగా వచ్చింది. శ్రీదేవి, ఏగన్, ఫెమినా జార్జ్‌తో పాటు ఇతర



నటీనటులు, టెక్నీషియన్స్ ఇచ్చిన సహకారంతో 'హైకూ' సినిమాను హృదయానికి హత్తుకునేలా, భావోద్వేగమైన చిత్రంగా, ప్రేక్షకులకు మంచి థియేట్రికల్ ఫీల్‌నిచ్చే మూవీలాగా రూపొందిస్తున్నాం. విజన్ సినిమా హౌస్ భవిష్యత్తులో చాలా మంది యువ దర్శకులకు చక్కటి వేదికగా మారుతుందని నేను గట్టిగా నమ్ముతున్నాను'' అన్నారు. నిర్మాతలు డా. డి. అరుళానందు, మాథేవో అరుళానందు మాట్లాడుతూ, '''హైకూ' సినిమా మొత్తం చిత్రీకరణ పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి. కథపై డైరెక్టర్‌కు ఉన్న స్పష్టత, మేకింగ్‌లో తను చూపిన నిజాయితీ, క్రమశిక్షణతో సినిమా ఔట్‌పుట్ చాలా బాగా వచ్చింది. సినిమాలోని ఎమోషన్స్ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అవుతాయి'' అన్నారు. శ్రీదేవి, ఏగన్, ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో అదిర్చి అరుణ్, మైమ్ గోపి, 'సత్యం సుందరం' ఫేమ్ ఇందుమతి, 'లబ్బరు పందు' ఫేమ్ జెన్సన్, 'సిరాయ్' ఫేమ్ ఇస్మత్ బాను, డాక్టర్ శివ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. హరిహరన్ రామ్ అదనపు స్క్రీన్‌ప్లే అందించగా, ప్రియేష్ గురుస్వామి సినిమాటోగ్రఫీ అందించారు. ఎడిటర్‌గా శక్తి ప్రాణేష్, మ్యూజిక్ డైరెక్టర్‌గా సిద్ధు కుమార్, ఆర్ట్ డైరెక్టర్‌గా ప్రేమ్ వర్క్ చేశారు. రీసెంట్ టైమ్‌లో డిజిటల్ ప్లాట్‌ఫార్మ్స్ చాలా సెలెక్టివ్‌గా కంటెంట్‌ను ఎంపిక చేసుకుంటున్నాయి. ఇలాంటి క్రమంలో 'హైకూ' సినిమా చిత్రీకరణ పూర్తయ్యేలోపే సినిమా పోస్ట్–థియేట్రికల్ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోవడం విశేషం. మేకింగ్ సమయంలోనే ఓటీటీ డీల్ కుదరడం అంటే సినిమా కథా బలం, యూనివర్సల్ ఎమోషనల్ అప్పీల్‌పై ఉన్న నమ్మకాన్ని చూపిస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ వచ్చే అవకాశాలున్నాయి.

## పలు భారతీయ భాషల్లోకి 'ఎల్‌జీబీటీ: ఏ లీగల్ బ్యాటిల్'

ఉత్తమ చిత్రాల అవార్డు గ్రహీత, సామాజిక అంశాలపై తనదైన ముద్ర వేసిన దర్శకుడు పి. సునీల్ కుమార్ రెడ్డి తెరకెక్కించిన 'ఎల్‌జీబీటీ: ఏ లీగల్ బ్యాటిల్' చిత్రం ఇప్పుడు దేశవ్యాప్తంగా మరింత విస్తృత ప్రేక్షకాదరణ పొందేందుకు సిద్ధమవుతోంది. జూన్ 19న ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో దేశవ్యాప్తంగా విడుదలైన ఈ



తెలుగు చిత్రం ప్రేక్షకులు, విమర్శకులు, ఎల్‌జీబీటీ కమ్యూనిటీ నుంచి విశేష ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం విజయవంతంగా రెండో వారంలో ప్రదర్శితమవుతున్న ఈ చిత్రాన్ని పలు భారతీయ భాషల్లో డబ్ చేసి విడుదల చేయాలని గ్రాడియంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా గ్రాడియంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విమల్ రాజ్ మాథుర్ మాట్లాడుతూ... "సమాజానికి అవసరమైన సందేశాన్ని అందించే చిత్రంతో శ్రావ్య ఫిల్మ్స్‌తో భాగస్వామ్యం కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఎల్‌జీబీటీ: ఏ లీగల్ బ్యాటిల్ ప్రాంతీయ చిత్రంగా కాకుండా దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునే శక్తి కలిగిన సినిమా అని మేము విశ్వసిస్తున్నాం." ఈ భాగస్వామ్యానికి ప్రముఖ వ్యాపారవేత్త, టీపీఎల్ చైర్మన్ రాజేష్ అగర్వాల్ విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "మంచి సినిమాలకు సరైన వేదిక దొరికితే అవి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను చేరుకోగలవు. పి. సునీల్ కుమార్ రెడ్డి గారి సృజనాత్మక దృష్టి, గ్రాడియంటే ఇన్ఫోటైన్‌మెంట్ మార్కెటింగ్ సామర్థ్యం కలిస్తే ఈ సినిమా మరింత విశాలమైన ప్రేక్షకులకు చేరుతుంది. ఈ భాగస్వామ్యం భవిష్యత్తులో మరిన్ని విలువైన, సామాజిక బాధ్యత కలిగిన చిత్రాలకు మార్గం సుగమం చేస్తుందని నమ్ముతున్నాను." మీడియా కన్సల్టెంట్ సందీప్ జైన్ మాట్లాడుతూ... "ఎల్‌జీబీటీ: ఏ లీగల్ బ్యాటిల్ ఒక ప్రాంతీయ కథ మాత్రమే కాదు. భారత ఉపఖండ సమాజంలో నిశ్శబ్దంగా మిగిలిపోయిన అనేక జీవితాల కథ ఇది. ఇలాంటి నిజాయితీతో కూడిన చిత్రాలు భాషల సరిహద్దులు దాటి ప్రపంచ ప్రేక్షకులను కూడా ఆలోచింపజేసే శక్తిని కలిగి ఉంటాయి." ఈ సందర్భంగా శ్రావ్య ఫిల్మ్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి. సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... "గ్రాడియంటే ఇన్ఫోటైన్‌మెంట్ లాంటి ప్రముఖ సంస్థతో కలిసి పనిచేసే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉంది. వారి అనుభవం, మార్కెటింగ్ నెట్‌వర్క్ ఈ చిత్రాన్ని మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నాను." ఆయన ఇంకా మాట్లాడుతూ... "నిజాయితీగా చెప్పిన కథలకు భాషా, భౌగోళిక సరిహద్దులు ఉండవు. మంచి కథ ఎక్కడైనా ప్రేక్షకుల మనసును తాకుతుంది. ఈ భాగస్వామ్యం మా రెండు సంస్థల మధ్య దీర్ఘకాలిక అనుబంధానికి నాంది కావాలని, భవిష్యత్తులో మరిన్ని అర్థవంతమైన, ప్రపంచ స్థాయి చిత్రాలను కలిసి నిర్మించే అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను." త్వరలోనే పలు భారతీయ భాషల్లో డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభం కానుండగా, 'ఎల్‌జీబీటీ: ఏ లీగల్ బ్యాటిల్' దేశవ్యాప్తంగా మరింత మంది ప్రేక్షకులను చేరుకునేందుకు సిద్ధమవుతోంది. సామాజిక స్పృహ కలిగిన ఈ చిత్రాన్ని భారతదేశంతో పాటు ప్రపంచ ప్రేక్షకులకు చేరవేయాలనే లక్ష్యంతో శ్రావ్య ఫిల్మ్స్ – గ్రాడియంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ భాగస్వామ్యం కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.




## 'టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్' రియాలిటీ షో కోసం WPP మోషన్ ఎంటర్ టైన్ మెంట్ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకున్న ఆహా

సరికొత్త కంటెంట్ తో ఆడియెన్స్ ను ఎప్పటికప్పుడు కొత్తగా ఎంగేజ్ చేస్తున్న ఆహా ఓటీటీ టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్ పేరుతో మరో ఇన్నోవేటివ్ రియాలిటీ షోను మన ముందుకు తీసుకొస్తోంది. జూలై 3వ తేదీ నుంచి ఈ రియాలిటీ షో ఆహాలో స్ట్రీమింగ్ కాబోతోంది. మంచు లక్ష్మి , వైవా హర్ష, రశ్మి గౌతమ్ ఈ కార్యక్రమానికి జ్యూరీగా వ్యవహరించనున్నారు. విశ్వభారత్, ఫేమస్ రామ్, సింధు కసారం, అనిరుధ్ నారాయణం, రవి కిరణ్ బేవర, అఖిల్ జాక్సన్, దయానా, రవి, గౌతమ్ కుమార్, అమృత భూపతిరాజు, గ్రాండ్‌పా కిచెన్ టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్ టైటిల్ కోసం పోటీ పడుతున్నారు. 8 ఎపిసోడ్స్ గా ఈ రియాలిటీ షో ప్రసారం కానుంది. ప్రతి ఎపిసోడ్ లో ప్రత్యేక థీమ్ తో కూడిన ఛాలెంజ్ లను కంటెస్టెంట్స్ ఎదుర్కోవాల్సిఉంటుంది. సోషల్ మీడియాలోని వినోదాన్ని వీక్షకులకు అందిస్తూ సాగే 'టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్' రియాలిటీ షో సరికొత్త విజువల్ ప్రెజెంటేషన్, మేకింగ్ తో ఆకట్టుకోనుంది. కంటెస్టెంట్స్ సోషల్ మీడియా ఛాలెంజ్‌లు, రీల్స్ తో సాగే టాస్క్‌లలో పాల్గొంటారు. దీంతో ఈ కార్యక్రమంలో ప్రేక్షకులు కూడా ప్రత్యక్షంగా భాగస్వాములు కానున్నారు. ఈ కార్యక్రమం గురించి WPP మీడియా సౌత్ ఏషియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అశ్విన్ పద్మనాభన్ మాట్లాడుతూ – తెలుగు వారి అభిమాన ఓటీటీ ఆహాతో కలిసి 'టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్' రియాలిటీ షో నిర్వహించడం సంతోషంగా ఉంది. కంటెంట్ క్రియేటర్స్ మన కల్చర్ ను ప్రతిబింబించే మాధ్యమాలుగా మారిపోయారు. తెలుగువారి కోసం మేము అందిస్తున్న సరికొత్త రియాలిటీ షో ఇది. సృజనాత్మకత, సాంకేతికత కలగలిసిన ఈ కార్యక్రమం ద్వారా తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువకాబోతున్నాం. అన్నారు. అర్హా మీడియా అండ్ బ్రాడ్‌కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఓఓ రామ్‌శివ లింగా మాట్లాడుతూ – తెలుగు డిజిటల్ క్రియేటర్స్ ప్రతిభను చాటే కార్యక్రమం ఇది. దీన్ని మేమొక పోటీగా చూడటం లేదు. మన కంటెంట్ క్రియేటర్స్ ప్రతిభను ఆహా 'టాప్ తెలుగు ఇన్ఫ్లుయెన్సర్' రియాలిటీ షో వేదిక మీద సెలబ్రేట్ చేయబోతున్నాం. ఈతరం ప్రేక్షకులు కంటెంట్ ను ఎలా చూస్తున్నారో, ఎలా షేర్ చేసుకుంటున్నారో తెలియజేసే షో ఇది. అన్నారు.

## 'ఇసకపట్నం' ట్రైలర్ విడుదల ..

### జూలై 2 నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్

ప్రైమ్ వీడియో తమ కొత్త తెలుగు ఒరిజినల్ క్రైమ్ థ్రిల్లర్ ఇసకపట్నం ట్రైలర్‌ను విడుదల చేసింది. కల్పిత



పోర్ట్ టౌన్ నేపథ్యంలో సాగే ఈ కథలో అధికారం, రాజకీయాలు, గ్యాంగ్ వార్స్, కుటుంబ విభేదాలు ప్రధానాంశాలుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా తండ్రి–కూతురు మధ్య జరిగే పోరు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఈ సిరీస్‌లో సముద్రఖని నాయుడు పాత్రలో, ఐశ్వర్య రాజేష్ భారతి పాత్రలో నటించారు. పట్టణంలో రాజకీయాలు, నేరాలు, వ్యాపారాలపై పూర్తి ఆధిపత్యం చెలాయించే నాయుడికి, తన సొంత కూతురే పెద్ద సవాలుగా మారుతుంది. తన జీవితాన్ని తన నిర్ణయాలతో ముందుకు తీసుకెళ్లాలనుకునే భారతి, తండ్రికి ఎదురు నిలబడటంతో కథ ఉత్కంఠభరితంగా సాగుతుంది. గ్యారీ బీహెచ్ దర్శకత్వం వహించిన ఈ 7 ఎపిసోడ్‌ల సిరీస్‌కు ప్రశాంత్ రాఘతి కథ అందించగా, తాజుద్దీన్ సయ్యద్ సంభాషణలు రాశారు. రాహుల్ తమడా, సైదీప్ రెడ్డి బొర్రా తమడా మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ సిరీస్‌లో సునీల్, నరేష్ అగస్త్య, మెరిన్ ఫిలిప్, సుధాకర్ కోమాకుల, రాజీవ్ కనకాల, మైమ్ గోపీ, రోహిణి, బెనర్జీ, జ్వాల కోటి, రవి వర్మ, రాజా చెంబోలు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. జూలై 2 నుంచి ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. అలాగే 15 భాషల్లో సబ్‌టైటిల్స్‌తో భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 240కు పైగా దేశాలు, ప్రాంతాల్లో అందుబాటులోకి రానుంది.

## ఉత్కంఠను కలిగించే మర్డర్ మిస్టరీ, ఇన్వస్టిగేషన్ థ్రిల్లర్ 'తత్వం' ట్రైలర్ విడుదల

కొత్త కథలు, వినూత్నమైన కథలకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎడిటర్ విప్లవ్ నైషదం మాట్లాడుతూ " ఈ సినిమా జర్నీ ఎంతో స్పెషల్.. ఈ సినిమా కోసం అందరూ ఎంతో కష్టపడ్డారు. అర్జున్ సాఫ్టవేర్‌రంగం నుంచి వచ్చి ఎంతో ఇష్టంతో ఈ సినిమాకు దర్శకత్వం చేశాడు. ఎంతో అనుభవం ఉన్న దర్శకుడిలా ఈ చిత్రాన్ని డీల్ చేశాడు,. ఆద్యంత ఎంతో ఉత్కంఠభరితంగా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు నాకు సంతోషంగా ఉంది' అన్నారు. సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ మాట్లాడుతూ " ఈ రోజుల్లో చిన్న సినిమాల ద్వారా మంచి కంటెంట్‌ను ఇస్తున్నారు. ఆడియన్స్ కూడా ఆదరిస్తున్నారు. ఇది కూడా ఆ కోవలోకి వచ్చే చిత్రమే. ఈ సినిమా అందరికి తప్పకుండా నచ్చుతుంది. మంచి ఎమోషనల్ కనెక్టవిటి ఉన్న థ్రిల్లర్.



సంగీతానికి స్కోప్ ఉన్న చిత్రమిది. అర్జున్ ఎంతో ప్రతిభ ఉన్న దర్శకుడు' అన్నారు.

## 'మండాడి' నుంచి మేకింగ్ వీడియో.. రా అండ్ రస్టిక్ లుక్‌లో 'సొట్టపులి'గా సుహాస్

సుహాస్, సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మండాడి'. ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నిర్మిస్తోంది. మదిమారన్ పుగళేంది ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు.
ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్లు, టైటిల్ పోస్టర్లతో బజ్ క్రియేట్ చేశారు. ఈ ప్రాజెక్టుపై అటు కోలీవుడ్‌లోనూ, ఇటు టాలీవుడ్‌లోనూ అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. తీరప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో సాగే ఈ మూవీలో సూరి, సుహాస్ ఇద్దరూ కూడా రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపించనున్నారు. రియల్ లొకేషన్స్‌లో నేచురలిస్టిక్‌గా తెరకెక్కించిన ఈ మూవీని సెప్టెంబర్ 4న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. రు. దాదాపు 80 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్, బోట్ సీక్వెన్స్ హైలెట్ అవుతాయని సమాచారం.
సుహాస్, సూరి మధ్య సన్నివేశాలు నెక్ట్స్ లెవెల్లో ఉంటాయని టీం చెబుతోంది. ఇక తాజాగా సుహాస్ పాత్రకు సంబంధించిన మేకింగ్ వీడియోని షేర్ చేశారు. అందులో సుహాస్ మేకోవర్, సీన్స్‌ను షూట్ చేసిన తీరు అద్భుతంగా ఉంది.
ఇక కత్తి పట్టుకుని రా అండ్ రస్టిక్ లుక్‌లో సుహాస్ అలా నడుచుకుంటూ వస్తుంటే థియేటర్లో విజిల్స్ పక్కా అన్నట్టుగా కనిపిస్తోంది. ఇక ఈ మూవీలో సొట్ట పులిగా సుహాస్ అద్భుతమైన పాత్రలో, నెవ్వర్ బిఫోర్ అనేలా మెప్పించబోతోన్నారనిపిస్తోంది. ఈ చిత్రంలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటించారు. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ తదితరులు ఇతర కీలక పాత్రలను పోషించారు. ఈ సినిమాకి సంగీతాన్ని జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, ఎస్.ఆర్. కథిర్ సినిమాటోగ్రఫర్‌గా పని చేశారు.
ప్రొడక్షన్ డిజైన్‌ను డి.ఆర్.కె. కిరణ్, ఎడిటింగ్‌ను ప్రదీప్ ఇ. రాఘవ్, యాక్షన్ సన్నివేశాలకు పీటర్ హెయిన్, దిలీప్ సుబ్బరాయన్, మహేష్ మాథ్యూ కంపోజ్ చేశారు. చిత్ర బృందం ఎడిటింగ్, సౌండ్ డిజైన్, విజువల్ ఎఫెక్ట్స్, సంగీతం వంటి పోస్ట్–ప్రొడక్షన్ పనులతో బిజీగా ఉంది. మున్ముందు మరిన్ని ప్రమోషనల్ అప్డేట్‌లతో 'మండాడి'పై అంచనాలు పెంచనున్నారు. సెప్టెంబర్ 4న తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.



## మర్డర్ మిస్టరీలో తత్వం మూవీ

మర్డర్ మిస్టరీ జానర్‌లో.. ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ ఇచ్చేందుకు సిద్ధమవుతోన్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరోహీరోయిన్లుగా నటిస్తోన్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటూ.. సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. సైతాన్ సంతానమే గ్రహణం రోజు పుట్టి సైకోలుగా ప్రవర్తిస్తుంటారనే పాయింట్‌ని బేస్ చేసుకుని, ఈ సినిమా రూపుదిద్దుకున్నట్లుగా ట్రైలర్‌లో చూపించారు. అలాంటి టైమ్‌లో పుట్టిన ఓ వ్యక్తి చేసే హత్యల చుట్టూ కథని నడిపిస్తూ.. నిజంగా ఆ హత్యలను ఆ వ్యక్తే చేస్తున్నాడా? లేదంటే వేరే ఎవరైనా చేయిస్తున్నారా? అనే క్యూరియాసిటీని పెంచేలా ఈ ట్రైలర్‌ని కట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380